www.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
మంగళవారం 8 - 4 - 2025 | సంపుటి : 21 | సంచిక : 201 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పెట్రోల్ ధరలో
## మార్పు ఉండదు..
క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం
ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచుతూ కేంద్రం తాజా నిర్ణయం



2వ పేజిలో..

TV3 CHANNEL

దిల్‌సుఖ్‌నగర్ బాంబు
**పేలుళ్ల కేసుపై నేడు తీర్పు**
2లో.



# స్పీకర్ గారు... ఇదీ మీ దారి తీరు
## అధ్వానంగా శంకర్‌పల్లి-మోమిన్‌పేట్ రోడ్డు
### ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదు



**అది హైదరాబాద్ నుండి పంచలింగాల్, బంటారం ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారి. లంగర్ హౌస్, శంకర్ పల్లి మీదుగా మోమిన్ పేట్ వైపు వెళుతుంది. శంకర్ పల్లి నుండి మోమిన్ పేట్ వరకు 30 కిలోమీటర్ల పొడవు వెళుతుంది. శంకర్‌పల్లి నుండి వికారాబాద్ వెళ్ళడానికి కూడా ఇదే ప్రధాన రహదారి. సగం వరకు హెచ్ఎండిఏ పరిధిలో ఉంటుంది. అయినా దీని పరిస్థితి అధ్వానం.**

-ఉమ్మడి రంగారెడ్డి బ్యూరో, (నినాదం)

శంకర్ పల్లి నుండి లక్ష్మారెడ్డిగూడ గేటు సమీపం వరకు ఇటీవలే రోడ్డు నిర్మాణం జరిగింది. అక్కడి నుండి మోమిన్ పేట్ వరకు సుమారు 20 కిలోమీటర్లు ప్రయాణం నర కాన్ని చూపిస్తుంది. ఈ రహదారిపై పాలకులు ఎప్పటికప్పుడు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. రోడ్డు వెడల్పు అవుతుందని, అందుకు ప్రభుత్వం నుండి అనుమతులు కూడా వచ్చాయని, సంవత్సరాల పాటు ఊరిస్తున్నారు. చీమలదరి, దేవరంపల్లి, మోమిన్ పేట్ చిలుక వాగు పై బ్రిడ్జిలు నిర్మించి వదిలేశారు. ఈ రోడ్డు నిర్మించి చాలాకాలం అవుతున్నందున, గుంతల మయంగా మారింది. ఈ రోడ్డుపై కొత్తగా వచ్చేవారు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. మోమిన్ పేట్ నంది వాగు పై నిర్మించిన పురాతన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. వర్షాకాలం వస్తే ఆ వంతెనపై నుండి నీళ్లు ప్రమాదకరంగా పారుతాయి. దీంతో పోలీసులు ఇరువైపులా కాపలాగా ఉండి రాకపోకలను నిలిపివేస్తారు. కావున దానిని పునర్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాలకుల నిర్లక్ష్యానికి గడచిన ఐదు, ఆరు సంవత్సరాలలో ప్రమాదాలలో పలువురు మరణించారు. అయినా పాలకులు ఏమాత్రం స్పందించకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.



### కుంటుబడుతున్న అభివృద్ధి...

వికారాబాద్ నియోజకవర్గానికి రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతోనే అభివృద్ధి కుంటుపడుతుందని ఎప్పటినుండో ప్రజల్లో ఓ నానుడి ఉంది. శంకర్ పల్లి నుండి వెళ్లే ఈ రోడ్డు కూడా అధ్వానంగా ఉండడంతో నవాబ్ పేట్, మోమిన్ పేట్, మర్పల్లి మండలాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని చెప్పాలి. సాధారణ పద్దతుల్లో కొంతమేర మెరుగుగా ఉన్నప్పటికీ, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర పెట్టుబడిదారులు రోడ్డు సరిగ్గా లేకపోవడం వలనే ఈ ప్రాంతానికి రావడం లేదు. వికారాబాద్ జిల్లా కేంద్రం అయినప్పటికీ, హైదరాబాదు నుండి ఆ నియోజకవర్గానికి రావడానికి రోడ్డు మార్గం ఇప్పటికీ అంతంత మాత్రమే ఉంది. కాబట్టి ఇప్పటికైనా ప్రసాద్ కుమార్ వీటిపై దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

### ఇప్పటికైనా నిర్మాణం జరుగుతుందనుకున్నాం..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికారాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర శాసనసభాపతిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో ఈరోడ్డు సమస్యకు పరిష్కారందొరుకుతుందని స్థానిక ప్రజల ఆశించారు. ఏడాదిన్నర గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉం డడంతో ప్రజల్లో తిరిగి నిరాశ అలుము కుంది. హైదరాబాద్ నుండి వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మోమిన్‌పేట్, మర్పల్లి మండలాలకు వెళ్లాలంటే స్పీకర్ ఇదే దారిలో రావాల్సి ఉంటుంది. స్వయానా అతనే ప్రయాణం చేస్తున్నప్పటికీ, ఈ రహ దారి గురించి పట్టించుకోకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. శాసన సభాపతిగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకు డిగా తన నియోజకవర్గంలోని సమస్యను పరిష్కరించడం అతనికి ఓ లెక్కకాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అతను దృష్టి పెడితే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, ఇప్పటికైనా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ రోడ్డు నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కంచ గచ్చిబౌలి భూవివాదంపై
# 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్, (నినాదం):** హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈఅంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈకేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది.



హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు.
2

## కేసులను వెంటనే ఉపసంహరించండి
డిప్యూటీ సీఎం **భట్టి విక్రమార్క**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటీతో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

**నినాదం ఎఫెక్టు**

ఓవర్ లోడ్‌పై
# అధికారుల కొరడా
రెండు నేషనల్ హైవే లారీల పట్టివేత
రూ.50వేల జరిమానా విధింపు

Ninadam Effect

**గోదావరిఖని,ఏప్రిల్ 07(నినాదం):** పెద్దపల్లి జిల్లా ఎన్టీపీసీ బూడిద లారీల ఓవర్ లోడును ఉద్దేశించి రామా..ఏంటీ ధీమా అనే శీర్షికన ఆదివారం **నినాదం** దినపత్రిక ప్రధాన సంచికలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. రాముని ఆగ్నో,వృత్తి ధర్మం గుర్తుచేసిందో గాని సదరు లారీలపై రామగుండం ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపించారు. కుందనపల్లి చెరువునుండి ఓవర్ లోడ్ తో వెళ్తున్న నేషనల్ హైవేకు చెందిన రెండు లారీలను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రెండింటికీ కలిపి రూ 50 వేల జరిమానా విధించినట్లు ఎంవీఐ తెలిపారు.




పోర్చుగల్, స్లొవేకియా
## పర్యటనకు రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, (నినాదం):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోర్చుగల్, స్లొవేకియా దేశాల పర్యటనకు బయలుదేరారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆదివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. "రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోర్చుగల్, స్లొవేకియా రిపబ్లిక్ దేశాల అధికార పర్యటనకు బయలుదేరారు. 25 సంవత్సరాల అనం తరం భారత రాష్ట్రపతి ఈదేశాల్లో పర్యటించ డం ఇదే మొదటిసారి. ఈపర్యటనతో రెండు దేశాలతో బహుముఖ సహకారం మరింత విస్తరించనుంది" అని తెలిపారు. లిస్బన్-భారత్ దౌత్య సంబంధాలకు 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ముర్ము పోర్చుగల్ పర్యటన చేపట్టారు.



2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను
# తయారు చేస్తాం
ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ 'ఎడ్గర్ పాంగ్' నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామ న్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేం దుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చా యన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందన్నారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యా యని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సమావేశంలో కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, ఎంటర్ ప్రైజ్ సింగపూర్ రీజినల్ డైరెక్టర్(ఇండియా,సౌత్) డేనిస్ టాం తదితరులు పాల్గొన్నారు.



యువతను నైపుణ్య మానవ వనరులుగా
## తీర్చిదిద్దుతాం
మంత్రి శ్రీధర్ బాబు
05

# మే 6 నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగనుంది. మే6 అర్ధరాత్రి నుంచి సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నిర్ణయించింది. ఈమేరకు సంస్థ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు ఇచ్చారు. మే7 మొదటి డ్యూటీ నుంచి విధులు బహిష్కరిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇవాళ్టి వరకు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడలేదని నోటీసుల్లో పేర్కొన్నారు.
2వ పేజిలో..




పోలీసుల విచారణకు
## హాజరైన ప్రభావతి



05

**అమరావతి, (నినాదం):** గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యా లయా నికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో 2రోజుల పాటు ప్రభావతిని విచారించేం దుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు.

చమురు ధరలు
## తగ్గాయిగా..: ట్రంప్
టారిఫ్‌ల దెబ్బకు కుప్పకూలిన మార్కెట్
సుంకాల ప్రభావంతో వాణిజ్య యుద్ధ ఆందోళనలు
2




నేను ఎక్కడా ఫేక్ వీడియో
## సర్క్యులేట్ చేయలేదు :
బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

**హైదరాబాద్,(నినాదం):** కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు.
02



మీరట్ హత్య కేసులో
## మరో ట్విస్ట్..
గర్భం దాల్చిన నిందితురాలు



02

**మీరట్:** ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడి సాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్య చేసి, ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న నిందితురాలు ముస్కాన్ రస్తోగి గర్భం దాల్చినట్లు అధికారులు వెల్లడించారు.

హైదరాబాద్‌లో అతిపెద్ద
# ఫ్రూట్ మార్కెట్
కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు

డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేత

1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు

**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్య త్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు.
2లో..



మంగళగిరి ప్రజల సమస్యల పరిష్కారానికి
# బాధ్యత తీసుకుంటాం
మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్
624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ

**అమరావతి, (నినాదం):** మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో 3రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళ గిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేసారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓట్టైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు.



05

నీలాంటి గుంట నక్కను
## మాత్రం కాదు..
కడియం శ్రీహరికి పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటర్
02



# తొమ్మిది జిల్లాలకు ఎల్లో అలెర్ట్..



హైదరాబాద్, (నినాదం): రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండటంతో బెంబేలెత్తిపోతు న్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళా ఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24 గంటల్లో బంగాళాఖా తంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈక్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొం ది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడ క్కడ వర్షాలు పడే అవకాశాలు న్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

## జీఆర్ఎంబీ సమావేశం.. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చ




హైదరాబాద్, (నినాదం): గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) ఛైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్‌లోని జలసౌధలో జీఆర్ఎంబీ సమావేశం జరిగింది. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు గురించి తెలంగాణ ప్రస్తావించింది. ఏపీ ప్రభుత్వం సమాచారం, వివరాలు దాచిపెడుతోందని తెలంగాణ అధికారులు ఆరోపించారు. ప్రాజెక్టు అంశంపై బోర్డుకు కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలు గడిచాయని, కేంద్రం నుంచి లేఖలు వచ్చినా తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పూర్తి వివరాలు, దానివల్ల తెలంగాణపై ప్రభావం తదితర వివరాలు ఏపీ ప్రభుత్వం అందించాలని తెలంగాణ అధికారులు బోర్డును కోరారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు పెదవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పనులపై సమావేశంలో చర్చించారు. రూ.15 కోట్లతో తక్షణ మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా జీఆర్ఎంబీ కార్యదర్శి అజగేషన్ వ్యవహార శైలిని తెలంగాణ అధికారులు ప్రస్తావించారు. రాష్ట్రాలను సంప్రదించకుండానే బోర్డు సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా జీఆర్ఎంబీలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న ఏపీ, తెలంగాణకు చెందిన అధికారులను అజగేషన్ వేధిస్తున్నారని, మహిళా ఉద్యోగులను అసభ్యకర మాటలతో దూషిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు .

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

### మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

హైదరాబాద్, (నినాదం): తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొము రయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్ర మానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీ యూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## యువతిపై అత్యాచారయత్నం

### ప్రతిఘటించి తప్పించుకున్న యువతి

హైదరాబాద్, (నినాదం): నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్

హైదరాబాద్, (నినాదం): కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటా మని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్ల లోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపి తమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై 4 కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ రూ.20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లకేసుపై నేడు తీర్పు

హైదరాబాద్, (నినాదం): దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారం (ఏప్రిల్ 8) తెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో జరిగిన పేలుళ్లలో 18 మంది మృతి చెందగా.. 130 మందికి గాయాలయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు యాసిన్ బత్కల్ సహా ఐదుగురికి 2016లో ఎన్ఐఏ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఉరిశిక్ష విధించింది. దీనిపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించనుంది. ఇప్పటికీ బత్కల్ పరారీలోనే ఉన్నాడు.

## తెలంగాణ యువతను నైపుణ్య మానవ వనరులుగా తీర్చిదిద్దుతాం

### మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్, (నినాదం): పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అన్ని రంగాల్లో అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్ఐసీ)లో ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం యూనివర్శిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులకు చిరునామాగా తెలంగాణను మార్చాలనే సంకల్పంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ యువతలో ప్రతిభకు కొదవ లేదని... మార్కెట్ అవసరాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్‌లో శిక్షణ అందిస్తే మరింత మెరుగ్గా తయారవుతారన్నారు. పరిశ్రమలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ... కోర్సుల రూపకల్పనలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులకు సాఫ్ట్ స్కిల్స్ లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కోర్సు పూర్తయ్యే నాటికి అభ్యర్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దాలన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ విద్యా, పరిశోధన, టాస్క్, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ(డీఈఈటీ) తదితర సంస్థలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డిప్యూటీ సెక్రటరీ భవేష్ మిశ్రా, స్కిల్ యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, ఓఎస్డీ చమాన్ మెహతా తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ ధరలో ఎలాంటి మార్పు ఉండదు..

### క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, (నినాదం): పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. దీంతో పెట్రోల్ ధరలు పెరుగుతాయని వాహనదారులు భావించారు. అయితే ఈ ఎక్సైజ్ డ్యూటీ పెంపు భారం సామాన్యులపై ఉండబోదని కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.ఎక్సైజ్ సుంకం పెంపును ఆయిల్ కంపెనీలే భరిస్తాయని కేంద్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. సామాన్యులకు పెట్రోల్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఈ మేరకు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ట్విట్టర్(ఎక్స్) వేదికగా క్లారిటీ ఇచ్చింది. మరోవైపు అమెరికా -చైనా ట్రేడ్ వార్, ఆర్థిక మాంద్యం భయాలు, ఒపెక్ ప్లస్ ఉత్పత్తి పెంపు వంటి అంతర్జాతీయ ఆర్థిక భయాల నేపథ్యంలో కొంత కాలంగా క్రూడాయిల్ ధరలు భారీగా పతనం అవుతు న్నాయి. వారం వ్యవధిలోనే సుమారు 10 డాలర్ల వరకు తగ్గి.. ఇప్పుడు మూడేళ్ల కనిష్ట సాయికి చేరిం ది. అయినప్పటికీ దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎలాంటి తగ్గింపు జరగలేదు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల తగ్గింపు నేపథ్యంలో ఇప్పటికైనా పెట్రోల్ ధరలు తగ్గుతాయేమోనని ఎదురుచూస్తున్న సామాన్యులపై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీ పెంపు పేరుతో షాకిచ్చింది.

## నీలాంటి గుంట నక్కను మాత్రం కాదు..

### కడియం శ్రీహరికి పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటర్



హైదరాబాద్, (నినాదం): స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సెటైర్ వేశారు బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని స్పష్టంచేశారు.

## నేడు ఇందిరా పార్క్ వద్ద ఎమ్మెల్సీ కవిత దీక్ష..

### అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుకు డిమాండ్




హైదరాబాద్, (నినాదం): అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం నాడు దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు.బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిం చారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటుపై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## అధికారులే నిజమైన అంధులు..

### హైకోర్టు సీరియస్

హైదరాబాద్, (నినాదం): వికలాంగుల సంక్షేమశాఖ అధికారులపై హైకోర్టు సీరియస్ అయింది. అంధులను కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని మండిపడింది. వికలాంగులు బాధితులు కాదని.. అధికారులే నిజమైన అంధులు అని జస్టిస్ భీమపాక నగేశ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాల నుంచి తొలగించడంపై 2017లో అంధ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. సోమవారం ఆ పిటిషన్‌ను హైకోర్టు విచారించి పైవ్యాఖ్యలు చేసింది. అధికారుల పనితీరు, నిర్లక్ష్యం కారణంగా తాము ఎంతోత నష్టపోయామని వికలాంగులు ఆవేదన చెందారు. మరోవైపు.. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా, వారిని చిన్నచూపు చూస్తున్నారని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నేతలు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది దివ్యాంగులు అనేక సమస్యలతో అల్లాడిపోతూ దుర్భర జీవితాలు గడుపుతున్నారని.. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతేకాదు.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేసి.. తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావే కీలకం: పోలీసులు



హైదరాబాద్, (నినాదం): ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ పోలీసు అధికారి ప్రభాకర్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రభాకర్ రావే కీలకమని పేర్కొన్నారు. ఎస్ఐబీలో ఎస్ఓటీని నెలకొల్పింది ఆయనేనని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలోనే ఇది పని చేసిందన్నారు. " ఫోన్ ట్యాపింగ్ ప్రధాన లక్ష్యంగా ఎస్ఓటీ విధులు నిర్వహించింది. ప్రతిపక్ష నేతలు, కొందరు అధికారులు, వ్యాపారులు, రియల్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేశారు. ఐపీఎస్ అధికారిగా పదవీ విరమణ పొందిన ప్రభాకర్‌రావు చట్టపరంగా దర్యాప్తునకు సహకరించలేదు. ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న అతడు... హైదరాబాద్ వస్తున్నానని ట్రయల్ కోర్టులో పిటిషన్ వేశారు. దాదాపు 9 నెలలు గడిచినా భారత్‌కు తిరిగి రాలేదు" అని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు వివరించారు. అందువల్ల ఆయన బెయిల్ పిటిషన్ కొట్టివేసి, పోలీసు దర్యాప్తునకు సహకరించేలా ఆదేశాలివ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది

## మేరట్ హత్య కేసులో మరో ట్విస్ట్..

### గర్భం దాల్చిన నిందితురాలు

మేరట్: ప్రేమించి పెళ్లాడిన భర్తను ప్రియుడి సాయంతో కట్టుకున్న భార్యే దారుణంగా హత్య చేసి, ముక్కలు చేసిన ఘటన సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా మర్చంట్ నేవీ అధికారి సౌరభ్ రాజ్‌పుత్ హత్య కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న నిందితురాలు ముస్కాన్ రస్తోగి గర్భం దాల్చినట్లు అధికారులు వెల్లడించారు. ముస్కాన్‌కు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరుతూ జైలు అధికారులు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని కోరారు. దీంతో ఇటీవల ఆమెకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలిందని వైద్యులు ధృవీకరించారు. ఈ మర్డర్ కేసులో తాజా విషయం చర్చనీయాంశంగా మారింది. కాగా.. సౌరభ్ రాజ్‌పుత్(29), ముస్కాన్(27) 2016లో ప్రేమవివాహం చేసుకున్నారు. సౌరభ్ మర్చంట్ నేవీలో పని చేసేవాడు. వారికి 2019లో కుమార్తె జన్మించింది. ఆ తర్వాత ముస్కాన్‌కు సాహిల్(25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. సౌరభ్ ఉద్యోగం మానేసి లండన్‌కు వెళ్లి ఓ బేకరీలో పని చేసేవాడు. గత నెల కుమార్తె పుట్టినరోజు కోసం అతడు ఇండియాకు వచ్చాడు. ఇది నచ్చని ముస్కాన్.. ప్రియుడితో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టింది. అనంతరం వీరు మృతదేహాన్ని 15 ముక్కలుగా నరికారు. శరీర భాగాలను ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో దాచిపెట్టి పైన సిమెంటుతో కప్పిపెట్టారు. ఇదంతా వీరిద్దరూ పక్కాగా ప్లాన్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా, భర్త సంపాదించిన డబ్బులను ప్రియుడు సాహిల్ శుక్లాకు ఇచ్చి బెట్టింగ్ ఆడించి వచ్చిన సొమ్ముతో వీరిద్దరూ విహారయాత్రలకు వెళ్లినట్లు పోలీసు వర్గాల సమాచారం. ఉత్తరప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఈ ఘటన సంచలనంగా మారింది.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన విజయశాంతి



హైదరాబాద్, (నినాదం): కాంగ్రెస్ పార్టీకి చెందిన విజయశాంతి ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆమెతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సోమవారం ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఆమెకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

**నూతన ఎమ్మెల్సీలు**

భాజపాకు చెందిన అంజిరెడ్డి, మల్క కొమురయ్య ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త ఎమ్మెల్సీలతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి , ఎంపీలు రఘునందన్‌రావు, లక్ష్మణ్ హాజరయ్యారు.

## హైదరాబాద్‌లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

## చమురు ధరలు తగ్గాయిగా..

వాషింగ్టన్, (నినాదం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై విధించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో వాణిజ్య యుద్ధ ఆందోళనలు మొదలయ్యాయి. టారిఫ్‌ల దెబ్బకు ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్ సూచీలు కుప్పకూలాయి. ఈ నేపథ్యంలోనే మాంద్యం భయాలు నెలకొన్నాయి. దీంతో చమురు ధరలూ భారీగా పతనమయ్యాయి. మరోవైపు, ట్రంప్ సుంకాల పెంపు వల్ల ప్రపంచవ్యాప్తంగా అన్ని వస్తువులపై ధరలు పెరిగి ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా స్పందించిన ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమం 'ట్రూత్' వేదికగా ట్రంప్ స్పందించారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పుడు.. ఇంకెక్కడ ద్రవ్యోల్బణమంటూ వ్యాఖ్యానించారు. "గతంలో పోలిస్తే ప్రస్తుతం సుంకాల కారణంగా చమురు ధరలు తగ్గాయి. వడ్డీ రేట్లు, ఆహార పదార్థాల రేట్లు తగ్గాయి. అలాంటప్పుడు ద్రవ్యోల్బణం పెరుగుతుంది అనడం తప్పు. అలాంటిది ఏమీ లేదు. అమెరికా నుంచి బయటకు వెళ్లిన బిలియన్ డాలర్ల సొమ్ము టారిఫ్‌ల ద్వారా కొన్ని రోజులుగా వెనక్కి తిరిగి వస్తోంది" అని ట్రంప్ పేర్కొన్నారు.చైనా సుంకాలను దుర్వినియోగం చేస్తున్న అతి పెద్ద దేశంగా ట్రంప్ అభివర్ణించారు. "చైనా మాపై అధికంగా సుంకాలు విధించింది. దశాబ్దాలుగా మా నుంచి లబ్ధి పొందుతూనే ఉంది. మా గత పాలకుల కారణంగానే ఇదంతా జరిగింది. అలాగే కొనసాగితే ఇంకా నష్టపోయేవాళ్లం. ప్రతీకారంగా టారిఫ్‌లు ఇలా విధించకూడదంటూ నేను చేసిన హెచ్చరికలను నిర్లక్ష్యం చేసింది. కానీ, మరోసారి అలా జరగనివ్వం. ఇప్పుడు 34 శాతం సుంకాలు విధించింది. ఈ పరిణామాలతో ప్రస్తుతం స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. అమెరికాను మరింత గొప్పగా మారుస్తాం" అని ట్రంప్ అన్నారు.

## వెనకడుగు వేసే ప్రసక్తి లేదు..



హైదరాబాద్, (నినాదం): ప్రజా సమస్యలపై ఎక్కడా వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని సీపీఐ ఎమ్మెల్యే నెల్లికంటి సత్యం అన్నారు. శాసన మండలిలో కమ్యూనిస్టు పార్టీ విలువలతో ప్రజల సమస్యలపై గొంతుకగా నిలుస్తానని సత్యం పేర్కొన్నారు. సోమవారం శాసన మండలిలో ప్రమాణస్వీకా రం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతాంగం, కార్మికుల సమస్యలపై గొంతు వినిపిస్తానని చెప్పారు. ఇక ప్రజల సమస్యలే నా ఎజెండా అని అన్నారు. తాత్కాలికంగా కమ్యూ నిస్టు పార్టీ చట్టసభల్లో బలహీనంగా ఉన్నా.. ప్రజలు, రైతులు, కార్మికుల పక్షంగా విద్యార్థుల పరంగా అనేక సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. రాజకీయలు, చట్టల సభలలో బలహీనపడ్డా రాబోయే రోజుల్లో ప్రజలు తప్పకుండా మళ్లీ కమ్యూనిస్టు పార్టీలను ఆదరిస్తారని పేర్కొన్నారు. ఇవాళ ప్రజల పక్షాన చట్టసభల్లో మాట్లాడే వారు కమ్యూనిస్టు పార్టీల వారేనన్నారు. కాంగ్రెస్?మద్దతుతో గెలిచిన కూడా ప్రజల పక్షాన నిలబడుతామన్నారు. పదేండ్లు బీఆర్ఎస్‌ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగించిందన్నారు. ఆ రకమైనన పాలనకు కాంగ్రెస్?సాహసం చేయదని, ఆ దిశగా ప్రయత్నం చేయవద్దని ప్రభుత్వాన్ని కోరారు. కమ్యూ నిస్టు పార్టీలకు వ్యతిరేకంగా మాట్లాడే వారంతా గాలిలో కొట్టుకుపోయారన్నారు. గతంలో కమ్యూ నిస్టు పార్టీలు యోధులు అనుసరించిన విధానాలలతో ముందుకెళుతూనే తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి, ప్రజాసమ్యలపై నిరాంతం పోరాటం చేస్తానని ఎమ్మెల్సీ సత్యం స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక నిర్ణయం



హైదరాబాద్, (నినాదం): ఎమ్మెల్సీగా అందుకునే వేతనం నుంచి 25 శాతాన్ని పార్టీ ఫండ్, మరో 25 శాతం ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు అందజేస్తానని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక ప్రకటన చేశారు. సోమవారం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇకపై తాను ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తానని,ప్రజల కష్టాలన్నీ తెలుసు అని అన్నారు. అందుకే తాను, భార్య నాగమణి కలిసి ఎమ్మెల్సీగా వచ్చే నగదులో పార్టీ ఫండ్, ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు అందజేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దీనిని అతి త్వరలోనే అమలు చేస్తానని ఆయన వ్యాఖ్యనించారు. ఏఐసీసీ పెద్దలు సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్సీ అయ్యానని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షీ నటరాజన్ బాధ్యతలు చేపట్టాక పార్టీలో మంచి మార్పులు వచ్చాయన్నారు. దళిత కుటుంబం నుంచి వచ్చిన తనకు సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని, ప్రజలకు, పార్టీకి కట్టుబడి ఉంటానని అద్దంకి దయాకర్?స్పష్టం చేశారు.

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI**

S.O.P. No. 14 of 2025

**Between:**
Smt. Kodamarthi Padmaja & another ...Petitioners

**AND**

HDFC Bank & others and All concerned ...Respondents.

To,
All concerned

Please take notice that the above named plaintiffs were filed the above suit for declaration of legal heirs against defendant and all concerned and this for all concerned before this Hon'ble court, and the same is posted to 02-05-2025, if any person or persons having any objection for the above said case are hereby requested to appear in person or by pleader before this Hon'ble court on 02-05-2025 at 10-30 a.m. failing which the matter will be decided in your absence and decreed exparte.

**// BY THE ORDER OF THE COURT//**
G. SUDARSHAN
Advocate
H. No. 10-149/2/3,
PVN Colony, Malkajgiri,
Hyderabad-47.
9848487222

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXIV ADDI CHIEF JUDGECOURT ,CITY CIVIL CORT AT: HYDERABAD**

**MVOP. NO.1814 OF 2024**

**Between:**
Sreeveni and others, …Petitioner
And
Enugula Venkat Ramana and Others.. ….Respondents

To,

1Ranadheer Reddy, S/o. M.Sammi Reddy,,Occ:Driver of the crime Vehicle,R/o.Plot No.179, Adithya Nagar,Hafeezpet,Serilingampally, Rangareddy Dist. R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 9-4-2025.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

**(BY ORDER OF COURT)**
Ravi Krishna Kumar
Advocate
Malakpet,Hyderabad.

**IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE, R.R DIST. AT : L.B NAGAR**

O.S.No. 228 of 2025

**Between:**
1.Desani Bhanu Rithvik Reddy.s/o Late Desani Prabhaker Reddy
2. Desani Bhavya Sahasra,D/o Late Desani Prabhaker Reddyep by natural guardian mother Desani Pranitha both R\o Plot No.40/1, Shiva Ganga Colony, Near Shivalayam Temple, L. B. Nager, Saroor Nager Mandal, K.V Ranga Reddy District, Telangana State. PIN 500074. Also at: Plot No.3 & 4, Flat No. 503, S R Cyber Avene, Ayyapa Society , Madhapur , Hyderabad. Pin No. 500081. …Plaintiff/s

AND

1.The MRO @ Thasildar,Abdullapur Mandal,R.R. District, Telangana State.
2. All Concerned …Defendants

Whereas, Desani Bhanu Rithvik Reddy and others, have instituted the above suit for declaration to declare them as the Legal Heirs and successors of Desani Prabhaker Reddy for the following schedule properties.
1. All that the open Plot bearing No. 524 South Part of North Part admeasuring 500 sq yards in survey No.s 376, 376/10, 376/11, 376/12, 376/15,376/25 of Batasingaram Village, Abdullapur mandal, R.R. District. SRO Abdullapurmet. T.G & bounded by: North: Plot No. 524 C/ North part, South: Plot No 524/c South Part of South Part. East: 33" Wide Road, West: Plot No. 524/B (South Part) & Plot No. 524/B (Middle Part).
2. All that part & parcel of Agricultural Land coverd by Pattadar Pass book Katha no 634 extent Acres 6 Guntas 29. of Lingasanipally village, Kalwakurthy Mandal, Nagarkurnool District, Telangana State. SRO Kalwakurthy. In Sy No. 16/1A Extent of Land acre 4 guntas 32 surrounded by North: Mangali Parandamulu, South: Road & Land of Guddete Narsimha Reddy, East: Lands of Venkataiah Rao s/o Butchaiah, Venkataiah s/o Ramulu & Udayamma w/o Buthcha Rao, West: lands of Bondala Yellaiah & Boralo Nagaiah..
3.In Sy No.s 202/A, 203/2, 205/1 Extent of Land acre 1 guntas 37 surrounded by North: Neighbours House, South: Lake (Cheruvu), East: Road to Kalwakurthy-Raghupathipeta , West: Neighbours House
The above case is posted to 1/05/2025 at 10-30 Am for filing any objection from any one if no objection are received from anyone, the matter will be decided on merits before the said Hon'ble Court .

**(BY THE ORDER OF THE HON'BLE COURT)**
M/s.G. Suresh Reddy,
Advocate
H.No.4/21, Sahara States,
L.B.Nagar, , R.R. dIst. Hyderbad.

# మల్కాజిగిరి అనుకృష్ణ హాస్పిటల్ సీజ్

- అనుమతులు లేకుండ ఆసుపత్రి నిర్వహణ
- నిబంధనలు పాటించని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు 5లక్షల జరిమాన
- ప్రైవేట్ హాస్పటళ్ల దోపిడీ పై కొరడా జులిపిస్తున్న మేడ్చల్ జిల్లా వైద్య అధికారులు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్07,(నినాదం న్యూస్):**
పిసి, పీఎన్ డీటీ సర్టిఫికేట్ గడువు ముగిసినా రెన్యూవల్ చేసుకోకుండా కొనసాగుతున్న అనుకృష్ణ హాస్పిటల్ ను మేడ్చల్ మల్కాజిగిరి వైద్య ఆరోగ్య అధికారులు సోమవారం సీజ్ చేశారు. టారీఫ్ జాబితా ప్రదర్శించకపోవడం, ప్రజలకు అవసరమైన ధరల జాబితాను పెట్టక పోవడం ద్వారా పారదర్శకతకు భంగం కలిగించారని, డాక్టర్ల జాబితాలో తప్పుదోవ పట్టించే సమాచారం తో పాటు ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల వివరాల్లో అసత్య సమాచారం ఇవ్వడం ద్వారా రోగులను తప్పుదోవ పట్టించారు. సర్టిఫికెట్ రెన్యువల్ సంబంధించి తప్పు సమాచారం – సర్టిఫికేట్ రెన్యువల్ పై అసత్యంగా నివేదించడం జరిగింది అని వైద్య అధికారి ఉమా గౌరీ పేర్కొన్నారు. అనధికారికంగా అల్ట్రాసౌండ్ యంత్రం వినియోగం, రెన్యువల్ లేకుండా అల్ట్రాసౌండ్ యంత్రాన్ని వినియోగించడం ద్వారా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. పాలీక్లినిక్‌లో అనధికారిక వైద్య ప్రాక్టీస్ సంబంధిత అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించారు. లైసెన్స్ పొందిన పారా మెడికల్ సిబ్బందిని నియమించకపోవడం నందున అనుకృష్ణ హాస్పిటల్ పై తీవ్రమైన చర్యలు తీసుకోబడ్డాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ వివరించారు. రెవిన్యూశాఖ, పోలీసు అధికారుల సమక్షంలో హాస్పిటల్ లోని ఉల్లంఘనల ఆధారంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణ చర్యలు తీసుకోబడ్డాయి. అనుకృష్ణ ఆసుపత్రి యాజమాన్యానికి రూ 5,00,000 జరిమానా విధించారు. అదనంగా హాస్పిటల్ రిజిస్ట్రేషన్ 60 రోజుల పాటు తాత్కాలికంగా రద్దు చేస్తూ యాజమాన్యం పై కేసులు నమోదు చేసేందుకు ఆదేశాలు. హాస్పిటల్ ప్రాంగణాన్ని తక్షణమే అనధికార వైద్య పద్ధతులు కొనసాగించకుండా అన్ని వైద్య పరికరాలు డయగ్నోస్టిక్ ఉపకరణాలు జప్తు చేయబడ్డాయి. ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకున్నాం అని డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు.



**IndusInd Bank**

**ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
PNA హౌస్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 57 మరియు 57/1, స్ట్రీట్ నెం. 17, ESIC ఆఫీస్ దగ్గర, MIDC, అంధేరి (ఈ), ముంబయి-400093

**బంగారు ఇ-వేలం గురించి బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ నుండి బంగారు రుణ సదుపాయం పొందినారు. రుణం తిరిగి చెల్లించుటలో విఫలమై మరియు ఒప్పందంలోని నియమ నిబంధనలు ఉల్లంఘించినారు. సదరు రుణముకు సంబంధించి తనఖాపెట్టిన బంగారమును క్రింద తెలిపిన షెడ్యూల్ బహిరంగ వేలం వేయబడును. సంబంధిత వేలం ప్రొసీడ్/ బిడ్డు మొత్తమును వారి/రుణగ్రహీతల సంబంధిత రుణ ఖాతా(లు)లకు జమ చేయబడును మరియు రుణ ఖాతాకు అనుసంధానం చేయబడును.
**సదరు తనఖాపెట్టిన బంగారమును "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన వేలం వేయబడును.** ఆమోదిత వేలం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మరియు వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు ఇండస్ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ **www.indusind.com** పై పొందుపరచిన నియమ నిబంధనలకు కట్టుబడి ఉండవలెను.
సదరు వేలమును ఇండస్ఇండ్ బ్యాంక్‌వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ **సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** వారి వెబ్‌పోర్టల్ **https://www.bankeauctions.com** ద్వారా నిర్వహించబడును.
బిడ్డు పత్రములు, డిక్లరేషన్, సాధారణ నియమ నిబంధనలు, రెఫరెన్స్ కొరకు ఇండస్ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ అనగా **https://www.indusind.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** పై లభించును.
అమ్మకం యొక్క నియమ నిబంధనలలో ఏవైనా మార్పులు మరియు సవరణలు అధీకృత అధికారి యొక్క పూర్తి విచక్షణ మేరకు హక్కులు కలిగియున్నారు.

| GL ఖాతా నెం. | ఖాతాదారు పేరు | బ్రాంచ్ | బ్రాంచ్ సంప్రదించు నెం | బంగారం బరువు గ్రాములలో |
|---|---|---|---|---|
| 704000985577 | ఆనంద్ కృష్ణారావు మైనంవార్ | ఖార్ఘాన | 8249058658 | 38.7 |

బిడ్డు దాఖలుకు ఆఖరి తేది ఈ నోటీసు తేది నుండి **09.04.2025 సా॥ 5.00గం॥ల** వరకు
వేలం తేది: **11.04.2025న ఉ॥ 11.00 గం॥లకు.**
వేలం ప్రారంభమునకు ముందే రుణగ్రహీతలు రావలసిన రుణబకాయి మొత్తం పూర్తిగా తిరిగి చెల్లించు అవకాశం కలదు. అదే జరిగినచో ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క నియమ నిబంధనల ప్రకారం తనఖాపెట్టి బంగారంపై వారు తిరిగి క్లయిమ్ చేసుకొనవచ్చును.
తేది: 03.04.2025 — అధీకృత అధికారి
ప్రదేశము: తెలంగాణ — ఇండస్ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

# స్థానిక ఎన్నికల ఊసెత్తని ప్రభుత్వం

- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- ఏడాది దాటిన ప్రజాప్రతినిధుల పదవీకాలం
- ఆగిపోయిన కేంద్ర రాష్ట్ర నిధులు
- అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తం




**కోదాడ(నినాదం):**
దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలని జాతిపిత మహాత్మాగాంధీ ఆనాడే చెప్పారు. స్వయం ప్రతిపత్తి కలిగిన గ్రామాలను ఆర్థికంగా పరిపుష్టి చేయాల్సిన పాలకులే. ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లోపు తిరిగి ఎన్నికల నిర్వహించాలని రాజ్యాంగం చెప్తున్నా ఆ రాజ్యాంగం ప్రకారం ఎన్ని కైన పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సర్పంచుల పదవీకాలం ముగిసి 15 నెలలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీల పదవీకాలం ముగిసి 9 నెలలు, మున్సిపాలిటీల చైర్మెన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసి 4 నెలలు దాటింది. అయినా స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు చేయడం లేదని విమర్శలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.

**నిలిచిపోయిన కోట్లాది రూపాయల ఆర్థిక నిధులు...**
స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేని కారణంగా గ్రామాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన కోట్లాది రూపాయల ఆర్థికనిధులు ఆగిపోయాయి. దీంతో గ్రామాభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా విమర్శలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, 420 హామీలను, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహాలక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని, ఇంది రమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లులేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చింది. ఆరుగ్యారంటీలు అర గ్యారంటీలయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు బీసీ రిజర్వేషన్ అమలకు చట్టపరమైన అడ్డంకులు రావడం రూ.2లక్షల రుణమాఫీ, రైతుభరోసా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకుంది. ఇట్లాంటి ప్రతికూలపరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాలు తారుమారవుతాయనే భయంతోనే కాంగ్రెస్ స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు వెనుకాడుతుందనే చర్చ జరుగుతుంది.

**గ్రామాలలో కుంటుపడ్డ అభివృద్ధి...**
రాష్ట్ర వ్యాప్తంగా 12,484 గ్రామ పంచాయతీలు ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు. 71 మండలాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 84 గ్రామపంచాయతీలు 31 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475.గ్రామపంచాయతీలు, 23 మండలాలు ఉన్నాయి.యాదాద్రిభువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు, 17 మండలాలు ఉన్నాయి. . కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నుంచి పన్నుల రూపకంగా వసూలు చేసిన డబ్బుల నుంచి నూటికి 41శాతం 15వ ఆర్థిక నిధుల కింద 2011జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీ, మండలపరిషత్తులకు నెలవారీగా నిధులు విడుదల చేస్తుంది. 5 వేల జనాభా కలిగిన గ్రామపంచాయతీకి నెలకు రూ. 4లక్షలు,15 వందల జనాభా కలిగిన గ్రామపంచాయతీలకు రూ. లక్ష చొప్పున గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ చేస్తుంది. యావరేజ్ గా చూసినట్టయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 1740 గ్రామపంచాయతీలకు రూ.2లక్షల చొప్పున లెక్కించినా ఒక నెలకు రూ.34.80 లక్షలు పదవీకాలం ముగిసిన 15 నెలలు చూసినట్లయితే ఒక ఉమ్మడి నల్లగొండ జిల్లాకే రూ.5220 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు ఆగిపోయా యి. ఇక రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల సంగతి అంతే సంగతి. గ్రామపంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరపాకపోవడం మూలంగా వందల కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకుండా ఆగిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో ఇన్చార్జి అధికారులు మాత్రం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోకుండా పన్నుల వసూళ్ల మీద అధిక శ్రద్ధ కడుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయా లని ప్రజలు కోరుతున్నారు.

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
BAJAJ FINSERV
కార్పొరేట్ కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్, పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ ఆఫీస్ : డి.నెం.3/6/23/2, 1వ అంతస్తు, ఎడిఆర్ సెంటర్, రోడ్ నెం.2, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(1)తో చదవబడు విధంగా అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** (బిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.
సదరు రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్-8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛన ప్రాయంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై ఒప్పంద రేటు వంతున వడ్డీ **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** ఛార్జికి లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| క్ర. సం. | రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(ల)/ తనఖాదారు(ల)/ హామీదారు(ల)ల పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేది మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసు మొత్తం మరియు స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1. | LAN: 400SHL25337506, 400SHL25338655 & H400BVP0483477 మల్లెల ప్రవీణ్ కుమార్ (రుణగ్రహీత), ఫ్లాట్ నెం.302, తుష్టి అపార్ట్‌మెంట్స్, సి- బ్లాక్, సాయి నగర్, బ్యాంక్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ- 500015. | రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, జిహెచ్ఎంసి అల్వాల్ సర్కిల్ క్రింద ఖానాజీగూడ, సాయినగర్‌లో గల 900 చ.గ.లలో 50.00 చ.గ.లు లేదా 41.8 చ.మీ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్యవాటాతో పాటు ప్లింత్ ఏరియా 1009 చ.అ.లు (కామన్ ఏరియాలతో కలిపి) మరియు ఒక కారు పార్కింగ్ ఏరియా 100 చ.అ.లతో సర్వే నెం.362లో ప్లాట్ నెం.74పై ఇం.నెం.30-29/22 మరియు ప్లాట్ నెం.73పై ఇం.నెం.30/21-93/73, ప్లాట్ నెం.77పై మున్సిపల్ నం.30-35/779 గల తుష్టి అపార్ట్‌మెంట్స్‌గా పిలువబడే భవనములోని 3వ అంతస్తులో సి-బ్లాక్‌లోని ఫ్లాట్ నెం.302 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 6'-6" వెడల్పు కారిడార్, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఖాళీ ప్రదేశం, పడమర : ఖాళీ ప్రదేశం. | 28-12-2024 రూ.22,07,654/- (రూపాయలు ఇరవై రెండు లక్షల ఏడు వేల ఆరు వందల యాభై నాలుగు మాత్రమే) స్వాధీనతా తేది 03-04-2025 |

తేది : 03.04.2025 — సం/- అధీకృత అధికారి,
ప్రదేశము : హైదరాబాద్ — బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్.

# లేని ఇండ్లకు ఇంటి నెంబర్లు బాధ్యులకు మెమోలు

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :**
వడ్డించేవాడు మనవాడైతే ఏ బంతిలో కూర్చుంటే ఏమి అనేది పాత సామెత. ఇప్పుడు బంతిలోనే కూర్చోనక్కర్లేదు. ఇంట్లో కూర్చున్నా వచ్చి వడ్డించి వెళతారు. ఇదీ కొత్త ట్రెండ్.. కాసుల వర్షం కురిపిస్తే చాలు.. కావాల్సింది మన దగ్గరికి వచ్చి చేరుతుంది. అధికారుల అండదనులు ఉంటే చాలు.. మనం ఆడిందే ఆట పాడిందే పాట. పచ్చ నోట్లు అందితే చాలు.. పక్కనున్న వారితో వారికి పని లేదు. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని సర్కిల్ 21 చందానగర్ జీహెచ్ఎంసీ అధికారుల లీలలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. గతంలో ఓ ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించి అబాసు పాలైనా.. తీరు మార్చుకోని అధికారులు తాజాగా అలాంటి ఘనకార్యమే చేసి మరోసారి తమ నిర్లక్ష్యాన్ని చాటుకున్నారు. చందానగర్ సర్కిల్ పరిధిలోని మదీనగూడా ప్రాంతంలో రెండు ఖాళీ స్థలాలలకు సరైన డాక్యుమెంట్లు లేకున్నా ఇంటి నెంబర్ కావాలంటూ ఓ వ్యక్తి ప్రాపర్టీ ట్యాక్స్ కు చెందిన అధికారులను కలిశాడు. వారు మొదట్లో కాస్త బెట్టు చేసినా కాసులకు ఆశపడి సరే అనేశారు. అక్కడ ఎలాంటి నిర్మాణం లేకున్నా, సరైన కాగితాలు సమర్పించకున్నా పచ్చనోట్ల మాయలోపడి ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించారు. ఈ విషయం కాస్త శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ దృష్టికి వెళ్లింది. ఖాళీ స్థలాలకు ఇంటి నెంబర్లు కేటాయించడంపై ఆరా తీశారు. జెడ్సీ విచారణలో నిజమని, సరైన పత్రాలు లేకున్నా ఇంటి నెంబర్లు కేటాయించడంలో పాత్ర ఉన్న సిబ్బందితో పాటు చందానగర్ సర్కిల్ 21 డీసీ, టి ఐ, ఏఎంసీ, బిల్ కలెక్టర్,జెడ్సీ మెమోలు జారీ చేశారు. అయితే ఈ ఒక్కటే కాదని, ట్యాక్స్ డిపార్ట్మెంట్ లో కొందరు సిబ్బంది పనితీరు, ట్యాక్స్ వసూళ్లలో చేతివాటాలకు సంబంధించి చాలా ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# ప్రతి గ్రామం స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి

## దేశం అభివృద్ధి సాధించినప్పుడే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుంది - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్)**
ప్రతి గ్రామం స్వచ్ఛత వైపు అడుగులు వేస్తూ దేశాభివృద్ధి సాధించినప్పుడే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘు నందన్ అన్నారు. వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) కు చెందిన ఎన్ఎస్ఎస్ 3, 4 యూనిట్స్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు సమ్మర్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సోమవారం వారం రోజులపాటు జరిగే క్యాంపుపై చందాపూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, వీధులను శుభ్రం పరచడం, డ్రగ్స్ పై అవేర్నెస్, ప్లాస్టిక్ నిషేధం, వివిధ రకాల పాములపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. జాతీయ సేవా పథకం అంటేనే దేశ సేవ అని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి చెందుతుందని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఏడు రోజులపాటు వాలంటీర్లు ఒక గ్రామంలో ఉండి సేవ చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టమన్నారు. వచ్చిన అవకాశాన్ని జీవితం లో వదులుకోకుండా పాజిటివ్ దృక్పథంతో ముందుకెళ్లాలన్నారు. విద్య అంటే బడి మాత్రమే కాదని, బడి బయట చదివే అనుభవం పొందేది ప్రతిదీ కూడా విద్యలో భాగ్యమే అన్నారు. అది మీకు ఎన్ఎస్ఎస్ ద్వారా కూడా అవకాశం వచ్చిందన్నారు. గతాన్ని మార్చలేము కనుక భవిష్యత్తును రాసుకునే శక్తి ప్రతి వ్యక్తి చేతుల్లోనే ఉందని, దాన్ని ఎన్ఎస్ఎస్ ద్వారా కూడా సాధించవచ్చని అన్నారు. మన కళాశాల నుండి ఇప్పటి వరకు చాలామంది విద్యార్థులు యూత్ పార్లమెంట్, జాతీయ క్యాంపులకు హాజరయ్యారని ఆయన గుర్తు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమా మాట్లాడుతూ కమ్యూనిటీ సేవ చేసే అవకాశం ఈ క్యాంపు ద్వారా వచ్చిందని, అది జీవితంలో మీకు మర్చిపోలేని ఒక అనుభూతిని ఇస్తుందని చెప్పారు. ఇటువంటి అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకొని ఏడు రోజులపాటు స్వచ్ఛందంగా గ్రామంలో పనిచేసే వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామ సెక్రెటరీ రాజేష్ మాట్లాడుతూ దేశ శక్తి మొత్తం కూడా యువత చేతుల్లో ఉందని, యువత తలుచుకుంటే ఈ దేశ తలరాత మారుతుందని, అది ఎన్ఎస్ఎస్ ద్వారా సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవా చాలా అవసరమని, ఏడు రోజుల పాటు మా గ్రామంలో ఉండి గ్రామ స్వరూపాన్ని అధ్యయనం చేసి ప్రగతి పథంలో నడిపించే అద్భుత అవకాశాన్ని సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ ధాంసింగ్, వెంకటస్వామి, లెక్చరర్స్ రామకృష్ణమూర్తి, యాదగిరి గౌడ్, జమీల్, విద్యార్థులు పాల్గొన్నారు



# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

## విభజించి పాలించడమే బిజెపి నైజం : పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్, ఎప్రిల్ 07(నినాదం న్యూస్) :**
జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం ఇచ్చిన పిలుపు మేరకు సుల్తానాబాద్ మం డలం ఐతరాజుపల్లి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఐతరాజుపల్లి నుండి భూపతిపూర్ వరకు సోమవారం సాయంత్రం రా ష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమే ష్ రెడ్డి తో కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఎమ్మెల్యే విజయరమణరావు పాదయాత్ర నిర్వహించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ము ప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయని అన్నారు. పెద్ద పెద్ద కుబేరుల నుండి నల్లధనం వెలికి తీస్తామని హామీ ఇచ్చి బిజెపి మా ట నిలుపుకోలేదని, వారికి నల్లధనాన్ని వైట్ మనీ గా చేసుకునే ఛాన్స్ ఇచ్చారని చెప్పారు. అలాగే జన్ దన్ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చే స్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి నయా పై సా వేయలేదని పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమని చెప్పారు. కోట్లల్లో ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ ఈ దిశగా కనీసం ఆలోచనలు కూడా చేయడం లేదని అన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న పుడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని తీ సుకువచ్చి ఎంతో మంది పేదల కడుపులు నింపు తున్నదనిఅన్నారు. రాష్ట్రంలో నిధుల కొరత ఉన్న ప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుం దన్నారు.స్వతంత్రం వచ్చినప్పటి నుండి ప్రపం చంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పేరుగాం చిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. కేంద్రం కుట్రలను ప్రజలకు వివరించి చెప్పేందుకు వారిని చైతన్యవంతులుగా చేసేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన పాదయా త్ర చేపట్టాలని నిర్దేశించారని చెప్పారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఇదే నినాదంతో పాదయాత్ర చేపట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వంగర ఆసుపత్రి ని సందర్శించిన మెడికల్ విద్యార్థులు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలం లోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నాడు ఫాదర్ కొలంబొ మెడికల్ కాలేజ్ మెడికోస్ సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోని అనేక గ్రామాలకు అందిస్తున్న ఆరోగ్య సేవలు, మందుల గురించి, ఇతర సదుపాయాల గురించి డాక్టర్ రెహమాన్, డాక్టర్ రూబీనా వైద్య విద్యార్థులకు వివరించారు. ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని వైద్య విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ టి.తరుణ్ రెడ్డి , డాక్టర్ నజియా, డాక్టర్ మధుసుధన్, డాక్టర్ కే.బాలు, డాక్టర్ గీతాంజలి, రెనా తదితరులు సందర్శించారు.



# ఘనంగా ఆరోగ్య దినోత్సవం

**మంథని ఏప్రిల్ 7( నినాదం న్యూస్):**
మంథని మండలంలోని ఏక్లాస్ పూర్ లో సోమవారం పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పై అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది డాక్టర్ జ్యోతి (స్వప్న), ఏ న్ ఎమ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారు అని వివరించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ముఖ్య ఉద్దేశం "ఆరోగ్య ఆరంభాలు – ఆశాజనక భవితవ్యలు మాతృ మరణాల, నవజాత శిశు మరణాల గురించి వివరించారు. నాణ్యమైన ప్రసూతి సంరక్షణ పొందడం, ప్రతీ స్త్రీ ప్రాథమిక మానవహక్కు. తల్లి, బిడ్డల ఆరోగ్యం సామాజిక, ఆర్థిక అభివృధి ముడిపడి ఉన్నాయి. తల్లి, బిడ్డకు ఏ సమస్య వచ్చినా వెంటనే చేరుకోగల దూరంలో 24 గంటల ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయి అని చెప్పారు. ఆరోగ్య పూ అలవాట్లు – సిరిసంపదలకు తొలిమెట్టు తరచూ చేతులను శుభ్రం చేసుకుందాం, ఆరోగ్యం గా ఉందాం,అని వాటి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన సిబ్బంది డాక్టర్ .జ్యోతి, స్వప్న ఏ న్ ఎమ్ ఆశాలు లక్ష్మీ,రజిత,రాజేశ్వరి పాల్గొన్నారు.



# కౌలు రైతు కుటుంబానికి చేయూత

**మంథని ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):**
మంథని మండలకేంద్రానికి చెందిన మండల రమేష్ అనే కౌలురైతు అప్పులబాధతో గత 2017వ సంవత్సరం ఆత్మహత్యకు పాల్పడగా ఆ కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ, రైతు స్వరాజ్యవేదిక నిర్వాహకులు చేయూతనందించారు. సోమవారం రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్డీఎస్ఎస్ నిర్వాహకులు రూ. 40000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు పిండి వంటల విక్రయ కేంద్రం పెట్టించారు. షాపును రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కమిటీ ప్రతినిధి కర్ణాటకపు సమ్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూపంటల పెట్టుబడి మీద 50శాతం అదనపు ఆదాయం వచ్చేలా ప్రభుత్వాలు మద్దతు ధరలు కల్పించి చట్టబ ద్ధత చేయాలని డిమాండ్ చేశారు.



రైతు ఆత్మ హత్యలపై త్రిసభ్య కమిటీ ద్వారా నివేదికలను తెప్పించుకుని ప్రభుత్వం ఆ కుటుంబాలకు రూ.6లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర, జిల్లా నాయకులు కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !


సంపాదకీయం

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది.

అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# సౌత్ ఇండియాకు డేంజరే!

**సంఖ్యాబలంతో లోక్ సభ, రాజ్యసభలో వక్ఫ్ అమెండ్ మెంట్ బిల్లు-2025ను ఎన్డీఏ ప్రభుత్వం ఆమోదింపజేసుకున్నది. జేడీయూ, తెలుగుదేశం పార్టీ వంటి మిత్రపక్షాల సహకారంతో భారతీయ జనతాపార్టీ రెండు సభల్లోనూ బిల్ పాస్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నది. ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఈ బిల్లు చట్టరూపం దాల్చింది. అయితే వక్ఫ్ బిల్లు విషయంలో దూకుడుగా వెళ్లిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. డీలిమిటేషన్ విషయంలోనూ అలాగే వ్యవహరించే అవకాశముంది. ఎన్డీఏ, ఇండియా ఏ కూటమిలో ఉన్నా.. సౌత్ స్టేట్స్ కలిసికట్టుగా పోరాడకపోతే... దక్షిణాది రాష్ట్రాలకు, అక్కడి ప్రజలకు తీరని నష్టం జరిగే ప్రమాదముంది. 2011 లేదా 2025లో చేపడుతారని భావిస్తున్న జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన జరిగితే ఎంపీ స్థానాల సంఖ్య 800 నుంచి 1000 వరకు పెరగొచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఉత్తరాది రాష్ట్రాలు ఎంతో లాభపడుతుండగా, దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదమున్నది. దీంతో భవిష్యత్తులో దక్షిణాది గళానికి విలువలేకుండాపోతుంది.**



**సీట్ల సంఖ్య ఇలా..**
1951-52లో దేశ జనాభా 36 కోట్లు. అప్పుడు లోక్ సభ సీట్లు 489. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగిన 1971లో దేశ జనాభా 54 కోట్లు. అప్పుడు సీట్ల సంఖ్యను 545కు పెంచారు. 1976లో కుటుంబ నియంత్రణ కార్యక్రమం జోరుగా సాగుతున్నది. తాము జనాభాను నియంత్రిస్తే లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గే ప్రమాదముందని అప్పట్లోనే దక్షిణాది రాష్ట్రాలు అనుమానం వ్యక్తం చేశాయి. దీంతో 1976లో ఎమర్జెన్సీ సమయంలో లోక్ సభ సీట్ల సంఖ్యకు మరో 25 ఏళ్లపాటు 1971 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవాలని 42వ రాజ్యాంగ సవరణచేశారు. 2001లో నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉన్నా.. అప్పట్లో ప్రధానిగా ఉన్నా వాజ్ పేయి 84వ రాజ్యాంగ సవరణ చేశారు. లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా పునర్ వ్యవస్థీకరణ చేశారు. కొన్ని జనరల్ స్థానాలను ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించి.. వారి ప్రాతినిధ్యం పెంచారు. లోక్ సభ సీట్ల సంఖ్య పెంపు అంశాన్ని 2026కి వాయిదా వేశారు. దీంతో మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ 2026లో ఎలాగైనా నియోజకవర్గాలను పునర్విభజించాలని భావిస్తున్నది. ప్రస్తుతం 2011 సెన్సెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కరోనా కారణంగా 2021 జనగణనను వాయిదా వేశారు. కేంద్ర ప్రభుత్వం 2025లో జనగణన చేస్తుందనే ప్రచారం సైతం జరుగుతున్నది. జనగణనకు ఇంకా ఏడాది సమయం ఉన్నందున, 2021లో చేపట్టాల్సిన జనగణనను పూర్తి చేసి నియోజకవర్గాలను పునర్విభజిస్తారా? లేదా 2011 డేటాను పరిగణనలోకి తీసుకొని పునర్విభజన చేస్తారా అనేది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉన్నది.

ఉత్తరాది రాష్ట్రాలు లాభపడేది ఇలా..
ఉత్తర్‌ప్రదేశ్‌లో ప్రస్తుతం సీట్ల సంఖ్య 80. పునర్విభజనతో ఆ రాష్ట్రంలో సీట్ల సంఖ్య 160కి పైగా పెరిగే అవకాశముంది. అంటే సీట్ల సంఖ్య దాదాపు రెట్టింపు అవుతుంది. ఆ రాష్ట్ర ప్రాతినిధ్యం 14.7% నుంచి 16 శాతానికి పెరుగుతుంది. రాజస్థాన్ లో ప్రస్తుతం 25 ఎంపీ సీట్లు ఉండగా, అవి కూడా 52కి పెరుగుతాయని అంచనా. ఇక్కడ కూడా సీట్లు రెట్టింపు అవుతున్నాయి. అలాగే బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు కూడా గణనీయస్థాయిలో పెరిగే అవకాశాలున్నాయి.

**దక్షిణాది నష్టపోయేది ఇలా..**
1952లో పార్లమెంట్ స్థానాల సంఖ్య 489 కాగా, ఇందులో దక్షిణాది వాటా 25.35 శాతం. 1967లో సీట్ల సంఖ్య 522కి కాగా, దక్షిణాది వాదా 24.13 శాతానికి పడిపోయింది. 1977లో సీట్ల సంఖ్య 545 కు చేరగా, దక్షిణాది సీట్ల వాటా 23.85 శాతానికి పడిపోయింది. అయితే ప్రస్తుతం డీలిమిటేషన్ తో తెలంగాణ లోక్ సభ సీట్ల సంఖ్య 17 నుంచి 39కి పెరిగే అవకాశముంది. అంటే పెరుగుదల 48 శాతం మాత్రమే. దీని ద్వారా పార్లమెంటులో తెలంగాణ ప్రాతినిధ్యం 3.1 శాతం నుంచి 3.3 శాతానికి చేరుకుంటుంది. అదే ఆంధ్రప్రదేశ్ ను తీసుకుంటే సీట్ల సంఖ్య 25 నుంచి 52కు పెరుగుతుండగా, ఏపీ వాటా మాత్రం 4.6 శాతం నుంచి 4.3 శాతానికి పడిపోతుంది. తమిళనాడులో 28 శాతం సీట్లు పెరుగనుండగా.. కేరళలో కేవలం ఒక్క శాతం మాత్రమే సీట్లు పెరిగే అవకాశం ఉంది. ఇలా అయితే పార్లమెంటులో తమిళనాడు ప్రాతినిధ్యం 7.2 శాతం నుంచి 6.4 శాతానికి, కేరళ ప్రాతినిధ్యం 3.7 శాతం నుంచి 2.9 శాతానికి పడిపోతుంది.

**ఆందోళనకు కారణాలేమిటి?**
జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల్లో సత్తా చాటగలిగిన పార్టీలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువ. దీంతో దక్షిణాది రాష్ట్రాలు తమ హక్కులు కోల్పోయే ప్రమాదముంది. ఇప్పటికే జాతీయ భాష అంటూ హిందీని నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా నిధుల విషయంలోనూ మొదటి నుంచీ అన్యాయం జరుగుతున్నది. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గితే కేంద్రం నుంచి న్యాయం జరిగే అవకాశాలు చాలా తక్కువ.

**పోరాడితేనే..**
డీలిమిటేషన్ తో జరిగే నష్టంపై ఆందోళనలతో దక్షిణాదికి చెందిన మెజార్టీ పార్టీలు ఏకమై జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యాయి. ఇప్పటికే తమిళనాడులో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి నిర్వహించారు. తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, పినరయి విజయన్, భగవంత్ మాన్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీ.కె. శివకుమార్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇందులో పాల్గొన్నారు. ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ మీటింగుకు హాజరయ్యారు. ఇక్కడ పలు తీర్మానాలను ఆమోదించి కేంద్రం ముందు ఉంచారు. ఇందులో ముఖ్యమైనది పార్లమెంట్ నియోజకవర్గాల సంఖ్యను మరో 25 ఏళ్లు మార్చకూడదు. అనంతరం డీ లిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ తెలంగాణ అసెంబ్లీ సైతం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. జేఏసీ రెండో సమావేశాన్ని తెలంగాణలో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. అయితే పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లుకు మద్దతు తెలిపిన ఏపీకి చెందిన తెలుగుదేశం, జన సేనతోపాటు అనుకూలంగానో, వ్యతిరేకంగానో ఎలా ఓటు వేశారో తెలియని గందరగోళంలో ఉన్న జగన్ పార్టీ సైతం ఈ జేఏసీలో యాక్టివ్ గా కనిపించడం లేదు. సీట్ల వాటాలో దక్షిణాదికి నష్టం జరిగితే అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఉంటుందని ఆ రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు గుర్తించాలి. లేకపోతే ఆయా పార్టీల అధినేతలు ప్రజల ముందు ముద్దాయిగా నిలబడాల్సి ఉంటుంది.

**-ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,**
**9640466464**

# అంతరించే జంతు జాతులను కాపాడే నెలవులు 'జూ'లు !

**(08 ఏప్రిల్ "జాతీయ జూ ప్రేమికుల దినోత్సవం" సందర్భంగా)**

**సాధారణ జంతువులతో పాటు అరుదైన, అంతరించే స్థితిలో ఉన్న జంతువులను సహితం పరిచయం చేసే కేంద్రాలను జంతు ప్రదర్శనశాల 'జూ' లేదా 'జులాజికల్ గార్డెన్' అని పిలుస్తున్నాం. మనం చూడడానికి వీలు కాని అటవీ జంతువులను మన కళ్ల ముందుకు చేర్చే గురుతర బాధ్యతలను 'జూ'లు తీసుకుంటున్నాయి. అంతరించే జంతుజాతులను సంతానోత్పత్తి ద్వారా కాపాడడం, ప్రజలకు జంతువుల జీవ వ్యవస్థలను పరిచయం చేయడం, జీవ వైవిధ్య ప్రాధాన్యాన్ని వివరించడం, జంతువుల పరిరక్షణ ప్రాధాన్యాన్ని అవగాహన పర్చడం, జంతు విజ్ఞానాన్ని పొందడం, వినోదాలను పంచే కేంద్రాలుగా 'జూ'లు సేవలు అందించడం, పిల్లలు పెద్దలకు వివిధ రకాల జంతువులు వీనుల విందులు వడ్డించడం జరుగుతున్నది. ప్రతి ఏట మిలియన్ల ప్రజలు/ పిల్లలు జంతుప్రదర్శనశాలలను సందర్శించడం కొనసాగుతున్నది.**



**ప్రపంచవ్యాప్తంగా జంతు ప్రదర్శనశాలలు:**
ప్రపంచవ్యాప్తంగా 10,000 లకు పైగా జంతుప్రదర్శనశాలలు ఉండగా, అత్యధికంగా అమెరికాలో 350, జర్మనీలో 316, యూకెలో 118, ఆస్ట్రేలియాలో 104, జపాన్‌లో 96, బ్రెజిల్‌లో 80, భారత్‌లో 66 గుర్తింపు పొందిన 'జూ'లు ఉన్నాయి. భారత కేంద్ర జూ అథారిటీ గుర్తించిన 347 'జూ'లు ఉండగా, అందులో 164 మాత్రమే అధికారికంగా పేరును పొందాయి. భారత్‌ని కర్నాటకలో 14, పశ్చిమ బెంగాల్‌లో 13, మహారాష్ట్రలో 12, తమిళనాడులో 10, గుజరాత్‌లో 10 'జూ'లు ఉన్నాయి. తెలంగాణలో 07 (బసంత్‌నగర్, శామిర్‌పేట, వరంగల్, కరీంనగర్, కిన్నెరసాని, హైదరాబాదు, పిల్లలమర్రి) 'జూ'లు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో 05 (చిత్తూర్, కండలేరు, వైజాగ్, అనంతపూర్, తిరుపతి) మాత్రమే ఉన్నాయి.

**'జూ'ల గత చరిత్ర :** 1752లో వియన్నాలో జంతు ప్రదర్శనశాలల చరిత్ర ప్రారంభమైనది. ప్రజల సందర్శనకా అనుమతించిన తొలి 'జూ'గా 1793లో ప్యారిస్‌లో, శాస్త్రీయ పరిశోధనలకు ఉద్దేశించిన 'జూ'గా 1828లో లండన్‌లో జంతు ప్రదర్శనశాల ప్రారంభమైంది. తొలి అమెరికా 'జూ'ను 1974లో ఫిలడెల్ఫియాలో ప్రారంభించారు. 1962లో ఏర్పడిన ప్రపంచ జూ మరియు అక్వేరియం అసోసియేషన్ చొరవతో 'జూ'ల సంస్కృతి మొదలయ్యింది. వివిధ రకాల 'జూ'లలో సఫారీ పార్కులు, ఆనిమల్ థీమ్ పార్కులు, ఎవియరీస్, బట్టర్‌ఫ్లై జూలు, రెప్టైల్ జూలు, వైల్డ్‌లైఫ్ సాంచరీస్, సహజ నిల్వలు లేదా రిజర్వ్‌లు ఉన్నాయి. అరిగ్నర్ అన్నా జూను తొలి భారత జంతుప్రదర్శనశాల, చెన్నైని 1855లో గుర్తించారు. తెలుగు రాష్ట్రాల్లో నెహ్రూ జూ పార్క్-హైదరాబాదు, ఇందిర గాంధీ జూ పార్క్ విశాఖపట్నం, కాకతీయ జూ పార్క్ వరంగల్, శ్రీ వెంకటేశ్వర జూ పార్క్ తిరుపతి లాంటివని కొన్ని ప్రధాన 'జూ'లోగా పేరొందాయి.

**జాతీయ జూ ప్రేమికుల దినం-2025:**
వివిధ అరుదైన జంతువులను ప్రజల సందర్శనార్థం మన ముందుకు చేర్చిన జంతుప్రదర్శనశాలలను ప్రస్తుతిస్తూ 2002 నుంచి ప్రతి ఏట 08 ఏప్రిల్‌న "జాతీయ జంతుప్రదర్శనశాల ప్రేమికుల దినం" లేదా "నేషనల్ జూ లవర్స్ డే"ను పాటించుట ఆన వాయితీగా మారింది. జంతు ప్రేమికులు బాధ్యతగా చిన్న/పెద్ద జంతు సంరక్షణలు బాగస్వామ్యం అవుతున్నారు. కొన్ని శతాబ్దాలుగా జంతుప్రదర్శన శాలలు మానవాళి మనుగడకు ప్రొశ్నార్థకం చేసాయి. అంతరించే దశలో అరుదైన జాతులుగా ఉన్న అమాయక అందమైన జంతువులు మనిషితో ముఖాముఖి నిలవడం అద్భుత అనుభ వంగా నిలుస్తున్నది. మనందరం మన సమీపాన ఉన్న 'జూ'లను స్నేహితులు, బంధువులతో కలిసి సందర్శించి మధుర జ్ఞాపకాలను మన హృదయంలో పదిల పరుచుకుందాం. 'జూ'లకు విరాళాలు అందించడం, పిల్లలను జూలకు తీసుకు వెళ్లడం, ఎన్నడూ చూడని, నేటి వరకు తెలియని జంతువులను చూసి మానసిక ఉల్లాస అపూర్వ అనుభవం పొందుదాం.


**-డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# స్వతంత్ర భావుకుడు శంకరంబాడి

**ఏప్రిల్ 8..శంకరంబాడి సుందరాచారి వర్ధంతి**
శంకరంబాడి సుందరాచారి (ఆగష్టు 10, 1914 - ఏప్రిల్ 8, 1977) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైన మా తెలుగు తల్లికి మల్లె పూదండ రచయిత. శంకరంబాడి సుందరాచారిని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రసన్న కవి అని గౌరవించింది. ఆయనను సుందరకవి, భావకవి అనీ, అహంభావకవి అనీ కూడా అనేవారు. సుందరాచారి, 1914 ఆగష్టు 10 న తిరుపతిలో జన్మించాడు. అతని మాతృభాష తమిళం. మదనపల్లెలో బిసెంట్ థియొసాఫికల్ కళాశాలలో ఇంటర్మీడియట్ వరకు చదివాడు. చిన్నతనం నుండే ఆయన స్వతంత్ర భావాలు కలిగి ఉండేవాడు. సనాతన సంప్రదాయాలను వ్యతిరేకించే వాడు.కన్న తండ్రి మందలిస్తే, కోపం తెచ్చుకుని, పంతానికి పోయి, ఇంటి నుండి బయటికి వెళ్ళి పోయాడు.భుక్తి కొరకు ఎన్నో పనులు చేసాడు. తిరుపతిలో హొటలు సర్వరుగా పనిచేసాడు. రైల్వే స్టేషనులో కూలీగా కూడా పనిచేసాడు. ఆంధ్ర పత్రికలో అచ్చుదోషాలు దిద్దేవాడిగా, ఉపాధ్యాయుడిగా, పాఠశాల పర్యవేక్షకుడిగా ఎన్నో వైవిధ్య భరితమైన పనులు చేసాడాయన.అమితమైన ఆత్మవిశ్వాసం ఆయన సొంతం. ఒకసారి ఏదైనా పని వెతుక్కుందామని మద్రాసు వెళ్ళాడు. ఆంధ్ర పత్రిక ఆఫీసుకు వెళ్ళి పని కావాలని అడిగాడు. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర రావు పంతులు "నీకు తెలుగు వచ్చా" అని అడిగాడు. దానికి సమాధానంగా "మీకు తెలుగు రాదా" అని అడిగాడు. నివ్వెర పోయిన పంతులుతో నేనిప్పటి వరకు తెలుగు లోనే కదా మాట్లాడాను, అందుకే మీ ప్రశ్నకు సమాధానం ఎలా ఇవ్వాలో తెలియ లేదు అని అన్నాడు. ఆంధ్ర పత్రికలో ఉద్యోగం చేస్తుండగా, ఒక ప్రముఖునిపై పద్యం వ్రాయవలసి వచ్చింది. నేను వ్యక్తులపై పద్యాలు వ్రాయను అని భీష్మించుకుని, దాని కోసం ఆ ఉద్యోగాన్ని కూడా వదులుకున్నాడు సుందరాచారి. తరువాత విద్యాశాఖలో పాఠశాల పర్యవేక్షకుడిగా పనిచేసాడు. నందనూరులో ఉండగా ఒకసారి పాఠశాల సంచాలకుడు వచ్చాడు. ఆ సంచాలకుడు సుందరాచారిని బంట్రోతుగాను, బంట్రోతును సుందరాచారిగాను పొరబడ్డాడు. దానికి కోపగించి, సుందరాచారి ఆ ఉద్యోగానికి తక్షణమే రాజీనామా చేసాడు.ప్రేమించి పెళ్ళి చేసుకున్న భార్య వేదమ్మాళ్ మనో వ్యాధిగ్రస్తురాలైన కారణంగా ఆయన వేదన చెంది, జీవిత చరమాంకంలో ఒక రకమైన నిర్లిప్త జీవితం గడిపాడు. తాగుడుకు అలవాటు పడ్డాడు. సుందరాచారి 1977 ఏప్రిల్ 8 న తిరుపతి, గంగుండ్ర మండపం వీధిలో నివాస ముంటున్న ఇంట్లో మరణించాడు.2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తిరుపతి పట్టణం తిరుచానూరు రోడ్డులోని అన్నపూర్ణేశ్వరి సర్కిల్‌లో సుందరాచారి జ్ఞాపకార్థం, ఆయన కాంస్య విగ్రహాన్ని నెలకొల్పింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆయన పట్ల కృతజ్ఞతాసూచకంగా విగ్రహం దగ్గర ధ్వనివర్ధకం ద్వారా నిరంతరం మా తెలుగు తల్లికీ పాట నిరంతరంగా ధ్వనించే ఏర్పాటు చేసింది.మహాత్మా గాంధీ హత్య జరిగినపుడు ఆవేదన చెంది, బలిదానం అనే కావ్యం వ్రాసాడు. ఆ పద్యాలను పాఠశాలలో పిల్లలకు ఆయనే చదివి వినిపించాడట. సుందర రామాయణం అనే పేరుతో రామాయణం రచించాడు. అలాగే సుందర భారతం కూడా వ్రాసాడు. తిరుపతి వేంకటేశ్వర స్వామి పేరు మకుటంగా శ్రీనివాస శతకం రచించాడు. ఇవే కాక జపమాల, బుద్ధగీతి అనే పేరుతో బుద్ధ చరిత్ర కూడా రాసాడు.రవీంద్రుని గీతాంజలిని అనువదించాడు. మూలంలోని భావాన్ని మాత్రమే తీసుకుని, భావం చెడకుండా, తెలుగు నుడికారం పోకుండా చేసిన ఆ స్వతంత్ర అనువాదం బహు ప్రశంసలు పొందింది. ఏకలవ్యుడు అనే ఖండకావ్యం, కెరటాలు అనే గ్రంథం కూడా రచించాడు. సుందర సుధా బిందువులు అనే పేరుతో భావ గీతాలు వ్రాసాడు. జానపద గీతాలు వ్రాసాడు, స్థల పురాణ రచనలు చేసాడు. ఇవే కాక అపవాదు, పేదకవి, నాస్వామి, నేటి కవిత్వము, బలిదానము, కార్వేటి నగరరాజ నీరాజనము మొదలైనవి వీరి ఇతర రచనలు. మహాత్మాగాంధీ, బిల్వాణీయం, దీనబంధు అనే సినిమాలకు పాటలు కూడా వ్రాసాడు. దీనబంధు సినిమాలో నటించాడు కూడా. సుందరాచారి "మా తెలుగు తల్లికి" గీతాన్ని 1942లో దీనబంధు సినిమా కోసం రచించాడు. కానీ ఆ చిత్ర నిర్మాతకు యుగళ గీతంగా వాడడానికి నచ్చక పోవటం వల్ల ఆ సినిమాలో చేర్చలేదు. టంగుటూరి సూర్యకుమారి గ్రామఫోన్ రికార్డు కోసం ఆ పాటను మధురంగా పాడిన తరువాతనే ఆ గీతానికి గుర్తింపు లభించింది.ఒకసారి ఢిల్లీ వెళ్ళి అక్కడ నెహ్రూను కలిసాడు. తాను రచించిన బుద్ధ చరిత్ర లోని ఒక పద్యాన్ని ఇంగ్లీషులోకి అనువదించి ఆయనకు వినిపించాడు. నెహ్రూ ముగ్ధుడై ఆయనను మెచ్చుకుని 500 రూపాయలు బహూకరించాడు.సుందరాచారి గురించి పలువురి అభిప్రాయాలు ఇలా ఉన్నాయి... శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ... మృదువైన పదములు, మధురమైన శైలి, మంచి కల్పన కలిగి వీరి కవిత్వము అనందము నాపాదించకలిగి ఉంది.కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... తెలుగు పలుకు, కవితాశక్తి, సౌకుమార్యము, ఈమూడు గుణములు మూటకట్టి వీరు పొత్తములను రచించు చున్నట్లున్నది. ఈ యుగములో వీరిదొక ప్రత్యేక వాఙ్మయముగా ఏర్పాటు కాబోవు చున్నట్లున్నది. వీరిశైలి సంస్కృత సమాసముల నుండియు, మారుమూల పదముల నుండియు విడివడి సరళమైనది.గడియారం వేంకటశేష శాస్త్రి ...ఈతని శైలి మిక్కిలి సరళమైనది. భాష సుగమనమైనది. ధార సహజమైనది. పోకడలు, ఎత్తుగడలు, అలంకారములు చమత్కారములు, మున్నగు ప్రసాధనము లన్నియు సుమచిత సన్నివేశములే భావ శ్రుతిలో మేళవించినవి.శ్రీరాయప్రోలు సుబ్బారావు... సుందరాచారి గారి సూక్తి ఎంత తేటగా సూటిగా వినబడుతుందో అంత స్ఫురితంగా సుదూరంగా ధ్వనిస్తుంది. ఇది ఈ కవి రచనలలోని అనన్య విశిష్టత.శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ...తేటగీతుల తెలుగు తీదీపిరుచుల యూట....కొంకుల కొసరుల కాటుపడక సారతరమిది సుందరాచారి కవిత.శంకరంబాడి సుందరాచారి గొప్ప కవి. పద్య కవిత్వం ఆయనకు ప్రీతిపాత్రమైన కవితా ప్రక్రియ. పద్యాలలోనూ తేటగీతి ఆయన ఎంతో ఇష్టపడ్డ ఛందస్సు. తేటగీతిలో ఎన్నో పద్యాలు వ్రాసాడు. "నా పేరు కూడా (శంకరంబాడి సుందరాచారి) తేటగీతిలో ఇమిడింది, అందుకనే నాకది బాగా ఇష్టం" అనేవాడు ఆయన. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతమైన తేటగీతులలోనే రాసిన మా తెలుగు తల్లికి.. ఆయన రచనలలో మణిపూస వంటిది. రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని రమ్యంగా వర్ణించిన నాలుగు పద్యాలు అవి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మా తెలుగు తల్లికి మల్లె పూదండ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించి గౌరవించింది.

**-రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# బొడ్ల సంచి - చెక్కుడు సంచి



అవ్వ నడుముకు అలంకరణ
సంపద దాచే ఖజానా
సింగిడి రంగులతో ఉండేది
అవ్వ బువ్వ చేతి దిక్కుండేది
మాలచ్చవ్వ చెక్కుడు సంచి
నేటితరం మరిచిన బొడ్ల సంచి
చెమటోడ్చి కష్టం చేసి
చీర కొంగుకు ముడివేసి
పైసా పైసా జమ చేసి
బొడ్లె సంచిల దాచిన ధనం
మా భవిష్యత్తు మూలధనం
నా ఎరుకల నాకదే గల్లగురిగి
చిల్లర ఖర్చుల అల్మరా
నశం పొగాకు జర్దా తంబాకు
వక్క సున్నం కాసు తమలపాకు
అన్ని దాచుకునే పేటిక
ఓరకు పెట్టుకునే వాటిక
కించిత్ కష్టం రాకుండా
అవసరాలు తీర్చిన కామధేను
దీలె పండుక్కు పటాకలు
దస్ర పండుక్కు బట్టలు
కానుకలు కొనిచ్చిన
తల్లి బంగారం
కరువు రానీయని భాండాగారం
మాలచ్చవ్వ చెక్కుడు సంచి
అందరు మెచ్చే బొడ్ల సంచి
గుమ్మి నిండిననాడు
బర్రె ఈనిన నాడు
పాలు అమ్మిన నాడు
బొడ్ల సంచి నిండుగ ఉన్ననాడు
ఏదో తెలవని సంతోషం
ఎక్కడ దొరకని ఆనందం
ఏకాణా దోవాణా మొదలు
పైసల కట్టలు చూసిన తరం
సుట్టాలను సాగదోలంగ
ఒక్క పైసిచ్చినా ఎంతో సంబురం
అవ్వచెయ్యి ముడతలయ్యింది
బొడ్ల సంచి మోటుగయ్యింది
ఆసరా కోసం ఎదురు చూస్తూ
గుడ్డి దీపం పెట్టడానికి
కంట్రోలు బియ్యం తేవడానికి
నానా తంటాలు పడుతుంటే
అవ్వ బొడ్ల సంచి యాదికచ్చింది.

**-బొల్లం బాలకృష్ణ**
**కరీంనగర్**
**9989735216**

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విరామంకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటలకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్టులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణిలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతి ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

- సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుగుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## ఏపీ ప్రభుత్వం సమాచారం దాచి పెడుతోంది..

- గోదావరి నదీ యాజమాన్య బోర్డులో కీలకచర్చలు



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు సమాచారం, వివరాలు దాచి పెడుతోందని తెలంగాణ నీటిపారుదల అధికారులు ఆరోపించారు. గోదావరి –బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుపై తెలంగాణ రాష్ట్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలపై గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ)లో కీలక సమావేశం జరిగింది. సోమవారం జీఆర్ఎంబీ చైర్మన్ ఏకే ప్రధాన్ అధ్యక్షతన హైదారబాద్‌లోని జలసౌధలో బోర్డు 17 వ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ నీటి పారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్, ఏపీ జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. జీఆర్ఎంబీకి కేంద్రం నుంచి లేఖ వచ్చి 5 నెలలవుతుందని, అయిన సమాచారం ఇవ్వలేదని తెలంగాణ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని మరోసారి తెలంగాణ అధికారులు అభ్యంతరం వ్యక్త చేశారు. ప్రాజెక్టు పూర్తి వివరాలు, దీనివల్ల తెలంగాణపై ప్రభావం లాంటి తదితర అంశాల వివరాలు ఏపీ సర్కార్ అందించాలని అధికారులు బోర్డును కోరారు. దీనిపై స్పందించిన ఏపీ అధికారులు బనకచర్ల ప్రాజెక్టుకు ఇంకా డీపీఆర్ తయారు చేయలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు రాష్ట్రాలను అనుమతి తీసుకోకుండానే బోర్డు సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలంగాణ అధికారులు ఆరోపించారు.

## జగన్ హెలికాప్టర్ వెనక్కి పంపిస్తాం

- పరిటాల సునీత హెచ్చరికలు



**అనంతపురం, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** జగన్ అనంతపురం పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. హెలికాప్టర్ దిగకుండా జగన్ వెనక్కి పంపే శక్తి ఉందంటూ వార్నింగ్ ఇచ్చారు పరిటాల సునీత. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఇటీవల హత్యకు గురైన వైసిపి పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు.. అనంతపురం జిల్లాకు వెళ్ళనున్నారు జగన్మోహన్ రెడ్డి. ఈ నెల 8వ తేదీన అంటే రేపు... పాపిరెడ్డి పల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తారు జగన్. అయితే.. జగన్మోహన్ రెడ్డి పర్యటనపై స్థానిక లీడర్, ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని రాకుండా ఆపే దమ్ము, ధైర్యం రెండు కూడా ఉన్నాయని ఆమె వార్నింగ్ ఇచ్చారు. ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి కూడా ఉందని హెచ్చరించారు. మా కార్యకర్తలు, నాయకులు కూడా అదే కోరుకుంటున్నారని ఆమె చెప్పారు. కానీ మాకు సీఎం చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదని వెల్లడించారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారని గుర్తు చేశారు పరిటాల సునీత. వాహనాలు తనిఖీలు చేసి... మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని చురకలంటించారు. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్మోహన్ రెడ్డి వస్తున్నాడని ఆగ్రహించారు. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటుంబానికి సహాయం చేయాలని ఆమె కౌంటర్ ఇచ్చారు. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నాడని నిప్పులు చెరిగారు పరిటాల సునీత. బీసీలు అంటే అంత ప్రేమ ఉంటే... రాప్తాడు నియోజకవర్గానికి ఇన్చార్జిగా బీసీ నాయకున్ని నియామకం చేయాలని హితువు పలికారు.

## మాజీ డిప్యూటీ సీఎం తమ్మునికి 14 రోజుల రిమాండ్



**కడప, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఏపీ మాజీ డిప్యూటీ సీఎం తమ్మునికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వైసీపీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాషా సోదరుడు అహ్మద్ భాషాకు కడప కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. 2022లో కడపలో ఓ భూమి వివాదంలో జరిగిన గొడవలో తన అనుచరులతో కలిసి అహ్మద్ భాషా దాడి చేసినట్టు ముస్తాక్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. ఆదివారం అహ్మద్ భాషాను పోలీసులు ముంబైలో అరెస్ట్ చేసి రాష్ట్రానికి తీసుకు వచ్చారు. కాగా ఈ కేసులో అహ్మద్‌ను 8 గంటలపాటు విచారించిన పోలీసులు.. అనంతరం కడప కోర్టులో ప్రవేశపెట్టగా.. 14 రోజుల రిమాండ్ విధించింది న్యాయస్థానం. అహ్మద్ భాషాను పోలీసులు కడప సెంట్రల్ జైలుకు తరలించారు. కాగా ఇన్నాళ్ళు కువైట్ లో తలదాచుకున్న అహ్మద్.. రంజాన్ పండగకి కడప వచ్చాడు. మరోసారి కువైట్ పారిపోతుండగా.. ముంబై ఇమ్మిగ్రేషన్ అధికారులకు చిక్కాడు. కాగా మరో మూడు కేసులు అహ్మద్ పై నమోదయినట్టు పోలీసులు వెల్లడించారు.

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

- మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి లోకేష్

**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే



అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివశిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేష్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# పులిబిడ్డ పులిబిడ్డే..

- షర్మిల సంచలన ట్వీట్



**విజయవాడ, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'YCPకి, ఆ పార్టీని మోసే సంస్థలకు ఇంకా పచ్చ కామెర్ల రోగం తగ్గినట్లు లేదు. కళ్ళకు కమ్మిన పసుపు బైర్లు తొలగినట్లు లేదు. ఇప్పటికీ అద్దంలో మొహం చూసుకున్నా చంద్రబాబు కనిపించడం చాలా బాధాకరం. ఏది చేసినా అర్థం, పరమార్థం టీడీపీ అనడం వారి వెర్రితనానికి నిదర్శనం. స్వయంశక్తితో ఎదుగుతుంటే, రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటుంటే, ప్రత్యామ్నాయ పార్టీగా ప్రజల్లో ముద్ర వేసుకుంటుంటే, చూసి ఓర్వలేక, అసత్యపు ఆరోపణలతో నిందలు వేయడం మీ చేతకానితనానికి నిదర్శనం. 11 సీట్లకే పరిమితం చేసి ప్రజలు చెప్పుతో కొట్టినట్లు తీర్పునిచ్చినా.. మీ నీచపు చేష్టలు మారలేదు. అసత్యాలు వల్లె వేయడం మానుకోలేదు. నిజాలు జీర్ణించుకోలేని మీరు.. ఇక ఈ జన్మకు మారరు అని రాష్ట్ర ప్రజలకు మరోసారి అర్థం అయ్యింది' అంటూ ఘాటుగా పేర్కొన్నారు. 'ఇంతకాలం ఎవరి సేవలో ఎవరు తరించారో అందరికీ తెలుసు. ఎవరికి ఎవరు దత్తపుత్రుడుగా ఉన్నారో తెలుసు. తండ్రి ఆశయాలకు తూట్లు పొడిచి, రాష్ట్ర ప్రయోజనాలను మోడీ కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టి.. స్వలాభమే పరమావధిగా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సొంత ఖజానాలు నింపుకున్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ అని తెచ్చి ప్రజల ఆస్తులు కాజేయాలని చూశారు. రుషికొండను కబ్జా చేయాలని చూశారు. మొత్తంగా మోడీ దోస్తులకు రాష్ట్రాన్ని దోచి పెట్టారు. కులమతాల మధ్య చిచ్చు పెట్టే ప్రతి అంశంలో మోడీకి మద్దతుగా నిలిచి 5 ఏళ్ల పాటు మోదానీ సేవలో తరించినట్లు ప్రజలకు సర్వం బోధపడింది' అని షర్మిల రెచ్చిపోయారు. 'ఎవరో ఒకరి సేవలో తరించాల్సిన ఖర్మ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిలా రెడ్డికి పట్టలేదు. పులి బిడ్డ పులిబిడ్డే. ఈ రాష్ట్రంలో BJP అంటే బాబు, జగన్, పవన్.. అన్ని పార్టీలు బీజేపీకి గులాంగిరి చేసేవే.. ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రతిపక్షంగా ఒంటరి పోరాటం చేస్తుంది. ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అసెంబ్లీకి పోవడానికి మీకు దమ్ములేకుంటే.. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాలను బయట ఉండి ఎత్తిచూపుతూ.. ప్రజా సమస్యల మీద గొంతెత్తి పోరాడుతున్నది ఈ రాష్ట్రంలో ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే. వక్ఫ్ బిల్లుకి మద్దతు పలికి ముస్లింలకు ఇఫ్తార్ విందులో బాబు విషం పెట్టారని చేసిన మా ఆరోపణలు వినపడకపోవడం మీరు చెవిటోళ్లు అనడానికి... పోలవరం ప్రాజెక్ట్ విషయంలో మా ఆవేదన కనపడకపోవడం మీరు గుడ్డోళ్ళు అనడానికి నిదర్శనం. మీకు ప్రజల శ్రేయస్సే ముఖ్యం అనుకుంటే అసెంబ్లీకి వెళ్ళి పోలవరం మీద ఎందుకు ప్రశ్నించలేదు? అసెంబ్లీ వేదికగా సూపర్ సిక్స్ మోసాలను ఎందుకు ఎండగట్టలేదు? మీ నీచపు కుయుక్తులతో, పాపపు సొమ్మును ఎరగా చూపి కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేయాలనే కుట్ర తప్పా ప్రజా సమస్యలపై మీకు ఏమాత్రం శ్రద్ధ లేదు. కాంగ్రెస్ ఎదగడం చూసి మీరు భయపడుతున్నారు అనేది పచ్చి నిజం' అని షర్మిల ఎక్స్‌లో పేర్కొన్నారు.

## ఎస్ఐ ఛాంబర్‌లో చెప్పుతో దాడి చేసిన మహిళ..

- షాకైన పోలీసులు

**అనకాపల్లి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** చట్టాన్ని కాపాడడానికే పోలీసులు ఉన్నది. మరి ఆ పోలీస్ ఎదుటే, పోలీస్ స్టేషన్‌లోనే దాడి జరిగితే.. అధికారంలో ఉన్నాం కదా అని ఏది పడితే అది చేస్తే.. అది అరాచకమే అవుతుంది. ఏపీలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు హద్దులు మీరి ప్రవర్తించి రచ్చకెక్కింది. పోలీస్ స్టేషన్‌లోనే ఎస్ఐ ఛాంబర్‌లో ఉన్న ఓ వ్యక్తిపై చెప్పుతో దాడి చేసింది. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విశాఖ పట్నంలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లికి చెందిన కొత్తూరు నరేంద్ర వైసీపీ నాయకుడు. ఆయన అక్కిరెడ్డిపాలెంలో ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో స్థానికంగా ఉన్న వారికి ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తానని పలువురు నిరుద్యోగుల నుంచి దాదాపు రూ.40 లక్షల వరకు వసూలు చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంపై గాజువాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు సైతం చేశారు. ఈ కేసులో భాగంగా కొత్తూరు నరేంద్రను పోలీసులు స్టేషన్‌కు పిలిపించారు. ఈ సమాచారం అందుకున్న టీడీపీ జిల్లా మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. నేరుగా ఎస్ఐ ఛాంబర్‌కు వెళ్లి అక్కడ కూర్చున్న నరేంద్రను చెప్పుతో కొట్టింది. ఈ హఠాత్ పరిణామంతో అటు ఎస్ఐ, ఇటు నరేంద్ర షాక్‌కు గురయ్యారు. వెంటనే ఎస్ఐ తేరుకోని అనంతలక్ష్మిని అడ్డుకున్నాడు. స్టేషన్‌లోనే పోలీసుల అదుపులో ఉన్న



వ్యక్తిపై దాడి చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మహిళా కానిస్టేబుళ్లు వచ్చి అనంతలక్ష్మిని బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న సీఐ పార్థసారధి టీడీపీ జిల్లా అధ్యక్షురాలు అనంతలక్ష్మిపై కేసు నమోదు చేశారు. అయితే అధికార పార్టీలో ఉన్న తనపై కేసు నమోదు చేస్తారా అంటూ అనంతలక్ష్మి సీఐపైనా చిందులు తొక్కారు. వెంటనే నిన్ను ఈ స్టేషన్ నుంచి ట్రాన్స్‌ఫర్ చేయిస్తానని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు స్టేషన్‌లో అనంతలక్ష్మి దాడి చేసిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరి టీడీపీ అధిష్టానం ఈ ఘటనపై ఎలా స్పందిస్తుందో చూడాలి.

# కాకాణి కేసులో ట్విస్ట్..

- మరో ముగ్గురికి నోటీసులు



**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో మరో ముగ్గురికి నోటీసులు జారీ చేశారు పోలీసులు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాల కృష్ణారెడ్డి, కాంట్రాక్టర్ ప్రభాకర్ రెడ్డి అలాగే చైతన్యలకు నోటీసులు జారీ చేశారు ఏపీ పోలీసులు. ఇవాళ నెల్లూరు రూరల్ డిఎస్పీ కార్యాలయం వద్ద విచారణకు హాజరు కావాలని... ఈ నోటీసుల్లో స్పష్టం చేశారు పోలీసులు. పొదలకూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన తెల్ల రాయి అక్రమ తవ్వకం, రవాణాకు సంబంధించి మరిన్ని వివరాల కోసం... ఈ ముగ్గురు వ్యక్తులను పోలీసులు విచారించబోతున్నారని సమాచారం అందుతుంది. అందుకే తాజాగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కేసులో ఈ ముగ్గురు వ్యక్తులకు పోలీసులు నోటీసులు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఇక అటు ఈ కేసులో.... మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి రోజురోజుకు ఉచ్చు బిగిస్తోంది. పోలీసులు నోటీసులు పలుమార్లు జారీ చేసినప్పటికీ... ఇప్పటి వరకు విచారణకు హాజరు కాలేదు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి. గత వారం రోజులుగా... కాకాణి గోవర్ధన్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్నారని సోషల్ మీడియాలో అలాగే మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కూడా వార్తలు వస్తున్నాయి. అటు గిరిజనులను బెదిరించారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై... ఇటీవల ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదు అయింది. ఈ కేసులో కూడా పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇంకా ఈ కేసు వివరాలు తెలియాల్సి ఉంది.

## వల్లభనేని వంశీకి బెయిల్..



**ఆత్కూర్, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** వైసీపీ మాజీ నేత వల్లభనేని వంశీకి భారీ ఊరట లభించింది. భూకబ్జా కేసులో గన్నవరం కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. గన్నవరంలోని ఆత్కూర్ పీఎస్‌లో 8 ఎకరాల భూమి కబ్జా చేశారని వంశీపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని గన్నవరం కోర్టులో వంశీ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు నేడు విచారించింది. ఈ కేసులో పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేస్తూ.. వంశీకి బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ పొందినంత మాత్రాన వంశీ బయటికి వచ్చే అవకాశాలు లేనట్టు సమాచారం. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ ప్రస్తుతం విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో కూడా బెయిల్ వస్తేనే ఆయన బయటికి వచ్చే అవకాశం ఉంది. ఒకవేళ ఈ కేసులో బెయిల్ మంజూరు కాకపోతే ఆయన బయటికి రానట్లేనని తెలుస్తోంది. అయితే వంశీ బయటికి వస్తారని ఆయన నివాసం వద్దకు భారీగా నాయకులు చేరుకుంటున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో దంచికొట్టిన వడగండ్ల వాన




**అమరావతి, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** ఏపీ, తెలంగాణ, రాష్ట్రాల్లో అల్పపీడన ప్రభావం మొదలైంది. ఏపీలోని పలు జిల్లాల్లో భారీ ఈదురు గాలులు, పిడుగులు, వడగండ్లతో కూడిన వానలు దంచికొట్టాయి. అల్లూరి జిల్లాలోని, మాడుగుల, మారేడుమిల్లి, ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం, కృష్ణా జిల్లాల్లోని విజయవాడ, కంచికర్ల, ఇబ్రహీంపట్నం, తూర్పు గోదావరిలోని గోకవరంలో వర్షాలు, ఈదురు గాలులు భీభత్సం సృష్టించాయి. మరోవైపు తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెంలోని అశ్వారావుపేట, ములుగు జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారంలో వడగండ్ల వానలు కురిసాయి. అయితే మరికొన్ని గంటలుపాటు ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షం కురవనున్నట్టు అమరావతి వాతావరణ కేంద్రం, విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. అత్యవసరం అయితే తప్ప బయటికి రావొద్దని, విద్యుత్ స్థంబాలకు దూరంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించింది.

## పోలీసుల విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

**అమరావతి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** ఊరబండి ప్రభాకర్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం న్యాయవాదిని వెంటపెట్టుకుని మరీ రూరల్ డీఎస్పీ కార్యాలయానికి వచ్చారు ప్రభాకర్ రెడ్డి. కాగా.. ఈ కేసులో మరో ముగ్గురికి పోలీసులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చిన్న అల్లుడు గోపాలకృష్ణారెడ్డి సహా ప్రభాకర్ రెడ్డి, చైతన్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. సోమవారం ఉదయం 11 గంటలకు నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న ప్రభాకర్ రెడ్డి.. న్యాయవాదితో కలిసి విచారణకు వచ్చారు. కాగా.. గత పదిరోజులకు పైగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరారీలో ఉన్నారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ పోస్టింగ్‌లు పెట్టి పోలీసులకు సవాళ్లు విసురుతూ మరోవైపు పోలీసుల కంట పడకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. మధ్యాహ్నం హైకోర్టులో కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్‌లపై విచారణ జరుగనుంది. దీంతో హైకోర్టులో ఏం జరుగుతుంది అనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఫిబ్రవరి 16న కాకాణిపై కేసు నమోదు అయ్యింది. క్వార్ట్జ్ అక్రమాల కేసులో ఇప్పటికే మాజీ మంత్రికి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ కాకాణి పరారీలో ఉన్నారు. కాగా.. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో ఆయన స్వగ్రామమైన తోడేరుకు అతి సమీపంలో వరదాయపాలెం గ్రామంలో అక్రమ మైనింగ్ జరిగింది. 30 ఏళ్లుగా రుసుం మైన్స్... మైనింగ్స్ నడుపుతుండగా.. కాకిణి వారిని బెదిరించి, భయపెట్టి పారిపోయేలా చేయడంతో పాటు రుసుం మైన్స్‌ను హస్తగతం చేసుకున్నారు. దాంతో పాటు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో కూడా పెద్ద ఎత్తున క్వార్ట్జ్ అక్రమ తవ్వకాలు సాగించారు. దాదాపు 61 వేల మెట్రిక్ టన్నులకు పైగా రూ.250 కోట్లకుపైగా విలువ చేసే క్వార్ట్జ్‌ను తవ్వేసి చైనా వంటి దేశాలకు ఎగుమతులు చేశారు. నెల్లూరు అక్రమ మైనింగ్‌పై ఫిబ్రవరి 16న కాకిణిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాల్సిందిగా పలుమార్లు నోటీసులు ఇచ్చారు. కానీ కాకాణి మాత్రం పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతూనే ఉన్నారు. ఈ క్రమంలో కాకాణి విషయంలో పోలీసులు సీరియస్‌గా ఉన్నారు. కాకాణి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో కాకాణి కదలికలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఇప్పటికే కాకాణికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. కనీసం నోటీసులను కూడా తీసుకోని పరిస్థితి. నెల్లూరులోని కాకాణి ఇంటికి నోటీసులు ఇచ్చేందుకు వెళ్లగా అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటికి నోటీసులకు అతికించారు. తర్వాత హైదరాబాద్‌కు వెళ్లగా.. అక్కడ కూడా మాజీ మంత్రి లేకపోవడంతో ఆయన బంధువులకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. అయితే మూడు సార్లు కూడా కాకాణి విచారణకు రాలేదు. ఈ కేసులో ఇప్పటి వరకు పది మంది నిందితులు ఉన్నారు. వారిలో ఇద్దరు మాత్రమే ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారు ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు. కాకాణితో పాటు మిగిలిన ఐదుగురు పరారీలో ఉన్నారు.

## రాష్ట్రంలో మంచి నీళ్లలా మద్యం..

- చంద్రబాబు, పవన్‌పై పేర్ని నాని ఫైర్



**తాడేపల్లి, ఏప్రిల్7(నినాదం న్యూస్):** రాష్ట్రంలో మంచి నీళ్లకు దిక్కులేదని, ఫోన్ చేస్తే మద్యం రెక్కలు కట్టుకుని వచ్చే పరిస్థితి ఉందని వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు కావడంలేదని ఆయన మండిపడ్డారు. కానీ రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. 'ఎమ్మెల్యేలకు డబ్బులివ్వండి.. బెల్ట్ షాపులు తీసుకోండి' అంటూ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాల అమలుపై అడుగుదామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ హైదరాబాద్ వెళ్లిపోతున్నారని విమర్శించారు. పథకాలు అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయండని పిలుపునిచ్చిన ఆయన కూడా ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం ఇస్తే ముగ్గురు అసలు రాష్ట్రంలో కనిపించడంలేదన్నారు. వైసీపీకి 11 సీట్లు ఇచ్చారని, జగన్‌కు ప్రతిపక్ష హోదా లేదని, బెంగళూరు వెళ్తున్నారంటూ ప్రచారం చేస్తున్న వారు.. సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ హైదరాబాద్ వెళ్లిపోతుంటే ఎందుకు ప్రశ్నించరని పేర్ని నాని ప్రశ్నించారు.

## ఏపీలో మహిళలకే బీపీ ఎక్కువ..

- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**అమరావతి, ఏప్రిల్7 (నినాదం న్యూస్):** ఏపీలో ప్రజలు బీపీతో బాధపడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సచివాలయంలో ఈ రోజు ఏపీలో వ్యాధులు, నివారణ, ముందస్తు చర్యలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డియోవాస్కులర్ డిసీజ్‌తో 18.22 శాతం మంది బాధపడుతున్నారని తెలిపారు. అదే విధంగా షుగర్ వ్యాధితో 12.15 మంది బాధపడుతున్నట్టు పేర్కొన్నారు. 10.12 శాతం మందవి సీడీపీవో వంటి బారిన పట్టారని తెలిపారు. హృదయ సంబంధిత వ్యాధి గ్రస్తులు కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. షుగర్ వ్యాధి గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఎక్కువగా ఉంది. ఏపీలో క్యాన్సర్ బారిన 6.8శాతం మంది పడ్డారు. వీరిలో ఎక్కువగా గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాల ప్రజల ఉన్నారు. ఏపీలో 1978 లక్షల మంది బీపీతో బాధపడుతున్నారని వెల్లడించారు. అదే విధంగా 11.13 లక్షల మంది మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు వ్యాధులు ఉన్నవారు 20.78 లక్షల మంది అని తెలిపారు. 8.37 లక్షల మంది పురుషులకు బీపీ ఉందన్నారు.. మహిళలో 11.40లక్షల మందికి ఉందన్నారు. రైస్ ఎక్కువగా తినే జిల్లాల్లో షుగర్ వ్యాధి వస్తుందన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఇది ఎక్కువగా ఉందన్నారు. బీపీ, షుగర్?రెండూ ఉన్నవారిలో మగవారే ఎక్కువమంది అని తెలిపారు.

# కట్టుకున్న వాడే కాలయముడై..

**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్):** కడదాకా తోడుంటానని ప్రమాణం చేసిన భర్తే కడతేర్చేందుకు ప్రయత్నించాడు. కడుపుతో ఉన్న భార్యను కంటికి రెప్పలా చూసుకోవాల్సింది పోయి.. అత్యంత క్రూరంగా హతమార్చేందుకు యత్నించాడు. కడుపుతో ఉన్న భార్యను నడిరోడ్డుపై సిమెంట్ ఇటుకతో విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రగాయాలపాలైన ఆమె ప్రస్తుతం ప్రాణాపాయస్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటన గచ్చిబౌలి ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హఫీజ్‌పేట ఆదిత్యనగర్‌లో ఉంటున్న మహ్మద్ బస్‌రత్(32) ఇంటీరియర్ పనులు చేస్తుంటాడు. 2023 జనవరిలో అజ్‌మేర్ దర్గాకు వెళ్లాడు. బస్సు ప్రయాణంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన షబానా పర్వీన్ (22)తో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారడంతో 2024 అక్టోబర్‌లో కోల్‌కతాకు వెళ్లి ఆమెను పెళ్లి చేసుకొని హఫీజ్‌పేటకు తీసుకొచ్చాడు. వేరు కాపురం పెడదామన్న పర్వీన్ ఒత్తిడితో బస్‌రత్ తల్లిదండ్రులను కాదని అదే బస్తీలో అద్దెకు ఉంటున్నాడు. అప్పటినుంచి భార్యభర్తల మధ్య విభేదాలు మొదలై తరచూ గొడవపడేవారు. ఇటీవల పర్వీన్ గర్భం దాల్చింది. రెండు నెలల గర్భంతో ఉన్న ఆమెకు వాంతులు అధికమవడంతో మార్చి 29న భర్త ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిట్ చేశాడు. ఆరోగ్యం కొంత మెరుగుపడటంతో ఏప్రిల్ 1న రాత్రి 10 గంటల సమయంలో భార్యను డిశ్చార్జి చేయించుకొని బయటకొచ్చాడు. ఈ క్రమంలో మళ్లీ ఇద్దరు గొడవపడ్డారు. రెచ్చిపోయిన బస్‌రత్ భార్యను ఆసుపత్రి ఎదురుగా రోడ్డుపై పడేసి ఇష్టానుసారంగా దాడి చేశాడు. పక్కనే సిమెంట్ ఇటుకలు తీసుకొని ఆమె తలపై పలుమార్లు బలంగా కొట్టాడు. ఆమె చనిపోయిందనుకుని పారిపోయాడు. పోలీసులు వచ్చి ఆమెను నిమ్స్‌కు తరలించారు. తలకు బలమైన గాయం కావడంతో కోమాలోకి వెళ్లిన ఆమె ఆరోగ్యపరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి 3న రిమాండ్‌కు తరలించారు.



## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**అల్వాల్, ఏప్రిల్ 7( నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల కు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్పల్లి లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూగత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల భాగంగా పొందుపరిచిన అంశం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్స్ సౌకర్యం చేస్తామని, దాదాపు రెండు సంవత్సరాలు కావోస్తున్న ఇంత వరకు ఉద్యమకారుల అంశం పై స్పందించకపోవడం, సూచనీయమని ఆయన అన్నారు. ఇంతవరకు ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్లోల సురేందర్ రెడ్డి, అధ్యక్షతన గ్రేటర్ హైదరాబాద్ పరిధి సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఏప్రిల్ 21 న జరగబోయే ప్లీనరీ సమావేశ సంబంధించిన పోస్టర్ రిలీజ్ సరిపోయిందని ఉద్యమకారులు మల్కాజ్గిరి నియోజకవర్గ ఫోరం అధ్యక్షులు పుట్నాల కృష్ణ ,ఆధ్వర్యంలో మల్కాజ్గిరి నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి ప్లీనరీ సమావేశానికి ఆహ్వానిస్తూ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం నిర్వహించామని ఉద్యమకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 134 డివిజన్ గౌరవ కార్పొరేటర్ శ్రీమతి విజయశాంతి, ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండస్వామి, అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్, ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దయానంద్ టఫ్ ప్రతినిధి భాస్కర్, శ్రీధర్‌లి1969 ఉద్యమకారుడు ఆడేపు శివ్ కుమార్ నేతఫోరం సభ్యులు సత్యనారాయణ, మంద శోభన్ బాబు, ముత్యాలు, బంగారు మల్లేష్ చారి, సుధీర్, సతీష్, వెంకటేష్, యాదవ్, సరిత, రమేష్ ఆంజనేయులు, గణేష్, శ్యాం కుమార్, శ్రీ పాల్, రమేష్ చారి హనుమాన్ చారి, జామ మహేందర్, చలిమల మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరహే కామ్రేడ్ జిటి గోపాలరావు



**మహేశ్వరం, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** డిఫెన్స్, ఏఐ డీఈఎఫ్ జాయింట్ సెక్రెటరీ కామ్రేడ్ జిటి గోపాల్ రావు అకస్మాత్తుగా మరణం కార్మిక వర్గానికి తీరని లోటు, వారి భౌతికయానికి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్మిక హక్కుల కోసం జీవితకాలం మహోన్నతమైన పోరాటం చేసినటువంటి గొప్ప నాయకుడు జీటి గోపాల్ రావు గారు ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు. ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు దేవేంద్ర గౌడ్ రాజు, యాదగిరి నరసింహ సాయి పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా జీవించడం మానవుని హక్కు...

**• సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాంరెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆరోగ్యంగా జీవించడం మానవుని హక్కు అని, ఆ హక్కుకు భంగం కల్గించకుండా ప్రతి ఒక్కరు ప్రవర్తించాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాంరెడ్డి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన ప్రజలు ఆరోగ్య సంరక్షణ ఎలాగో తెలియని నిస్సహాయ స్థితిలో ఉంటారని అలాంటి వారికి కనిపించే ఆశాజ్యోతులే ఆశావర్కర్లు అని అన్నారు. ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యం కోసం న్యూట్రిషన్ ఆహారం తీసుకుంటూ, వ్యాయామం, యోగ లాంటి అలవాట్లను కలిగి ఉంటే రోగాలు దరికిచేరవన్నారు. వేసవిలో పనిచేసే ఉపాధి హామీ పని కార్మికులకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు లు విరివిగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు మున్నూరు కాపు సంఘం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం

**• అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**జిన్నారం/పటాన్‌చెరు, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** పటాన్ చెరు మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. పటాన్ చెరు డివిజన్ కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో సోమవారం ఉదయం నూతన అధ్యక్షుడిగా నాయికోటి భోజయ్య ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులందరూ తమ తమ ప్రమాణ స్వీకారాలను పూర్తి చేశారు. నూతన కార్యవర్గంలో మున్నూరు కాపు కుల సభ్యులందరికీ సముచిత న్యాయం జరిగేలా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నాయికోటి భోజయ్య మాట్లాడుతూ... ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన విధంగా రెండు కొత్త హామీలకు శ్రీకారం చేపడుతున్నామని అన్నారు. మున్నూరు కాపు కుల సంఘ సభ్యులలో ఎవరైనా అకాల మృతి చెందితే, గతంలో 10 వేలకే పరిమితమైన దహన సంస్కారాల ఆర్థిక చేయూతను 21 వేలు అందించేలా నూతన కార్యవర్గం ఆమోదించిందని అన్నారు. సంఘ సభ్యులలో ఎవరైనా నిరుపేద ఆడబిడ్డ కల్యాణానికి పూస్తే మెట్టెలు ఇస్తామని అధ్యక్షుడు తెలిపారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీలన్నింటినీ విడతల వారీగా అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

**కొలువుదీరిన పాలకమండలి**

గౌరవ అధ్యక్షులుగా బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉప్పరి రమేష్ కుమార్, ముఖ్య సలహాదారుడిగా నర్ర బిక్షపతి, గౌరవ సలహాదారులుగా కాసాల శంకర్, బాయికాడి పెంటయ్య, కోశాధికారిగా గాదె మహేందర్, సహాయ కోశాధికారిగా మేకల శివకుమార్ ఉపాధ్యక్షులుగా నాయికోటి జీతయ్య, కాసాల యాదయ్య, నర్ర రామారావు, మైలారం అశోక్, గాదే సుధాకర్, యంజాల మల్లేష్ కార్యదర్శులుగా కొడకంచి భార్గవ్, మేకల జగదీష్, సంయుక్త కార్యదర్శులుగా గాదె శ్రీనివాస్, సంజీవ్, నాయికోటి సత్యం, నర్రా సత్యనారాయణ, ఉప్పరి అభిషేక్ కుమార్, ప్రచార కార్యదర్శులుగా యంజాల రాజేష్, మున్నూరు విక్రం, మల్లం పవన్, నాయికోటి శ్రీకాంత్ లతోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

**అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మున్నూరు కాపు సంఘం కొత్త పాలక మండలిని అభినందించారు. సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నూతన కార్యవర్గానికి తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్, నివర్తిదేవ్, ఎట్టయ్య, టప్పా కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొల్కూరి నరసింహారెడ్డి, ఉప్పరి నర్సింలు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**• చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేందర్**



**ములుగు ప్రతినిధి, (నినాదం):** చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ హెల్త్ డే సందర్భంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ దురలవాట్లకు దూరంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. పొగాకు, గుట్కా, సిగరెట్లు తీసుకోవడం వలన అనారోగ్యానికి గురవుతామనే విషయాన్నిప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సరదాగా అలవాటయ్యే చెడు అలవాట్లు బానిసలుగా మారుస్తాయని ఆయన తెలిపారు. చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ , పీహెచ్‌సీ ఫార్మాసిస్ట్ టీ. రాజమణి, ఏ మునెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వక్ఫ్‌బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలి

**• వక్ఫ్‌బోర్డ్ అమెన్మెంట్ చట్టాన్ని ఉపసంహరించుకోపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తాం**



**కోదాడ,ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వక్ఫ్ బోర్డ్ అమెన్మెంట్ యాక్ట్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ ఆధ్వర్యంలో దుర్గాపురం క్రాస్ రోడ్ వద్ద శాంతియుతంగా నిరసన చేపట్టారు.అనంతరం పలువురు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న లౌకికవాద వ్యతిరేక చర్యలు అన్నింటిని లౌకికవాదులు ఖండించాలన్నారు. ప్రభుత్వం బిల్లును ఉపసంహరించుకోకపోతే యావత్ భారతదేశం ముస్లిం సోదరులు అన్ని ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ సాబ్, మౌలానా,షాబుద్దీన్ మదర్, బాజన్, ఖలీద్, రషీద్, శమీ, ఇమ్రాన్,బషీర్,ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనాదక్షుడు వాజ్‌పేయి

**• మంత్రి చంద్రశేఖర్**

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** సుపరిపాలనను పరిచయం చేసిన పరిపాలనాదక్షుడు, శత్రువుల చేత కూడా శభాష్ అనిపించుకున్న అజాత శత్రువు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి అని మంత్రి చంద్రశేఖర్ కీర్తించారు. సోమవారం గచ్చిబౌలి డివిజన్, నానక్ రామ్ గూడ గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ, బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్త 14 వ తారీకు లోపు వారి ఇంటిపై బీజేపీ జెండా ఆవిష్కరించాలని సూచించారు. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించి, కాషాయ జెండా ఎగరవేయాలన్నారు. అతి తక్కువ సమయంలో తీవ్ర వ్యతిరేకత మూట గట్టుకున్న చరిత్ర ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఇలాంటి సమయంలో మన బూత్ స్థాయి నాయకులు బూత్ లోని ప్రతి ఒక్కరికి వైఫల్యాలను ఎత్తిచూపుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, గరిబ్ కళ్యాణ్, కిసాన్ సమ్మాన్ నిధి, ముద్ర యోజన, అటల్ పెన్షన్ యోజన, అగ్నిపథ్, ఇలా ఎన్నో పథకాలు ఉన్నాయని వాటిని ప్రజలకు వివరించి, అవగాహన కల్పించి అందరూ వినియోగించుకునేలా చూడాలని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ విజయ పథంలో నడుస్తుందన్నా కేవలం బూత్ స్థాయి కార్యకర్తల వలన మాత్రమే అని, ప్రతి కార్యకర్త ఒక యోధుడని కొనియాడారు. ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ కోసం సిద్ధంగా ఉన్నారని, మనం కూడా ఇప్పటి నుండే ప్రజలతో మమేకమై, వారికి అందుబాటులో ఉంటూ, కష్టనష్టాలను తెలుసుకుంటూ, అవసరమైన ప్రతి చోట సహాయసహకారాలను అందిస్తూ సంసిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివాసింగ్, కో కన్వీనర్ మణిభూషణ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, సీనియర్ నాయకులు మీన్ లాల్ సింగ్, స్వామి గౌడ్, నరేందర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, తిరుపతి, రాజు, శ్రీను, యాదగిరి, గోవింద్, శ్రీకాంత్ రెడ్డి, బబ్లూ సింగ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో మాదిగ సంక్షేమ భవన నిర్మాణ కమిటీ ఎన్నిక



**జవహర్‌నగర్, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో ఆదివారం జవహర్ నగర్ నూతన మాదిగసంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ అధ్యక్షులు బైరపాక జేసుదాసు చక్రవర్తి ఉపాధ్యక్షులు పులిపాకతిరుపతి ప్రధాన కార్యదర్శి మొగిలిపాక పరశురాం జాయింట్ సెక్రెటరీ కొయ్యడ వెంకటేష్, ఆర్గనైజర్ మహంకాళిబిక్షపతి, కలకొల్లరమేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఇలాకాంతూ, చింత పరమేష్ పోటీలో గెలుపొందిన సందర్భంగా మాదిగ సంక్షేమ భవన కమిటీ అధ్యక్షులు చక్రవర్తి దాసు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాదిగ రక్త బంధువుల సంక్షేమం కోసం మాదిగ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ మాదిగ సంక్షేమ భవనాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ కమిటీ అందరితో చర్చించి నియమ నిబంధన ప్రకారం మాదిగ సంక్షేమ అభివృద్ధికి పాటుపడుతూ అందరి సహకారం అందించాలని కోరుతూ, అందరి నిర్ణయం మేరకు వెంపటి భాస్కర్ ను గౌరవ అధ్యక్షునిగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సలహాదారులు ఐలన్న, బూడిద వెంకటేష్, ఆనందాస్ ప్రకాష్, యాకస్వామి ,కృష్ణ, గండి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలి...

**• కలెక్టర్ రాహుల్ శర్మ**





**మహదేవ్‌పూర్, ఏప్రిల్ 7(నినాదంన్యూస్):** నిర్మాణంలో ఉన్న పుష్కర పనులన్నీ మే 4లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో ఆయన పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగు దొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈ.ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో కాళేశ్వరంలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కొన్నిచోట్ల శాశ్వత ప్రాతిపదికన పనుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మరుగు దొడ్లు, మంచి నీరు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, బట్టలు మార్చుకునే గదులు, చలువ పందిళ్ళ ఏర్పాటు చేయాలని మే 4 వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవస్థానం ఈఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం సరఫరాతో పేదల కళ్ళల్లో ఆనందం

**పేదవారి కడుపునింపేలా కాంగ్రెస్ పాలన..**

**సామాన్యుడి ఇంట్లో రేషన్ బియ్యం తో భోజనం చేసిన ప్రణవ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజల నుంచి ఊహించని స్పందన కనబడుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున హుజురాబాద్ పట్టణ పరిధిలోని 13వ వార్డు ఇందిరానగర్ లోని రేషన్ కార్డు లబ్ధిదారుడు పోతుల శ్రీవాణి-శ్రీనివాస్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి ప్రణవ్ వెళ్ళారు.ప్రణవ్ రాకతో ఆ కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఇన్నేళ్లుగా తమ ఇంటికి ఎ రాజకీయ నాయకుడు రాలేదని స్వయంగా ప్రణవ్ మా ఇంటికి రావడం ద్వారా నిజమైన పండుగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు.రేషన్ కార్డులో వచ్చిన సన్న బియ్యాన్ని లబ్దిదారులు వంట చేసి ప్రణవ్ కు వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని,ప్రభుత్వం ఇచ్చే సన్నబియ్యతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని,ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని అన్నారు.గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్దిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని,ఇప్పుడు రేషన్ షాపులో సన్నబియ్యం కోసం పోటీ పడుతున్నారని,పథకం ప్రవేశపెట్టిన వారం రోజులలోపే 95% మంది సన్నబియ్యం తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఉచిత సన్నబియ్యం కొనసాగుతుందని,దేశ చరిత్రలో నిలిచిపోయే పథకమని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ఆదుకుంటూ సంక్షేమ పథకాలైన సన్నబియ్యం,గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,500 కే సిలెండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డు లబ్ధిదారులకు నెలకు 2500 వరకు ఆదా జరుగుతుందని అన్నారు. ఇలాంటి మంచి పథకాలు కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత తెలిపారు.

**మేము తినే అన్నమే సారు తిన్నారు... లబ్ధిదారులు శ్రీవాణి**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యాన్ని పేదలకు పంచడం ఆనందంగా ఉందని లబ్దిదారురాలు శ్రీవాణి అన్నారు.ఆహ్వానం మేరకు ప్రణవ్ మా ఇంటికి రావడం సంతోషాన్ని కలిగించిందని,మేము తినే అన్నమే ప్రణవ్‌కు స్వయంగా వడ్డించామని అన్నారు. గతంలో రేషన్ షాపులో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉందని ఇప్పుడు రేవంత్ సర్కార్‌లో సన్నబియ్యంతో కడుపు నింపుతున్నారని అన్నారు.

# ఘనంగా జీవి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పోలాడి రామారావు**



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, సుడా మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది జీ వీ రామకృష్ణా రావు జన్మదినం సందర్భంగా మానకొండూర్ మండల కేంద్రంలోని జీవీ నివాస గృహంలో సోమవారం రైతు ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకుల తో కలిసి జీవి రామకృష్ణారావుకు పూల బొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సౌమ్యుడు గా వివాద రహితుడిగా జిల్లా వ్యాప్తంగా పేరున్న జీ వీ . సామాన్యులకు అందుబాటులో ఉంటూ అన్ని వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించే రామకృష్ణా రావు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపు కోవాలని ఆశిస్తూ ,రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత పదవులను అలంకరించాలని జిల్లా వ్యాప్తంగా జీవి అభిమానులమైన మేము హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు పోలాడి రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు తో పాటు పోల్సాని దేవేందర్ రావు, రెడ్డి సంపత్ రెడ్డి, జనగామ దేవేందర్ రావు, గంగుల రవి, గడ్డి రాజు, అకునూరి రమేష్, పోల్సాని రాం కిషన్ రావు మానకొండూర్ నియోజక వర్గ వ్యాప్తంగా నాయకులు జీవి అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని స్వీట్లు మిఠాయిలు పంచుకొని జీవి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

# గుండు మైసమ్మ తల్లి గుడి శంకుస్థాపన



**హుజూర్ నగర్ ( గరిడేపల్లి ) 07(నినాదం న్యూస్):** కోరికలు తీర్చే కుల దైవం తాతల కాలం నాటి ఇలవేల్పు పెద్ద గుండు మైసమ్మ తల్లి గుడికి శంకుస్థాపన చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో పెద్ద గుండు వారికి చెందిన మైసమ్మ తల్లి గుడి పున ర్నిర్మాణానికి పురోహితులు రాయపోలు బాబులు శంకుస్థాపన చేయడం జరిగింది.గ్రామంలో పెద్ద గుండు వారు 80 కుటుంబాలు చందాలు వేసుకొని పది లక్షల రూపాయలతో నూతన గుడి నిర్మిస్తున్నామన్నారు.ఈ శంకుస్థాపన లో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజి గౌడ్, మాజీ సర్పంచ్ గురవమ్మ గురవయ్య యూత్ కాంగ్రెస్ నాయకుడు గుండు నరేష్, సైదులు,గుండు వారి కుటుంబాలు పాల్గొన్నారు.

# అహంకారంతోనే అంబేద్కర్ పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** చిగురుమామిడి:కేంద్రంలో అధికారంలో ఉన్నా మన్న అహంకారంతోనే రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై,వారు రాసిన భారత రాజ్యాంగం పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్,పార్టీ మండల ఇంచార్జి గడ్డం విలాస్ రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిన్న ముల్కనూర్, రామంచ, ముదిమాణిక్యం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు,జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రలను పెద్ద ఎత్తున నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పై బీజేపీ అగ్రనేత అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని అన్నారు.భారత రాజ్యాంగం ఏర్పడి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యసభలో ప్రసంగించిన అమిత్ షా. దేశంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్,అంబేద్కర్ అం టూ మాట్లాడటం ఫ్యాషన్ అయిపో యిందని అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసారని గుర్తు చేసారు. దీనికి నిరసనగానే కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని, మహాత్మా గాంధీ సిద్ధాంతాలను గౌరవించుకునే కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు యాదవ్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వంగర మల్లేశం,ఓరుగంటి భారతీయ దేవి,గజ్జెల రాములు,ముప్పిడి దేవేందర్ రెడ్డి,వెన్న రాజు, కొడముంజ మహేందర్,సాంబారి బాబు,అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్క భాస్కర్, నాగుల, సతీష్, మార్క రాజు,గ్రామ శాఖల అధ్యక్షులు పూదరి వేణుగోపాల్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి, కుదుబుద్దిన్, పీచు మల్లారెడ్డి, ఎనగందుల లక్ష్మణ్, మురారి రెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్య క్షుడు అందేమేకల పరశురాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు గోపాల్, అందే సురేష్,గట్టు ప్రశాంత్,బోయిని వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

**వరంగల్ కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి**




**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖూనీ చేసే విధంగా కుట్రలు చేస్తుందని వరంగల్ కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి అన్నారు. ఏఐసీసీ టీపీసీసీ అధ్యక్షుల పిలుపుమేరకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ ప్రణవ్ ఆదేశానుసారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిధిలోని 17. 18. 19 .20 వార్డులలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేస్తూ రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రజలకు వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి కరీంనగర్ కార్పొరేటర్ అశోక్ రావు పిసిసి మెం బర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖూనీ చేసే విధంగా కుట్రలు పన్నుతుందని రాజ్యాంగాన్ని అభాసుపాలు చేసే బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొట్టి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా మీరంతా సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ దేవస్థాన చైర్మన్ దేశిని కోటి మాజీ కౌన్సిలర్స్ పొనగంటి మల్లయ్య బొంగుని వీరయ్య గౌడ్ దేశిని సదానందం దిడ్డి రాము రావికంటి రాజు శ్రీహరి పిట్టల రమేష్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ వార్డు అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర అనుబంధ సంఘాలు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయండి

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన దళిత బంధు లబ్ధిదారులు**



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) :** హుజరాబాద్ నియోజకవర్గం లోని దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు క్యారెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్య మంత్రి కేసీఆర్ దళితుల అభ్యున్నతి కొరకు దళిత బంధు పథకాన్ని హుజురాబాద్ నియోజకవర్గం కేంద్రంగా ప్రవేశపెట్టారని దళితుల అభివృద్ధి కొరకు ప్రతి కుటుంబానికి 10 లక్షలు కేటాయించగా అర్హులైన లబ్ధిదారులకు రెండు దఫాలుగా నిధులు మంజూరు చేశారు. కొంతమందికి మొదటి విడతలో ఐదు లక్షల రూపాయలు రాగా మరికొంతమందికి రెండో విడుదల 5 లక్షలు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దళితులకు న్యాయం చేస్తామని దళిత బంధు నిధులు విడుదల చేస్తామని చెబుతూ వచ్చి ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదని ప్రభుత్వం దళితులపై చిత్తశుద్ధితో లేనిదని కలెక్టర్ స్పందించి దళితులకు రావలసిన రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో నియోజకవర్గము నుండి సుమారు 100 మంది దళితులు వెళ్లి తమ ఆవేదనను కలెక్టర్కు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పదని దళితులకు న్యాయం చేస్తుందని ఇన్ని రోజులుగా ఎదురు చూశామని కానీ కాలయాపన తప్ప నిధుల విడుదల విషయంలో కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళితులకు రావలసిన రెండో విడత నిధులు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి హుజురాబాద్ ఇన్చార్జ్ కొలుగూరి సురేష్ కొలుగూరి నరేష్ ఆకినపల్లి ఆకాష్ ఇనుగాల బిక్షపతి రామంచ శ్రీకాంత్ కుమార్ కృపాకర్ సౌజన్య ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస రుణాలు మంజూరు చేయాలి



**నేరేడుచర్ల ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడు తున్న రాజీవ్ యువ వికాసం రుణాల మంజూరు పట్ల ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నా రని టిడిపి మండల పార్టీ అధ్య క్షుడు ఇంజ మూరి వెంకట య్య, రజక సంఘం నియో జకవర్గ అధ్యక్షుడు కొమ రాజు లక్ష్మయ్య పేర్కొన్నారు. ఎన్నో ఆశలతో ఎదురు చేస్తున్నారని, ఇట్టి రుణాలను బ్యాంకులతో ముడిపడి ఉన్నాయని ఉన్నారు.మంజూరైన లబ్దిదారుల పట్ల పలురకాల నిబంధనలు చూపుతూ అవి వారికి అందక నిరాశకు గురిచేసే అవకాశం ఉందన్నారు.ఎటువంటి షరతులు లేకుండా లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ ఆంక్షలు ఎత్తివేయాలి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** భారత రాష్ట్ర సమితి అడ్డుకునేలా ఉన్న సిటి పోలీస్ ఆక్ట్ 30 వెంటనే వెనక్కి తీసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అయిన సందర్భంగా హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండలం లో నిర్వహించబోతున్న రజితోత్సవ మహాసభను అడ్డుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిలో భాగంగానే వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ప్రాంతాల్లో ఏప్రిల్ 6 నుండి మే 5 వరకు నెలరోజులపాటు ఎలాంటి సభలు సమావేశాలు జరపకుండా మైకులు పెట్టకుండా సిటీ పోలీస్ యాక్ట్ - 30 అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయించాడు.

ప్రజల ఆకాంక్షలను గౌరవించకుండా, ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే చిల్లర పనులు మానుకొని, సిటీ పోలీస్ యాక్ట్ - 30 నీ వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

# అపర భద్రాద్రిలో ఘనంగా శ్రీరాముడి పట్టాభిషేకం

**పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) :** అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం లో సోమవారం శ్రీరాముని పట్టాభిషేకం మహోత్సవాన్ని ఆలయ పూజారులు శేషం రామాచార్యులు వంశీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో పేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పట్టాభిషేక మహోత్సవం సందర్భంగా రాములవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇల్లందకుంట దేవాలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణ కుంభంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించి గర్భగుడిలోని రాములవారిని దర్శించుకుని పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కందుల సుధాకర్ బండి సంజయ్‌ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇల్లంతకుంట లోని సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని రాములోరి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీరాముని పట్టాభిషేకం చూడడం సంతోషాన్ని కలిగిస్తుందని భద్రాచలం తరువాత అంత పేరు పొందిన ఇల్లంతకుంట దేవాలయాన్ని అభివృద్ధి చేసే విషయంలో బిజెపి ముందంజలో ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీసులతో యువకుడి వాగ్వాదం

**స్టేషన్‌లోనే పోలీసులపై దాడికి యత్నం..?**

**యాక్సిడెంట్ కేసులో విచారణకు పిలిచిన పోలీసులు....**

**యువకుడు పై కేసు నమోదు..?**



**జమ్మికుంట, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్) :** జమ్మికుంటలో ఆదివారం ఒక యువకుడు పోలీస్ స్టేషన్ లోనే పోలీసులపై దాడికి ప్రయత్నం చేయగా అతనిపై కేసు నమోదు చేసినట్లు విశ్వసనీయ సమాచారం..? నినాదంకు అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి సుమారు ఏడు గంటల ప్రాంతంలో జమ్మికుంట ఫ్లై ఓవర్ పైన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒక వ్యక్తిని మరో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పట్టణానికి చెందిన ఒక యువకుడు ఢీ కొట్టి వెళ్లగా అక్కడే ఉన్న ఎవరో గుర్తుతెలియని వ్యక్తి 100కు కాల్ చేసి తెలిపినట్లు సమాచారం. అనంతరం సిఐ ఆదేశాల మేరకు ఘటన స్థలానికి స్థానిక పోలీసులు వెళ్లి విచారణ చేపట్టగా బండి ఢీ కొట్టిన వ్యక్తి వివరాలు తెలుసుకొని అతని ఇంటికి వెళ్లి విచారణ చేయగా ఆ యువకుడు ఇంటి వద్ద లేకపోవడంతో అతను వచ్చిన తర్వాత తన వాహనాన్ని తీసుకొని పోలీస్ స్టేషన్కు రమ్మని యువకుడి తండ్రికి సమాచారం అందించి తిరిగి పోలీసులు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న సదరు యువకుడు మద్యం మత్తులో తన వాహనాన్ని డైరెక్ట్ గా పోలీస్ స్టేషన్ లోపలికి తీసుకొని వచ్చి ఎవడురా నా ఇంటికి వచ్చింది నన్ను పోలీస్ స్టేషన్కు రమ్మని చెప్పింది ఎవడురా అంటూ దురుసుగా మాట్లాడుతూ పోలీసులపై దౌర్జన్యానికి ప్రయత్నం చేయగా పోలీసులు అతనిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సమాచారం.?

**సంఘటనపై హుజురాబాద్ ఏసిపి సీరియస్...?**

ఈ విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఆ యువకుడి పై సీరియస్ అయినట్లు సమాచారం.? విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో ప్రవర్తించిన తీరు బాగాలేదని మద్యం మత్తులో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని చట్టం ఎవరికి చుట్టం కాదని ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం.?

**ఫ్రెండ్లీ పోలీసింగ్ తోనే ఇలాంటి సమస్యలా...?**

నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిన పోలీసులు ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో పోలీసుల చేతులు కట్టి వేసిందని దీనితో ఇలాంటి వారు రెచ్చిపోయి రోడ్ల పైన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పోలీసులంటే భయం లేకుండా పోతుందని స్థానికంగా చర్చ జరుగుతుంది. పోలీసులకు సంపూర్ణ స్వేచ్ఛ కలిగిస్తే ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని పోలీసులంటే భయం లేకుండా వ్యవహరిస్తున్న వారిపై కఠిన శిక్షలు అమలు చేస్తేనేఇలాంటివారిలోమార్పువస్తుందనిస్థానికులుమేధావులు చర్చించుకుంటున్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ నిరసన సభ

- **అఖిల భారత అధ్యక్షుడు మౌలాన ఖాలీద్ సైఫుల్లా రహ్మానీ, బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీనీ ఆహ్వానిస్తున్నాం**
- **మున్సిపల్ ఎన్నికల్లో బల్దియాపై ఎంఐఎం జెండా ఎగురవేస్తాం**
- **ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**కరీంనగర్, ఏప్రిల్ 7(నినాదం ):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఏకపక్షంగా పార్లమెంట్లో సంఖ్యాబలం లేకున్నా, వివిధ తాయిలాలతో ఎన్డీఏ కూటమికి మద్దతు ఇచ్చే పార్టీలతో జతకట్టి వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదించి, దేశ ముస్లింల గుండెల్లో గుణపాలు దించారని, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా కరీంనగర్ నగరంలో త్వరలో 50వేల మందితో అంబేద్కర్ స్టేడియం వేదికగా, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భారీ నిరసన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రకటించారు. సోమవారం నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఏర్పాటు, చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలో ఉమ్మడి జిల్లా ముస్లింలను ఏకంచేసి అంబేద్కర్ స్టేడియంలో వేలాది మందితో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నిరసన గలాన్ని వినిపించేందుకు సభను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత ముస్లిం పర్సనల్ లాబోర్డు అధ్యక్షుడు మౌలానా ఖాలిద్ సైఫుల్ల రహమానీ, ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీని, ఎంఐఎం పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీని, మిగతా ప్రజాస్వామ్య వాదులను ఏకం చేసి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతునిచ్చిన మూడు ఎన్డీయే కూటమి నుంచి చాలామంది నాయకులు రాజీనామాలు చేసి, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నినదిస్తున్నారని వివరించారు. తమకు దేశంలోని న్యాయస్థానాల మీద, రాజ్యాంగం మీద నమ్మకం ఉందని, సుప్రీంకోర్టులో ఎంఐఎం పార్టీ తరపున తమ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ పిటిషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తీర్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బల్దియాపై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. గడచిన ఆరు సంవత్సరాల కాలంలో తాను నగర ఎంఐఎం అధ్యక్షుడైనప్పటి నుంచి నేటి వరకు ఆరు కమిటీల నుంచి 36 కమిటీలకు పార్టీని విస్తరించి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రతి కార్యకర్త నగరంలోని 36 డివిజన్లలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఎంఐఎం పార్టీ కార్యకర్త పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కంకన బద్ధులై కృషి చేస్తూ పార్టీ బలోపేతం కోసం విస్తరణ కోసం శ్రమించాలన్నారు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ తరపున షీర్ ఖుర్మా పాయసాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు అబ్బాస్ సమీ, బర్కత్ అలీ, హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఖమరుద్దీన్, ఆతిన, ఇబ్రహీం, అలిబాబా, అజర్, మాజిద్ హుస్సేన్, షాకిర్ నఫ్రి, ఎంఐఎం వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కోదాడ/అనంతగిరి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలబడుతోందని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల అనంతగిరి మండల వ్యాప్తంగా షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి 62 చెక్కులను తహసిల్దార్ హిమబిందు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేసినట్లుగా తెలిపారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల కు అండగా నిలబడి ఉంటుందని,అన్నారు. ఈ కార్యక్రమంలో... నాయకులు చుండూరు వెంకటేశ్వరరావు, బాబు నాయక్, డేగ కొండయ్య, రామా, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మట్టపల్లి రామ్ కోటయ్య, కనగాల వీరయ్య, గాదె వెంకన్న, మర్రి సంతోష్, ఉయ్యాల వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటలు పెంచుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి

**కార్మికుల అభినందన సభలో సింగరేణి సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ వెల్లడి**





మణుగూరు ఏప్రిల్ 7( నినాదం న్యూస్) : సింగరేణి కాలరీస్ సంస్థలో పని గంటలు పెంచుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని. అంకితభావంతో సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు కార్మికులు కృషి చేయాలని సింగరేణి సంస్థ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ స్పష్టం చేశారు. సోమవారం మణుగూరు సింగరేణి కాలరీస్‌లో పర్యటించిన ఎండి అధిక ఉత్పత్తి సాధించి లక్ష్యాలను అధిగమించిన కార్మికుల అభినందన సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు. మణుగూరు ఏరియా పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి కాలరీస్ టు, పీకే ఓ సి ఫోర్ కె పి యు జి మైన్ ఎంఎస్వీవో సి లను సందర్శించి అభినందించారు. ముందుగా పీకే ఓసి టు ఉపరితల గనిని సందర్శించి నూతన సైట్ ఆఫీసును ప్రారంభించడం జరిగింది. అనంతరం పీకే ఓ సీటులో సైట్ ఆఫీస్ ప్రాంగణంలో మొక్కలను నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఆయన అన్నారు. అలాగే కేపియుజి మైనస్ సందర్శించి రిస్కు స్టేషన్ను ఎండి ప్రారంభించారు. అనంతరం పీకే ఓ సి ఫోర్ ను గనిని సందర్శించి ఫ్రీ వైట్ ట్రక్ లోడింగ్ సిస్టంను ఎండి ప్రారంభించారు. అనంతరం పీకే ఓ సిటీలో ఏర్పాటు చేసిన కార్మికుల అభినందన సభలో ఎండి బలరాం నాయక్ ప్రసంగిస్తూ. 2024 25 వార్షిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో మరియు ఉత్పాదకత రవాణాలో 69 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని సాధించడం జరిగింది. ప్రస్తుతం ప్రైవేటు సంస్థలు మరియు కోల్ ఇండియా నుండి మనకు గట్టి పోటీ ఎదురవుతుంది అని అన్నారు. ఆ పోటీని ఎదుర్కొనేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బొగ్గు బ్లాక్ లను పొందెందుకు కృషి చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఉత్పత్తి సంవత్సరంలో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ తో పాటు కొత్తగూడెం వీకే గని ఇల్లందు రొంపేడు ఓసి బెల్లంపల్లి ఏరియాలో గోలేటి ఓసిని ప్రారంభించుకొని అధిక ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన అన్నారు. ఉత్పత్తికే 245.5 మెగావాట్లు ప్లాంట్లను సింగరేణి మొత్తం మీద ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. దీనికోసం కనీసం 1000 మెగావాట్లకు విద్యుత్ ఉత్పత్తి చేర్చాలని ఆలోచిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే రాజస్థాన్ రాష్ట్రంలో థర్మల్ మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా వివిధ రంగాల్లో వ్యాపార విస్తరణ దిశగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2025 26 సంవత్సరానికి 72 మిలియన్ టన్నుల నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని సాధించాలంటే ప్రతి ఒక్కరూ తమ విధి నిర్వహణలో రోజుకు ఎనిమిది గంటలు సంపూర్ణంగా పనిచేయడంతో పాటు, ఉపరితల గనుల్లో కోట్లాది రూపాయలతో కొనుగోలు చేసిన భారీ యంత్రాల వినియోగాన్ని రోజుకు కనీసం 22 గంటలు పెంచాల్సిన ఆవశ్యకత ఉందని అని పేర్కొన్నారు. కోల్ ఇండియా లాంటి సంస్థలలో వెయ్యి రూపాయలకే ఒక టన్ను అమ్మకం ధర ఉండగా అదే మన సింగరేణిలో అదే బొగ్గు అమ్మకము ధర 4000 రూపాయలు ఉందని అందువలన మన బొగ్గును కొనుటకు వినియోదారులు అంతగా ఆసక్తి చూపడం లేదని ఆయన అన్నారు. అలాగే అన్ని రాష్ట్రాల నుండి రైలు మార్గాలు విస్తరించినందున వినియోగదారులకు తక్కువ జరిగే బొగ్గు దొరుకుతున్నందువలన కూడా మన అమ్మకంపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. అలాగే 2026 సంవత్సరంలో ఎన్ సి డబ్ల్యు ఏ ఉద్యోగులకు 12వ వేజ్ బోర్డు ద్వారా వేతనాలు పెరిగే అవకాశం ఉన్నది అని దాని వలన సంస్థ మీద 1500 కోట్ల రూపాయలు భారం పడనున్నదని ఆయన పేర్కొన్నారు. షిఫ్ట్ సమయంలో మార్పుట వలన ఉద్యోగులకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. దీన్ని మణుగూరు నుంచి ప్రారంభించాలని ఎండి స్పష్టం చేశారు. ఈ చర్యకు అందరు ఉద్యోగులు యూనియన్లు సహకరించాలని అలాగే ఓబి డిపార్ట్మెంటల్ ఉద్యోగుల ద్వారా వెలికి తీయుటకు సుమారుగా ఒక క్యూబిక్ మీటర్ 500 రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన పేర్కొన్నారు. అదే ఆఫ్ లోడింగ్ ఉద్యోగుల ద్వారా వెలికెలకు తీయుటకు సుమారు ఒక క్యూబిక్ మీటర్కు 200 రూపాయలు ఖర్చు అవుతుందని ఆయన అన్నారు. కావున మన సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. అలాగే సింగరేణి కార్మికులు అందరూ రక్షణ పరిధిలో పనిచేస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి పాటుపడుతూ వినియోగదారులకు నమ్మకాన్ని నిలబెట్టి వ్యాపార అభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణిలో వచ్చే లాభాలలో యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తుందని అని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి మనమందరం కూడా ఒక టీం గా ఏర్పడి సమిష్టిగా ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సాధించుట కొరకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం దుర్గం రామచందర్ ఎంఎస్ సురేష్ జిఎం రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి ఓసిటు డైరెక్టర్ కెవి రావు ఏజీఎం కార్పొరేట్ బొజ్జ రవి ఏజెన్సీ డి వెంకటేశ్వర్లు పిటిపికే లక్ష్మీపతి గౌడ్ పి వీరభద్రం శ్రీనివాస చారి ఎస్ ఓ టు జి ఎం శ్యాం సుందర్ ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాసరావు డీజీఎం వెంకట్రావు ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు డీజీఎం శ్రీమతి అనురాధ రమణారెడ్డి పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్స్ 8 (నినాదం న్యూస్ ) : మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారు. హెల్తీ గా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచుకుంటున్నాం. ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర వీటన్నింటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నాం. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' (ఏప్రిల్ 7) సందర్భంగా మన జీవన శైలిలో మార్పులు? వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో తెలుసుకుందాం. తెల్లవారుజామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం. అంతే కాకుండా సహజసిద్ధంగా పండే కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలను తినడం. ఆరుబయట గాలిని పీలుస్తుండటం, స్వచ్ఛమైన నీటిని తాగుతూ ప్రశాంతంగా బతకడం ఇది ఒక ప్పటి జీవన శైలి. కానీ ఇప్పుడలా కాదు. కూర్చున్న చోటే అన్ని పనులు అవుతున్నాయి. సహజ సిద్ధమైన ఆహారాలు, సంప్రదాయక వంటలు పూర్తిగా కనుమరుగు అయిపోయాయి. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, బేకరీ ఐటమ్స్కు నేటి సమాజం బాగా అలవాటు పడిపోతుంది. అంతే కాదు సమయానికి తినడం దాదాపు మర్చిపోయామనే చెప్పొచ్చు. వేళా పాళా అనేది లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తినేస్తున్నాం. గాడి తప్పిన మన జీవనశైలి, అదుపు తప్పిన ఆహారపు అలవాట్ల మరియు వత్తిడి కారణంగా డయాబెటీస్, హై బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం వంటి అనేక జబ్బుల బారిన పడుతున్నాం. ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుతారు. హెల్తీగా ఉండాలంటే తప్పనిసరిగా కొన్నిరకాల జాగ్రత్తలు పాటించాలి. ఆధునిక జీవన శైలిలో సౌకర్యాలతో పాటు సమస్యలను కూడా పెంచుకుంటున్నాం. ఆహారపు అలవాట్లు, కూర్చున్న చోటే అన్ని పనులు జరగడం, చాలీ చాలని నిద్ర వీటన్నింటి కారణంగా అనారోగ్యాల బారిన పడుతున్నాం. 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవం' సందర్భంగా మన జీవన శైలిలో మార్పులు? వాటి వల్ల వస్తున్న సమస్యలు, నివారణ చర్యలేంటో ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. తెల్లవారుజామునే నిద్రలేవడం, రాత్రి త్వరగా పడుకోవడం, ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజంతా ఒళ్లు వంచి పనులు చేసుకోవటం. అంతే కాకుండా సహజసిద్ధంగా పండే కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలను తినడం. ఆరుబయట గాలిని పీలుస్తుండటం, స్వచ్ఛమైన నీటిని తాగుతూ ప్రశాంతంగా బతకడం. ఇది ఒక ప్పటి జీవన శైలి. కానీ ఇప్పుడలా కాదు, కూర్చున్న చోటే అన్ని పనులు అవుతున్నాయి. సహజ సిద్ధమైన ఆహారాలు, సంప్రదాయక వంటలు పూర్తిగా కనుమరుగు అయిపోయాయి. ఫాస్ట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, బేకరీ ఐటమ్స్కు నేటి సమాజం బాగా అలవాటు



పడిపోతుంది. అంతే కాదు సమయానికి తినడం దాదాపు మర్చిపోయామనే చెప్పొచ్చు. వేళా పాళా అనేది లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ ఏది పడితే అది తినేస్తున్నామన్నారు. సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ల వాడకం ఒక్క క్లిక్‌తో సుఖంగా ఉండటానికి దారితీస్తుంది. కానీ నిశ్చల జీవితం, వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట, ఒత్తిడి మరియు ఆందోళన రూపంలో మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. రవాణా కోసం వాహనాలను మాత్రమే ఉపయోగించడం, శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువసేపు కూర్చోవడం గుండె జబ్బులు మరియు మెదడు స్ట్రోక్‌లకు దారితీస్తోంది. ఇప్పుడు చాలా మంది ఇంటర్నెట్ నుండి సూచనలు తీసుకోవడం అనేది ట్రెండింగ్‌లో ఉంది దీని వల్ల స్వయంగా డాక్టర్స్ ని సంప్రదించకుండా వారే మెడిసిన్స్ వాడటం ప్రమాదకరంగా మారే విషయం, తరువాతి దశలో ప్రాణాంతకం కావచ్చు. కొన్ని ప్రదేశాలలో క్వాక్ కల్చర్ కొన్ని సందర్భాలలో మరింత హానికరం. గాడి తప్పిన మన జీవనశైలి, అదుపు తప్పిన ఆహారపు అలవాట్ల మరియు వత్తిడి కారణంగా డయాబెటీస్, హై బీపీ (రక్తపోటు), గుండె జబ్బులు, ఊబకాయం వంటి అనేక జబ్బుల బారిన పడుతున్నాం. ఏ సి, సెల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌ల వాడకం ఒక్క క్లిక్‌తో సుఖంగా ఉండటానికి దారితీస్తుంది. కానీ నిశ్చల జీవితం, వ్యాయామం లేకపోవడం, మానసిక అలసట, ఒత్తిడి మరియు ఆందోళన రూపంలో మన ఆరోగ్యాన్ని నాశనం చేస్తోంది. డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అజయ్ పాటిల్, డాక్టర్ దత్తు రాజు, డాక్టర్ యజ్ఞా అసిస్టెంట్ మెడికల్ సూపర్ ఇండెంట్, సెంటర్ హెడ్ స్వామి మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# ఎర్ర 'యర్రా'ని కాంతి శ్రీకాంత్


**ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు**

**సీపీఐ (ఎం) అఖిల భారత మహాసభ సైతం నివాళి : తమ్మినేని**

**మధురై నుంచి ఖమ్మం చేరిన శ్రీకాంత్ భౌతికకాయం**



ఖమ్మం, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్ ): సీపీఐ (ఎం) అఖిలభారత 24వ మహాసభల ప్రతినిధిగా మధురై వెళ్లి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ మృతికి పలువురు నేతలు, ప్రముఖులు నివాళులర్పించారు. మధురై లోని అపోలో ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం తీసుకొని వచ్చారు. పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీగా ప్రకాష్ నగర్ నుంచి చర్చి కాంపౌండ్ మీదుగా మమత హాస్పిటల్ కు తీసుకొని వెళ్లారు. అక్కడ బాడీ డీకాంపోజ్ కాకుండా రసాయన చర్యలు పూర్తయ్యాక తిరిగి బైక్ ర్యాలీగా సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయానికి భౌతికకాయాన్ని తీసుకొని వచ్చారు. మధ్యాహ్నాం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ఓ గంటపాటు భౌతిక కాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. వివిధ పార్టీల నేతలు, పలువురు ప్రముఖులు, సీపీఐ (ఎం) కార్యకర్తలు, శ్రీకాంత్ అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ... ప్రజా ఉద్యమాలకు, సీపీఐ (ఎం) పార్టీకి యర్రా శ్రీకాంత్ మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. సీపీఐ (ఎం) అఖిలభారత 24 మహాసభలతో పాటు పార్టీ కేంద్ర కమిటీ ఆయన మృతికి సంతాపం తెలిపినట్లు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కమిటీ తరఫున మరోసారి నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంతాప సభ అనంతరం శ్రీకాంత్ భౌతికకాయాన్ని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని తన స్వగృహానికి బైక్ ర్యాలీగా తీసుకొని వెళ్లారు.



**మాకే ధైర్యం చెప్పాడు: పోతినేని సుదర్శన్**

మార్చి 31వ తేదీన పార్టీ అఖిలభారత మహాసభలకు ఎంతో ఉత్సాహంగా బయలుదేరి వెళ్ళాము. అంతలోనే శ్రీకాంత్ అకాల మృతి చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు వ్యాఖ్యానించారు. 1వ తేదీన మధురై చేరుకున్నామని తెలిపారు. 2, 3వ తేదీ రాత్రి వాంతులు, విరేచనాలు అయ్యాయని తన రూమ్మేట్ వెంకట్రాములు ద్వారా తెలిసిందన్నారు. ఆ వెంటనే మధురై లోని అపోలో హాస్పిటల్‌కి వెళ్లి ఈసీజీ తీయించామన్నారు. సంబంధిత రిపోర్టును ఖమ్మంలోని ప్రముఖ కార్డియాలజిస్ట్ పొన్నం సుబ్బారావు గారికి వాట్సాప్ ద్వారా పంపించామని తెలిపారు. గతంలోనే శ్రీకాంత్‌కు రెండు స్టంట్లు వేశారని, మరోసారి ఇలా జరగటంతో క్యాథ్‌ల్యాబ్ లోకి తీసుకెళుతున్నప్పుడు 'ఏమి కాదు.. ధైర్యంగా ఉండాలని' చెబుతుంటే... ' ఏమి కాదన్నా... నాకు ఇదేం కొత్త కాదుగా.. మీరూ ధైర్యంగా ఉండండి' అని తిరిగి మాకే ధైర్యం చెప్పారని పోతినేని ఆవేదన వెలిబుచ్చారు. చికిత్సల తర్వాత కొంత కోలుకున్న శ్రీకాంత్ ఆ తర్వాత ఆదివారం మరోసారి స్ట్రోక్ రావడంతో తట్టుకోలేకపోయారని ఆవేదన చెందారు. కార్డియాక్ అరెస్ట్ కావటంతో సీఆర్పీ చేసినా ప్రయోజనం లేకపోవడంతో ప్రాణాపాయం నుంచి తప్పించలేకపోయామని డాక్టర్లు తెలిపినట్లు పోతినేని చెప్పారు. శ్రీకాంత్ ముగ్గురు కుమారుల్లో ఒకరు అమెరికాలో ఉంటున్న నేపథ్యంలో బుధవారం ఆయనకు తుది వీడ్కోలు పలకనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**మొదటిసారి డెలిగేట్‌తో శ్రీకాంత్ సంతోషం: నున్నా**

అఖిలభారత మహాసభలకు మొదటిసారి ప్రతినిధిగా ఎంపిక కావడంపై శ్రీకాంత్ ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారని... కానీ అవే తన చివరి మహాసభలు అవుతాయని ఊహించలేకపోయామని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు ఆవేదన వెలిబుచ్చారు. జిల్లా నుంచి తనతో పాటు శ్రీకాంత్, మాచర్ల భారతి అఖిలభారత మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లామన్నారు. మహాసభలకు వెళ్లేటప్పుడు పోతినేనితో పాటు తామంతా రైల్లో కలిసి వెళ్లామని, తిరిగి వచ్చేటప్పుడు శ్రీకాంత్ తమతో లేకపోవడం బాధాకరమన్నారు. సమ సమాజం కోసం నిరంతరం తపించిన శ్రీకాంత్ ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు తమ ముందున్న కర్తవ్యం అన్నారు. పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ తరఫున సంతాపం వెలిబుచ్చారు.

**కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు: బాగం**

కమ్యూనిస్టు ఉద్యమానికి శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. నవ్వుతూ ఎప్పుడూ ఉల్లాసంగా ఉండే శ్రీకాంత్ తో తన అనుబంధం 30 ఏళ్లుగా కొనసాగుతుందన్నారు. మార్క్సిస్టు పార్టీకి యర్రా వెంకన్న కాలం నుంచి నేటి వరకు యర్రా కుటుంబం అనుబంధం కొనసాగుతూనే ఉందన్నారు. ఆ కుటుంబం పార్టీకి తో అండ అని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు శ్రీకాంత్ మరణం తీరని లోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ వ్యాఖ్యానించారు.

**శ్రీకాంత్ మరణం జీర్ణించుకోలేకపోతున్నాం: రాయల, పోట్ల, పువ్వాళ్ల**

శ్రీకాంత్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని కాంగ్రెస్ పార్టీ నేతలు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఆర్టీసీ ఉద్యమ సమయంలో శ్రీకాంత్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. రైతు సమస్యలు, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో శ్రీకాంత్‌తో కలిసి పాల్గొన్న సంఘటనలను స్మరించుకున్నారు.

**శ్రీకాంత్ మరణం ప్రజలందరికీ తీరని లోటు: ఎంపీ వద్దిరాజు, సండ్ర వెంకటవీరయ్య**

శ్రీకాంత్ మరణం సీపీఐ (ఎం) కే కాదు ప్రజలందరికీ తీరని లోటని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. మనోధైర్యం కోల్పోకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. విద్యార్థి ఉద్యమ కాలం నుంచి శ్రీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత సండ్ర వెంకట వీరయ్య గుర్తు చేసుకున్నారు.

**మార్కెట్‌లో శ్రీకాంత్ లోటు పూడ్చలేనిది: గుర్రం అచ్చయ్య**

ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో శ్రీకాంత్ లేని లోటు పూడ్చలేనిదని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ నేత గుర్రం అచ్చయ్య స్పష్టం చేశారు. రైతులకు, తమకు తీరని నష్టమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి బాధాకరమని సంతాపం తెలిపారు. వీరితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్, ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి దేవరెడ్డి విజయ్, సీపీఐ (ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, సీఐటీయూ రాష్ట్ర నాయకులు మధు, వంగూరిరాములు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, సీనియర్ నాయకులు పి. సోమయ్య, ఎం. సుబ్బారావు, తాతా భాస్కర్‌రావు, బత్తినేని వెంకటేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ రాష్ట్ర నాయకులు ఆర్. కోటంరాజు, డాక్టర్ సి. భారవి, మాజీ మున్సిపల్ చైర్మన్ అఫ్రోజ్ సమీనా, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు, ఎస్కె ఖాసీం, గిరి, కోలా లక్ష్మీనారాయణ, సిపిఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, సీనియర్ అడ్వకేట్ ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ నగర కార్యదర్శి పగడాల నాగరాజు, కుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, అన్నం సేవా ఫౌండేషన్ శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, జిల్లా ప్రజా సంఘాల బాధ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీతో పాటు, వివిధ ప్రజా సంఘాల నేతలు తదితరులు సంతాపం తెలిపారు.

## పశువులు రోడ్లపై కనిపిస్తే చర్యలు రోడ్లపై కనిపిస్తే గోశాలకు తరలిస్తాం




చెన్నూర్ ఏప్రిల్. 7 ( నినాదం న్యూస్ ): పశువులు రోడ్లపై సంచరించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెన్నూరు మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. చెన్నూర్ పట్టణ పశువుల యజమానుదారులకు తెలియజేయునది ఏమనగా, మీ యొక్క పశువులు రాత్రి పగలు అని తేడా లేకుండా రోడ్లపై వదిలి వేస్తున్నందున పట్టణములో గల పాదచారులకు మరియు వాహనదారులకు మరియు ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగుచున్నదని తెలిపారు. అవాంఛనీయ ప్రమాదాలు ఏర్పడుచున్నవి. కావున ఇట్టి సమస్యను దృష్టిలో ఉంచుకుని పశు యజమానుదారులు ఎవరి పశువులను వారు మూడు (3) రోజుల లోగా రోడ్లపై రాకుండా తమరి సొంత స్థలములలో కట్టుకోగలరు లేని యెడల పట్టణ పురపాలక సంఘం, చెన్నూర్ వారు అట్టి పశువులను గోశాలకు తరలించబడుతయని తెలియజేస్తున్నాం.

## కేసీఆర్ వల్లే తెలంగాణకు సుపరిపాలన సిద్ధించింది

**- కొందరి కుట్రలు, కుతంత్రాలతో అధికారం కోల్పోయిన ప్రజల్లో అభిమానం తగ్గలేదు**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): కేసీఆర్ వల్ల తెలంగాణ కు స్వేచ్ఛా, సుపరిపాలన సిద్ధించిందని, కొంతమంది కుట్రలు, కుతంత్రాల వల్ల అధికారం కోల్పోయిన ప్రజల్లో అభిమానం తగ్గలేదని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ లో ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా కేసీఆర్ పాలన సాగిందని, తెలంగాణ ఆస్తి కేసీఆర్ అని, 14 ఏళ్ల ఉద్యమ చరిత్ర, 10 ఏళ్ల అధికారంలో తెలంగాణ కేసీఆర్ నాయకత్వంలో సుభిక్షంగా మారిందని చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందని, కేసీఆర్ విలువ, బీఆర్ఎస్ పార్టీ అవసరం ప్రజలకు తెలిసి వచ్చిందని ఆయన గుర్తు చేశారు. నాయకులు ఎల్లప్పుడు ప్రజల మధ్యన ఉండి వారి సమస్యల్లో పాలుపంచుకోవాలని, అటువంటి నాయకులకే పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో పాటు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగ భృతి వంటి అంశాలు ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. రజతోత్సవ సభ విజయవంతంతో రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు వస్తాయని, సకల జనులు బీఆర్ఎస్ వైపు చూస్తారని నిరంజన్ రెడ్డి అన్నారు. రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు గ్రామ, గ్రామాన సమావేశాలు, సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి కార్యకర్తలను, ప్రజలను సమాయత్తం చేయాలని కోరారు. 25 ఏళ్ల బీఆర్ఎస్ ప్రస్తావన రజతోత్సవ సభ ద్వారా భావితరాలకు స్ఫూర్తి కలిగించాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, చంద్రశేఖర్ నాయక్, కురుమూర్తి యాదవ్, విజయకుమార్, పలుస రమేష్ గౌడ్, బండారు కృష్ణ, నాగన్న యాదవ్, తిరుమల్, స్టార్ రహీం, గిరి, జోయబ్ హుస్సేన్, జమీల్, చిట్యాల రాము, సునీల్, నందిమల్ల శారద, జమ్ములమ్మ, సాయిలీల, కవితా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు పేకాటరాయుళ్ల అరెస్ట్

**రూ.6900 నగదు, 3 సెల్ ఫోన్స్, ఒక బైక్ సీజ్**

కోదాడ,ఏప్రిల్ 7 (నినాదం న్యూస్): జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం పై కోదాడ పట్టణ పోలీసులు, సిసిఎస్ పోలీసుల అధ్వర్యంలో సోమవారం సాయంత్రం పట్టణంలోని శ్రీరంగాపురం లో ఒక ఇంట్లో పోలీస్ తనిఖీ నిర్వహించారు. తనిఖీలో పేకాట ఆడుతున్న ఇద్దరు పేకాటరాయుళ్లను శ్రీరంగపురంకు చెందిన గోపయ్య, గోపిని అదుపులోకి తీసుకుని వారి నుండి 6 వేల 900 రూపాయల నగదు, 3 సెల్ ఫోన్స్, ఒక బైక్ సీజ్ చేసినట్లు సీఐ శివ శంకర్ తెలిపారు.

## క్రీడలతోనే స్నేహభావం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్



మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 7(నినాదం న్యూస్) : క్రీడలతో ఉద్యోగుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కొమురయ్యలు పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని శాంతి మైదానంలో సోమవారం కామ్రేడ్ పి. నర్సయ్య స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రెండవ రోజు క్రికెట్ టోర్నమెంటు ఆర్కే 7 గనికి సంబంధించిన మ్యాచులు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ సారయ్య, నర్సింగరావు, మీడియా ఇన్చార్జి రాజ్ కుమార్, మైనింగ్ స్టాఫ్ నాయకులు శ్రీనివాస్, బాలకృష్ణ, నాయకులు బానయ్య, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## హామీలు విస్మరించిన ప్రభుత్వం రజతోత్సవ సభ విజయవంతం చేయండి




చెన్నూర్ ఏప్రిల్, 7 ( నినాదం న్యూస్ ) : ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పేర్కొన్నారు. సోమవారం క్యాతనపల్లిలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు విస్మరించిందని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పై నమ్మకాన్ని కోల్పోయారని పేర్కొన్నారు. 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే మహాసభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సూచించారు.

# సన్నబువ్వ ఎలా ఉందమ్మా..!

**మహిళా లబ్ధిదారుల్ని అడిగిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి...**

**ముస్లిం కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే**

**కోదాడ,ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న రేషన్ బియ్యం లబ్ధిదారుల ఇంటికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం సాయంత్రం స్వయంగా వెళ్లారు. పట్టణంలోని 30 వ వార్డులో షేక్ యాకూబ్ అలీ ఇంట్లో వారి సతీమణి జహీరా బేగంతో లబ్ధిదారులతో కలిసి వారి ఇంట్లో ఆమె భోజనం చేశారు. సన్నబియ్యం బువ్వ ఎలా ఉందమ్మా..! అని లబ్ధిదారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం పంపిణీ తో డీలర్ దగ్గరకు వెళ్లి సంతోషంగా సన్న బియ్యం తెచ్చుకొని వండుకొని తింటున్నామని లబ్ధిదారులు అన్నారు. డీలర్లు సన్న బియ్యం కదా అని లబ్ధిదారులకు తూకంలో మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, పారి సీతయ్య, సామినేని ప్రమీల,దార్లపాటి వీరారెడ్డి, పాలూరి సత్యనారాయణ, ఎడెల్లి బాల్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముక్క మంచిదేనా?

- **మున్సిపాలిటీల్లో యదేచ్ఛగా మాంసం విక్రయాలు**
- **వైద్య పరీక్షలు లేకుండానే జీవాలను వధిస్తున్న వ్యాపారులు**
- **తూతూమంత్రంగా అధికారుల తనిఖీలు**
- **స్లాటర్ హౌజ్ నిర్మాణం ఊసేలేదు.**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** జిల్లాలో మాంసం నాణ్యతపై పరిశీలన కరువైంది ప్రజారోగ్యం విభాగం, జిల్లా ఆహార కల్తీ నిరోధక శాఖ తనిఖీలు అంతంత మాత్రమే ఉంటున్నాయి. ప్రమాణాలకు అనుగుణంగా మాంసం విక్రయాలు చేపట్టాల్సి ఉన్నా అలాంటివి ఏమీ మున్సిపాలిటీల్లో కనిపించడం లేదు. వ్యాపారులు జీవాలను పశు వైద్యులచే పరీక్షించిన అనంతరం అది ఆరోగ్యంగా ఉన్నాయని ధృవీకరించిన తర్వాత వధించి మాంసం విక్రయించాల్సి ఉంది అలాంటిది ఏదీ లేకుండానే కోసి ఇష్టారాజ్యంగా మాంసం విక్రయించడంతో ఏది మంచిదో, ఏది చెడుదో తెలియని పరిస్థితిలో వినియోగదారులు అయోమయంలో ఉన్నారు. నాణ్యత నిర్ధారణ చేసే ప్రక్రియ ఊసేలేదు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా జీవాలను కోసి రోడ్లపై కనీస నిబంధనలు పాటించకుండా అపరిశుభ్ర వాతావరణంలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడే విక్రయిస్తున్నారు జీవాలను కోసే ముందు అవి ఆరోగ్యంగా ఉన్నాయా లేదా అనేది పశు వైద్యుడు ధ్రువీకరించిన తరువాతే వాటిని వధించాల్సి ఉన్నప్పటికీ అవేవీ పట్టించుకోవడం లేదు వైద్య పరీక్షలు చేయకుండానే వ్యాధుల బారిన జీవాల మాంసాన్ని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు. వెల్లువెత్తుతున్నాయి. ధర తక్కువ వస్తుందని ఏది పడితే అది కొంటే అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి జిల్లాలోని మున్సిపాలిటలో జంతు వదశాల(స్లాటర్ హౌజ్)లు లేక ఇక్కట్లు తప్పడం లేదు.

**బర్డ్ ఫ్లూ భయం మాంసం విక్రయాలు జోరు..**

తెలంగాణలో బర్డ్ ఫ్లూ కలకలం రేగుతోంది. కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకుతున్నట్లు ప్రచారం కావడంతో ఒక్క సారిగా కోడి మాంసంతో పాటు గుడ్ల వినియోగం తగ్గిపోయింది. దీంతో మేకలు, గొర్రెలకు డిమాండ్ పెరిగింది. మాంసం విక్రయాలపై యజమానులు నిబంధనలు పాటించడం లేదు.

**నిబంధనలు..**

మాంసం విక్రయించే వ్యాపారులు ముందుగా తమ జీవాలను అధికారులకు చూపించాలి నిత్యం ఎన్ని జీవాల నుంచి సేకరించారో వ్యాపారుల పేర్లతో వివరాలు నమోదు చేయాలి. వధశాలలో జీవాలను వదించాల్సి ఉండగా జిల్లాలోని మున్సిపాలి టీలో ఎక్కడా లేదు. మాంసం పై రౌండ్ సీల్ స్టాంపు ఉండాలి ముద్ర ఆధారంగానే మాంసాన్ని అందుబాటులో ఉంచాలి. ఈ నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి మాంసం ధరలు బహిరంగా పరచాలి. తూకు పారదర్శకంగా ఉండాలి. రోజుల తరబడి నిల్వ చేసిన మాంసం విక్రయించరాదు మాంసం ధరలు బహిరంగ పరచాలి. ప్లాస్టిక్ సంచులు వాడకూడదు. స్టీల్ టిఫిన్, బాక్స్ లు వాడాలి.

**జరుగుతోందిలా.**

జిల్లాలోని మున్సిపాలిటీల్లో అధికారులు జీవాల నాణ్యత పరీక్షలను పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఇళ్ల వద్దే వధించి దుకాణాలను తీసుకువస్తున్నారు. జీవాలను కోయడానికి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదు దుకాణాల్లో పరిశుభ్రత చర్యలు పాటించడం లేదు మాంసంపై ఈగలు వాలుతున్న పట్టింపులేదు.

## వల్లభనేని వంశీకి బెయిల్

**అమరావతి, (నినాదం):** వైసీపీ మాజీ నేత వల్లభనేని వంశీకి భారీ ఊరట లభించింది. భూకబ్జా కేసులో గన్నవరం కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. గన్నవరంలోని ఆత్కూర్ పీఎస్‌లో 8 ఎకరాల భూమి కబ్జా చేశారని వంశీపై కేసు నమోదైంది. ఈ కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని గన్నవరం కోర్టులో వంశీ దాఖలు చేసిన పిటిషన్ ను కోర్టు నేడు విచారించింది. ఈ కేసులో పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేస్తూ.. వంశీకి బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్ పొందినంత మాత్రాన వంశీ బయటికి వచ్చే అవకాశాలు లేనట్టు సమాచారం.

## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

**హైదరాబాద్, (నినాదం):** భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు

## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన

**హైదరాబాద్, (నినాదం):** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవ సాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళ లకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ. 10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ. 8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

### రోడ్డు ప్రమాదంలో

## డిప్యూటీ కలెక్టర్ మృతి

### సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు



**అమరావతి, (నినాదం):** రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రమాదేవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

# సాహితీవేత్తలకు మార్గదర్శకుడు బంకించంద్రుడు

## బంకించంద్ర ఛటర్జీ వర్ధంతి

బంకిం చంద్ర చటోపాధ్యాయ పేరు తెలియని భారతీయుడు ఉండడు అంటే అతిశయోక్తి కాదు. వందేమాతరం గీత రచయితగా ఆయన యావత్భారతానికి సుపరిచితులే. ఆయన రచయిత, కవి, పాత్రికేయుడు. ఆయన వందే మాతరం మొదట సంస్కృత స్తోత్రంలో భారత దేశాన్ని మాతృదేవతగా వ్యక్తీకరించారు. ఆ గీతం ద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో కార్యకర్తలను ప్రేరేపించారు.

బంగ్లా భాషలోని అగ్ర రచయితల్లో ఒకరుగా భావించే బంకిం చంద్ర చటోపాధ్యాయ తన రచనలతో కేవలం బంగాలీ సమాజాన్నే కాదు, మొత్తం దేశాన్నే ప్రభావితం చేశారు. ఆధునిక భారతీయ సాహిత్య చరిత్రలో బంకించంద్ర చటర్జీ అగ్రగణ్యులలో ఒకరు..ఒక్క బెంగాలీ సాహిత్యాన్నే కాక సమస్త భారతీయ సాహిత్యాలను ఆయన పంతొమిదో శతాబ్ది ఉత్తరార్ధంలో, ఇరవయ్యో పూర్వార్ధంలో అంటే సుమారు ఒక శతాబ్దం పాటు ప్రభావితం చేసారు. ప్రపంచ సాహిత్య చరిత్రలో జాతుల విముక్తి పోరాటాలలో, స్వాతంత్ర్య సమర చరిత్రలో ఒక మహా కవి రచించిన దేశభక్తి గీతం తన జాతి జనులను ఉత్తేజపరిచి, ఉద్యమింప చేసిన సంఘటన, బంకించంద్రుడి విషయంలో లాగ మరొక దేశంలో, మరొక దేశ చరిత్రలో చోటు చేసు కోలేదనేది వాస్తవం.

బంకిం చంద్ర చేత ప్రచురితమైన ఆయన తొలి రచన బంగ్లా కాదని, ఆంగ్లమని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. దాని పేరు రాజ్‌మోహన్స్ వైఫ్. ఆయన మొదటి బంగాలీ రచన దుర్గేష్ నందిని.

ఆయన ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా భారత దేశంలో ప్రథమ స్వతంత్ర సంగ్రామం జరిగిన 1857లోనే బీఏ ఉత్తీర్ణులు అయ్యారు. బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. 1869లో ఆయన లా డిగ్రీ అందుకున్నారు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు. దుర్గేశ్ నందిని, కపాల కుండల, మృణాళిని, దేవీ చౌధురాణి మున్నగు 15 నవలలు ఆయన రాశారు.

బంకించంద్ర ఛటర్జీ (27 జూన్, 1838 – 8 ఏప్రిల్, 1894) రచన వందేమాతరం గీతాన్ని ఆనంద్ మఠ్ అనే నవల నుండి సంగ్రహించారు. ఈ గీతం భారత స్వతంత్ర సంగ్రామంలో సమర శంఖంగా పనిచేసింది. దేశమంతటా ప్రతిధ్వనించిన నినాద మయింది.

దేశాన్ని మాతృమూర్తిగా సంబో ధిస్తూ, దేశభక్తిని ప్రబోధిస్తూ, 'వందేమాతరం' గీత రచన చేసిన ర



తర్వాత దానిని 'ఆనంద్‌మఠ్' నవలలో పొందు పరిచారు. ఈ నవల వివిధ భారతీయ భాషలలో నికి అనువదించ బడడం వలన వందేమాతరం గేయం దేశవ్యాప్తంగా ప్రచారాన్ని పొందింది. ఈ గేయాన్ని బహిరంగంగా గానం చేయటాన్ని నాటి ప్రభుత్వం నిషేధించింది. రవీంద్రుడు బాణీకట్టి నిషేధాజ్ఞలను ఉల్లంఘించి 1896 కాంగ్రెస్ సభలలో గానం చేశాడని చెపుతారు.

భారతదేశ స్వాతంత్ర్య ఆకాంక్ష ప్రజల్లో చైతన్య వంత మవుతున్నప్పుడు వందేమాతరం గీతం ఆ చైతన్యాన్ని వేగవంతం చేసింది. సమరోత్సాహాన్ని త్వరితం చేసింది. ఆయన సాహిత్య ప్రతిభ బహు ముఖమైనది. నవలలు, వ్యాసరచన, సాహిత్య విమర్శ, వ్యాఖ్యాన రచనలో బంకించంద్ర చటర్జీ వంగ సాహిత్యంలో కొత్త వరవడి సృష్టించారు. నవలా రచనలో తక్కిన ఆధునిక భారతీయ సాహిత్యాలకు కూడా ఆయనే దారి చూపారు. అంతరాంతరాలలో ఆయనకు పూర్వ భారతీయ సంస్కృతి పట్ల, హిందూ మతాచార విశ్వాసాల పట్ల అభిమానం ఉండేదని సాహిత్యవేత్తల అభిప్రాయం.

మానవుడు చేరుకోగల ఉదాత్త శిఖరాలను బంకించంద్రుడి పాత్రలు అధిరోహిస్తాయి. అనూహ్యమైన, మానవాతీతమైన త్యాగాన్ని ఆయన పాత్రలు ప్రకటిస్తాయి. బంకించంద్రుడిలో మాతృ దేశాభిమానం, దేశ భక్తి అనంతం, అపూర్వం. ఆనంద మఠంలో ఆయన చిత్రించిన పాత్రలు ఎటువంటి త్యాగానికైన, సాహసానికైన ప్రతీకలుగా ఉన్నాయి. ఆయన చారిత్రిక పాత్రలను, పూర్వ చారిత్రిక వైభవ సన్నివేశాలను, సౌందర్య భావకతను, ఆలంబనం చేసుకొని రచనలు సాగించాడు అని కొందరు సాహితీవేత్తల భావన. ఆయన సృష్టించిన స్త్రీ పాత్రలు సాహసం, నిర్భీకత, ప్రణయోద్వేగం, మానవానుభూతుల మధ్య అవి జీవిస్తాయి. అటువంటి స్త్రీ పాత్రలు పురుషులకు ఏమాత్రం తీసిపోరు అని వంగ సాహిత్య విశ్లేషకులు, విమర్శకులు, బంకించంద్ర ఛటో పాధ్యాయను ప్రసంసించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# భారత తొలి స్వాతంత్ర్య సమరయోధుడు మంగళ్ పాండే

## మంగళ్ పాండే ఊరితీయ బడిన రోజు

బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అలనాడు జరిగిన పోరాటంలో ఎందరో ధీరులు ప్రాణాలర్పించారు. తెల్లదొరలపై యుద్ధాన్ని ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. ప్రాణాలకు లెక్కచేయక బ్రిటీష్ వారి మీద తుపాకీ ఎక్కు పెట్టిన ధైర్యవంతుడు.

బ్రిటిష్ వారి పెత్తనానికి తలవొగ్గి వారు చేస్తున్న అరాచకాలు, అవమానాలు మౌనంగా భరించిన భారతీయుల ఆలోచనలను స్వేచ్ఛా స్వాతంత్ర్యాల వైపు మళ్లించిన ఘనత మంగళ్ పాండేదే.

బ్రిటిష్ పాలన నుండి దేశాన్ని విడిపించేందుకు తన ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుడుగా మంగళ్ పాండే భారత చరిత్రలో నిలిచి పోయాడు. 1857 నాటి తిరుగుబాటులో అతను కీలక పాత్ర పోషించాడు. మూడుపదుల వయసుకు చేరకుండానే ఉరికంబం ఎక్కేందుకు ఏ మాత్రం వెనకడుగు వేయని ధైర్యవంతుడు, తన త్యాగం దేశంలోని యువతను మేల్కొలుపు తుందని, విశ్వసించాడు. తన ఆత్మ బలిదానం మరెందరో వీరులకు స్ఫూర్తిని కలిగిస్తుందని, అలా స్ఫూర్తిని పొంది భరతమాత దాస్య విముక్తికి అంకితం అవుతారని, ఆ దిశగా యత్నం చేస్తారని భావించాడు. సుమారు రెండు శతాబ్దాలు మన దేశాన్ని పాలించిన శ్వేత జాతీయులపై తిరుగు బాటును ప్రకటించిన తొలి స్వాతంత్ర్య సమర యోధుడు మంగళ్ పాండే. మంగళ్ పాండే 1827 జూలై 19 న నేటి ఉత్తరప్రదేశ్ నందు గల ఫైజాబాద్ జిల్లాలోని సుర్హపుర అను గ్రామంలో ఒక సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు.

22 సంవత్సరాల వయసులో మంగళ్ పాండే తనకు తెలిసిన వ్యక్తి ద్వారా తాను సిపాయిగా చేరాడు. శిక్షణ అనంతరం పాండేని 34 బెంగాల్ రెజిమెంట్ లోని 6వ కంపెనీకి సిపాయిగా పంపించారు. సెలవులకు ఇళ్లకు వెళ్లి వచ్చిన సైనికుల ద్వారా బ్రిటీషు వారి దోపిడీలు, దేశమంతటా చెలరేగుతున్న స్వాతంత్ర్య ఉద్యమం గురించి వార్తలు అందుతుండేవి. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న స్థానిక పాలకులు సంఘటితంగా బ్రిటిషు వారిపై 1857 మే 31 న తిరుగుబాటు జరపాలని నిర్ణయించు కున్నారు. ఈ తిరుగు బాటుకు నాయకత్వం వహించిన వారిలో ఝాన్సీ రాణి లక్ష్మిబాయి, తాంతియా తోపె, బహుదూర్ షా తదితరులు ఉండిరి. తుపాకీ తూటాల తయారీలో గోవు, పంది కొవ్వు వాడుతున్న విషయం సైనికులకి తెలిసి లోలోపల రగిలి పోయారు. గోమాంసం వాడకం గురించి తెలుసుకున్న మంగళ్ పాండే ఉడికిపోయి, తోటి సైనికులతో తిరుగు బాటుకు పథకం వేశాడు. ఈ విషయం బ్రిటిషు అధికారులు మార్చి 29 న గుర్తించారు.

తమ తమ తుపాకీలని సిద్ధంగా ఉంచుకొని, కన్పించిన బ్రిటిషు అధికారినల్లా కాల్చి పారేయాలని తోటి సైనికులందర్నీ ఉత్తేజ పర్చాడు పాండే . ఈ లోగా అధికారి వాగ్ రావటం మంగళ పాండే అతనిమీద తూటా పేల్చటం జరిగింది, కానీ అది గురితప్పి అతని గుర్రానికి తగిలింది. చేతి పిస్టల్ తో కాల్పులు



జరిపాడు వాగ్. తప్పించుకున్న మంగళ్ పాండే తిరగబడి, తన తుపాకీ తో కొట్టబోయాడు. అప్పటికే చేరుకున్న శార్జంట్ హ్యూసన్ వచ్చి పాండే చేతిలోని తుపాకీని నెట్టి పారేశాడు. పాండే ని అరెస్ట్ చేయమని అధికారులు ఆదేశించినా ఎవ్వరూ ముందుకు రాలేదు. తెల్లవారి చేతికి చిక్కటం ఇష్టం లేక, తన తుపాకీతో తానే కాల్చుకాగా, ఆ బుల్లెట్ గాయం చేసింది కానీ ప్రాణం తీయలేదు. తర్వాత భయంతో అతన్ని బ్రిటిషు అధికారులు సమీపించి ఆస్పత్రికి తరలించారు. వారం రోజుల్లో కోలుకున్న మంగళ్ పాండే మీద రాజద్రోహం, తిరుగుబాటు నేరాలు మోపి కోర్టులో హాజరు పరిచారు. వీలైనంత త్వరగా విచారణ ముగించటం, ఉరిశిక్ష విధించటం ఆంగ్లేయ పాలకుల దుర్నీతికి పరాకాష్ఠ.

విచారణలో మంగళ్ పాండే ధైర్యంగా ఇలా ప్రకటించాడు... "నేను చేసిన తిరుగుబాటు నా దేశం కోసం, నా ధర్మం కోసం చేశాను. ఇది నా స్వప్రేరణతో నా మాతృభూమి కోసం చేశాను, అంతే కానీ దీనికి మరెవ్వరినీ బాధ్యులని చేయొద్దు". విచారణ పూర్తిచేసి, ఏప్రిల్ 18న ఉరితీయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటికే తిరుగుబాటు వార్త వ్యాపించి, అనేక రెజిమెంట్లలో చైతన్యం మొదలయ్యింది. మరోవైపు అనేక రాజ సంస్థానాలు, సంస్థానాల్లోని ప్రజలు తిరుగుబాటుకు ఏకమయ్యారు. భారత దేశమంతా ప్రథమ స్వతంత్ర్య సంగ్రామానికి తెర లేచింది. మంగళ్ పాండే ఉరి ప్రభావంతో సైనికుల్ని అణచి వేయటానికి ఏప్రిల్ 8 నే ఉరిశిక్షను అమలు చేశారు. మంగల్ పాండే ప్రభావమున్న సైనిక కంపెనీని పూర్తిగా రద్దు చేశారు.

2005 లో మంగళ్ పాండే పై ఒక హిందీ సినిమా తీసారు. భారత ప్రభుత్వం మంగళ్ పాండే గౌరవార్థం, అక్టోబరు 5, 1984 న ఒక తపాళా బిళ్ళను విడుదల చేసింది.

భారత దేశ స్వాతంత్ర్య పోరాటపు తొలిసారి తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వీరుడు మంగళ్ పాండే. 1857 నాటి తిరుగు బాటుకు మూలమై, బ్రిటీష్ సిపాయిగా పనిచేస్తూ బ్రిటీష్ పాలకుల మీద తిరుగు బాటు చేసిన సాహసిగా, తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా పాండే చిరకాలం గుర్తుండి పోతాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## పభాకర్‌రావే కీలకం.. హైకోర్టులో కౌంటర్ పిటిషన్

**హైదరాబాద్, (నినాదం):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామ చోటుచేసుకుంది. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ప్రభాకర్ రావే కీలకమని.. పోలీసుల దర్యాప్తునకు సహకరించేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయడంతో ప్రభాకర్ రావు హైకోర్టును ఆశ్రయించాడని వివరించారు. ఐపీఎస్ అధికారిగా విరమణ పొంది.. చట్టపరంగా దర్యాప్తునకు సహకరించడం లేదని తెలిపారు. హైదరాబాద్ వస్తున్నానని గతంలో ట్రయల కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారనీ వివరించారు. ఎస్ఐబీలో ఎస్ఓటీని నెలకొల్పింది ప్రభాకర్ రావేనని, ఆయన ఆధ్వర్యంలోనే పని చేసిందని తెలిపారు. ఫోన్‌లు ట్యాప్ చేయడమే లక్ష్యంగా ఎస్ఓటీ విధులు నిర్వహించిందని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడి ప్రతిపక్షాలను, కొందరు అధికారులు వ్యాపారులు, రియల్టర్లను బెదిరించి డబ్బు వసూలు చేసినట్లు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 15కి వాయిదా వేసింది

### మహేశ్వరం హత్య కేసును


## ఛేదించిన పోలీసులు

**హైదరాబాద్, (నినాదం):** యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.

## ప్రతి రోజూ ఈ ఒక్కటి తినండి.. యవ్వనంగా కనిపిస్తారు..! అస్సలు మిస్సవ్వకండి..!



బ్రోకోలీలో విటమిన్, విటమిన్, విటమిన్, విటమిన్‌లతో పాటు బీటా కెరోటిన్, ఫైటోన్యూట్రియెంట్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇవి శరీరంలో టాక్సిన్లు తొలగించడంలో సహాయపడతాయి. చర్మ కణాల పునరుత్పత్తి ప్రక్రియను వేగవంతం చేస్తాయి. దాంతో చర్మం తాజాగా, మెరిసేలా కనిపిస్తుంది.బ్రోకోలీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని సూర్యకాంతి కారణంగా కలిగే హానికర ప్రభావాల నుండి కాపాడతాయి. అల్ట్రావయలెట్ రేడియేషన్ వల్ల చర్మం గోధుమగా మారడం, మచ్చలు రావడం వంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహాయకరంగా ఉంటుంది.బ్రోకోలీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే ఇది చర్మానికి తేమను అందిస్తుంది. వేసవిలో పొడిగా మారే చర్మాన్ని మృదువుగా, మెత్తగా ఉంచుతుంది. దీని తినడం వల్ల చర్మంపై పొడిబారడం తగ్గి, సహజ మెరుపుతో మెరిసిపోతుంది.బ్రోకోలీలో విటమిన్ %ఖ% సమృద్ధిగా ఉంటుంది. ఇది చర్మంపై ఉండే నల్ల మచ్చలు, మొటిమల మచ్చలు, గాయం మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. సహజమైన ప్రక్రియ ద్వారా చర్మాన్ని క్రమంగా శుభ్రంగా చేస్తుంది.బ్రోకోలీలో ఉండే బీటా కెరోటిన్ చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేయడంలో తోడ్పడుతుంది. దాంతో చర్మం ఉజ్వలంగా మారుతుంది. వయస్సు పెరిగినా చర్మం యవ్వనంగా కనిపించడానికి ఇది సహాయపడుతుంది.బ్రోకోలీలో ఉండే విటమిన్ %ూ% చర్మంపై ఉండే అధిక ఆయిల్ ఉత్పత్తిని నియంత్రిస్తుంది. ఎక్కువ జిడ్డు ఉన్నవారికి ఇది సహాయపడుతుంది. అదే సమయంలో చర్మం పొడిబారకుండా కూడా చూస్తుంది. ఇది ఒక విధంగా బ్యాలెన్స్‌డ్‌గా చర్మాన్ని ఉంచుతుంది.ప్రతి రోజు ఆహారంలో బ్రోకోలీని చేర్చడం వల్ల చర్మానికి మేలు మాత్రమే కాకుండా.. మొత్తం శరీర ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. ఇది ముడిగా, సలాడ్‌లా, లేదా తక్కువ ఉప్పుతో వేసి పక్క వంటకంగా తినవచ్చు. బ్రోకోలీ వల్ల చర్మం కాంతివంతంగా మారడమే కాదు.. వయస్సు ప్రభావాలు ఆలస్యం అవుతాయి.





# సమ్మర్ కేర్
# పిల్లలు జాగ్రత్త..!







- ఎండాకాలంలో విజృంభించనున్న వ్యాధులు
- ఆటలమ్మ, కామెర్లతో పొంచి ఉన్న ప్రమాదం
- పిల్లలకు జాగ్రత్తలు మేలంటున్న వైద్యులు
- అప్రమత్తతతోనే ఆరోగ్యం పదిలం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఎండలు మండుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మరోవైపు సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదాలున్నాయి. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో జ్వరం, జలుబు, అతిసారం, విరేచనాలు, డయేరియా, ఆటలమ్మ (చికెన్ ఫాక్స్), కామెర్లు వంటి వ్యాధులు సోకే ప్రమాదాలున్నాయి. ఈ నేపథ్యంలో పలు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుమూల అటవీ గ్రామాల్లో ఆటలమ్మ( చికెన్ ఫాక్స్), కామెర్లు , హైపటైటిస్ లాంటి వ్యాధులు అధికంగా సోకుతాయి. అయితే ఈ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు పాటిస్తే మేలని వైద్యులు అంటు న్నారు. అప్రమత్తతతోనే ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకుం టామని వైద్య నిపుణులు చెబుతున్నారు. జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది

**కామెర్లు హైపటైటీస్..!**
నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల ఈ వ్యాధి వస్తుం ది. ఇది కూడా వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుంది.

**లక్షణాలు ఇవి..!**
వ్యాధి కనిపించడానికి వారం రోజుల ముందే ఆకలి తగ్గుతుంది. నోటికి రుచి తెలియదు. మూత్రం పచ్చగా రావడం, కళ్లు పచ్చబడతాయి. నోరు నాలుక కింద భాగంలో పచ్చదనం స్పష్టంగా కనిపిస్తుంది. కాలేయం పెరుగుతుంది. కడుపు కుడివైపు నొప్పిగా ఉంటుంది. వాంతులు కావచ్చు.

**జాగ్రత్తలివీ..!**
చికిత్స కంటే నివారణే సరైన మార్గం. నీరు ఆహారం కలుషితమైతే ఇది వస్తుంది. అందుకే కాచి వడబోసిన నీరు తాగాలి. పరిశుభ్రత పాటించాలి.

**అతిసారం.. నీళ్ల విరేచనాలు..!**
నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల అతిసారం, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులు వస్తాయి. వైరస్, బ్యాక్టీరియా వల్ల కూడా అతిసారం రావొచ్చు. ఒక్కోసారి బ్యాక్టీరియా వల్ల కలరాతో విరేచనాలు, వాంతులు అవుతాయి.

**ఇవీ లక్షణాలు..!**
అతిసారం, నీళ్ల విరేచనాలు ఈ రెండింటి లక్షణాలు దాదాపు ఒక్కటే. అతిసారం వచ్చిన వారిలో వాంతులు అవుతాయి. నీళ్ల విరేచనాలు అయ్యేవారికి కావు. రెండు సందర్భాలలోను శరీరం నుంచి లవణాలు ఎక్కువ కోల్పోతారు. దీంతో రోగులు నీరసించిపోతారు. ఒక్కోసారి నాడి అందదు. వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే మూత్రమే రాకపోవచ్చు.

**ముందు జాగ్రత్తలు..!**
కాచి వడ పోసిన నీరు తాగాలి. మట్టి కుండలో నిల్వ ఉంచిన నీటిని ఉపయోగించవద్దు. వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలి. మల విసర్జనకు ముందు తర్వాత తప్పని సరిగా సబ్బుతో చేతులు కడుక్కోవాలి. పాత్రలను మట్టితో కడగవద్దు. సబ్బుతో మాత్రమే కడగాలి.

**ఆటలమ్మ (పొంగు, చికెన్ ఫాక్స్)..!**
సాధారణంగా ఈ వ్యాధి చిన్న పిల్లల్లో కనిపిస్తుంది. గాలి ద్వారా వ్యాప్తి చెందే ఈ వ్యాధి ఒకరిలో కలిపించిందంటే మరొకరికి సోకే అవకాశం ఉంటుందిజ దీన్ని ' సెకండరీ అటాక్ రేట్' అని వ్యవహరిస్తారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని పిల్లలకు వ్యాధి సంక్రమించే ప్రమాదం ఉంటుంది.

**ఇవి లక్షణాలు..!**
శరీరం నిండా దద్దుర్లు (పొంగు) వంటివి రావడం. కాస్తంత జ్వరంతో పాటు తల, వెన్ను, గొంతునొప్పి ఉండవచ్చు. ఈ దద్దుర్లు శరీరం పైనే గాక అన్న వాహిక సేగు లోపల కూడ వస్తాయి.

**జాగ్రత్తలు..!**
గాలి ద్వారా ఇతరులపై సోకే అవకాశం ఎక్కువే. వ్యాధి సోకిన వారు మూడు వారాలు విధిగా ఉండాల్సిందే. శరీరంపై వ్యాధి తగ్గిన తద్దుర్లు తగ్గేవరకు తేలికపాటి ఆహారం తినాలి. చిన్నపిల్లల్లో ఇన్ఫెక్షన్లను నిరోధించడానికి దద్దుర్లను గీరుకోకుండ చూడాలి. రోగికి ఉపయోగించే ఉపకరణాలు వేరుగా ఉంచాలి. ఈ వ్యాధి కంటే దీని వల్ల వచ్చే తదుపరి ఇన్ఫెక్షన్లతో ఎక్కువ ప్రమాదం.

**ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి..!**



ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి. చిన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. వ్యాధులు సంక్రమించిన తరువాత హాస్పిటల్ల చుట్టూ తిరగడం కన్నా ముందు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా నివారించవచ్చు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి. వ్యాధులు సోకినప్పుడు దగ్గరలో ఉన్న ఆసుపత్రుల్లో సంప్రదించాలి. తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలి. మంచి నీళ్ళు అధికంగా తీసుకోవాలి.

**-డాక్టర్ ఎల్, వర్షి మానసిక వైద్య నిపుణులు సుమ హాస్పిటల్ కరీంనగర్**

## మార్కెట్

## దేశంలో అభిమానులను చూరగొన్న అగ్రశ్రేణి హావెల్స్

### అడ్వాన్స్ టెక్నాలజీతో మరిన్ని హంగులు!

రోజువారీ అనుభవాలను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అందించడం ద్వారా ఆధునిక జీవన ప్రదేశాలను మార్చడంలో హావెల్స్ ముందంజలో ఉంది. వినియోగదారుల అవసరాలను లోతుగా అర్థం చేసుకోవడంతోపాటు కంపెనీ గృహ జీవితంలోని ప్రతి అంశంలో తన అడుగు విస్తరించింది. క్రియాత్మకంగా మాత్రమే కాకుండా సౌకర్యవంతమైన, స్టైలిష్, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే వాతావరణాన్ని సృష్టిస్తుంది.ప్రముఖ ఫాస్ట్-మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీ అయిన హావెల్స్ ఇండియా లిమిటెడ్, ఇప్పటికే జరుపుకున్న ప్రచారాన్ని తాజా దృక్పథంతో మెరుగుపరుస్తోంది. దాని సాంకేతికంగా అభివృద్ధి చెందిన, ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన అభిమానుల శ్రేణితో డైనమిక్ వినియోగదారు అవసరాలను తీర్చడంలో దాని నిబద్ధతను ప్రదర్శిస్తోంది. హావెల్స్ (వెలుతురు కింద), స్టీల్త్ (డైరెక్ట్ వాయిస్ కమాండ్), (ఇంధన ఆదా) ఫ్యాన్, సెరా ఫ్యాన్స్, ఎపిక్ సిగ్నియా వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఫ్యాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది హావెల్స్. హావెల్స్ విశ్వసనీయ పేరుగా కొనసాగుతోంది, నిరంతర పురోగతి, డ్రైవింగ్ ఇన్నోవేషన్ ద్వారా ఫ్యాన్ విభాగంలో బలమైన ఉనికిని కొనసాగిస్తోంది. స్మార్ట్ సెన్స్ టెక్నాలజీని ప్రవేశపెట్టడం, ఆకర్షణీయమైన, అత్యుత్తమ ఫ్యాన్లను డిజైన్ చేయడం వరకు, తాజాగా కొత్త ఫ్యాన్ శ్రేణిని ప్రారంభించింది. కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి హావెల్స్ నిరంతరం వినూత్న పరిష్కారాలను అందిస్తోంది. హావెల్స్ ఫ్యాన్లు అధిక పనితీరు బలం స్థిరత్వం మరియు డక్టిలిటీతో వస్తాయి. హావెల్స్ ఫ్యాన్లు వాయిస్ కంట్రోల్, ఎనేబుల్స్, ఆటోమేటిక్ స్పీడ్ అడ్జస్ట్‌మెంట్, ప్రీమియం సౌందర్య శాస్త్రం, హై ఎయిర్ డెలివరీ, రిమోట్ ఆపరేషన్, రివర్స్ రొటేషన్, తక్కువ నాయిస్, లైట్ వెయిట్ వంటి హైటెక్ ఫీచర్లతో అమర్చడం జరిగింది. విశ్వసనీయతకు మారుపేరుగా, హావెల్స్ దాని స్థిరమైన పురోగతి, డ్రైవింగ్ ఆవిష్కరణపై దృష్టి సారించడంతో ఫ్యాన్ విభాగంలో బలమైన ఉనికిని చాటుతోంది. స్మార్ట్ సెన్స్ టెక్నాలజీ నుండి అద్భుతంగా రూపొందించిన ఫ్యాన్లు, టెక్నాలజీ వరకు, హావెల్స్ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి వినూత్న ఆఫర్‌లను ప్రవేశపెట్టింది. గది అలంకరణకు అనుగుణంగా సైడ్ చేంజబుల్ రివర్సిబుల్ ప్రీమియం వుడ్ బ్లేడ్‌లు.ఆటోమేటిక్ స్పీడ్ అడ్జస్ట్‌మెంట్ కోసం తేమ- ఉష్ణోగ్రత కోసం స్మార్ట్ సెన్సింగ్.శీతాకాలంలో వెచ్చని గాలిని ప్రసరించడానికి రివర్స్ రొటేషన్.డిమ్మబుల్, ట్యూనబుల్ టెక్నిక్‌తో మూడ్ మారుతున్న అండర్‌లైట్.

## బ్యాంకు వినియోగదారులు..
# ఈ మెసెజ్‌తో జాగ్రత్త..

ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) మోసాలు ఈ రోజుల్లో చాలా సాధారణంగా మారాయి. మీ బ్యాంక్ ఖాతాలు, ఆన్‌లైన్ వాలెట్లు లేదా వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం.లేదంటే మీ అకౌంట్ లోని సొమ్మంతా మోసగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఈ మోసాల నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి ఏం చేయాలో చూద్దాం.

ఓటీపీని ఎవరితోనూ పంచుకోవద్దు
బ్యాంక్ అధికారి, కస్టమర్ కేర్ ఏజెంట్ లేదా ఎవరైనా ఫోన్‌లో ఓటీపీ అడిగితే అస్సలు చెప్పొద్దు. బ్యాంకులు లేదా నిజమైన సంస్థలు ఎప్పుడూ ఓటీపీ కోసం కాల్ చేయవు. ఇది గుర్తుంచుకోండి. ఓటీపీ మీ ఖాతాకు తాళం లాంటిది.

అనుమానాస్పద కాల్స్‌కు స్పందించొద్దు
"మీ ఖాతా బ్లాక్ అయింది" లేదా "మీకు రివార్డ్ వచ్చింది, ఓటీపీ చెప్పండి" అంటూ కాల్స్ వస్తే జాగ్రత్త! వెంటనే ఫోన్ పెట్టేయండి. నిజమైన సమస్య ఉంటే, బ్యాంక్ అధికారిక యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా చెక్ చేయండి.

లింక్‌లపై క్లిక్ చేయొద్దు
ఓటీపీ కోసం వచ్చిన మెసేజ్‌లో ఏదైనా లింక్ ఉంటే దాన్ని తాకొద్దు. మోసగాళ్లు ఫేక్ లింక్‌ల ద్వారా మీ ఫోన్‌లోకి చొరబడి సమాచారం దొంగిలించవచ్చు. లింక్ క్లిక్ చేయకుండా, ఓటీపీని మాన్యువల్‌గా ఎంటర్ చేయండి.

స్క్రీన్ షేరింగ్ యాప్‌లకు దూరంగా ఉండండి
"మీ సమస్యను సాల్వ్ చేస్తాం" అంటూ ఎనీ డెస్క్, టీమ్ వ్యూవర్ లాంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయమని అడిగితే అస్సలు వినొద్దు. ఇవి మీ ఫోన్‌ను పూర్తిగా మోసగాళ్ల చేతుల్లోకి ఇచ్చినట్టే.



రెండు-దశల ధృవీకరణ (2ఎఫ్‌ఏ) ఆన్ చేయండి
మీ బ్యాంక్ ఖాతా, ఈమెయిల్, లేదా ఇతర ఆన్‌లైన్ ఖాతాలకు రెండు-దశల ధృవీకరణ ఆప్షన్ ఉంచండి. ఓటీపీతో పాటు మరో లేయర్ రక్షణ ఉంటే మోసం జరిగే అవకాశం తగ్గుతుంది.

మీ ఫోన్‌ను సురక్షితంగా ఉంచండి
ఫోన్‌లో లాక్ సెట్ చేయండి. పాస్‌వర్డ్ లేదా ఫింగర్‌ప్రింట్ ఉపయోగించండి. ఓటీపీ మెసేజ్‌లు ఎవరి చేతికీ చిక్కకుండా చూసుకోండి.

మోసం జరిగితే వెంటనే రిపోర్ట్ చేయండి
ఒకవేళ మీ ఓటీపీ దొంగలకు చిక్కి, డబ్బు పోయినట్టు అనిపిస్తే వెంటనే మీ బ్యాంక్‌కు ఫోన్ చేసి ఖాతాను బ్లాక్ చేయండి. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి.

యాక్సిస్ బ్యాంకు కొత్త ఫ ం ధ:ా . . తా జా గా భారతదేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్, వినియోగదారుల భద్రతను మెరుగుపరచడానికి, ఓటీపీ సంబంధిత మోసాల నుంచి కస్టమర్లను కాపాడేందుకు కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 'ఓపెన్' యాప్‌లో తొలిసారిగా 'ఇన్-యాప్ మొబైల్ ఓటీపీ' సౌలభ్యాన్ని ప్రారంభించింది. ఈ సరికొత్త సౌలభ్యం ఎస్ ఎంఎస్ ద్వారా ఓటీపీ పంపే బదులు, నేరుగా సమయ ఆధారిత పాస్‌వర్డ్‌లను (టీవోటీపీ) సృష్టిస్తూ టెలికాం నెట్‌వర్క్‌లపై ఆధారపడే అవసరాన్ని తొలగిస్తుంది. ఇది వేగవంతమైన, అత్యంత సురక్షిత ప్రామాణీకరణను అందిస్తూ మోసాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. సైబర్ బెదిరింపులు పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా ఎస్ ఎంఎస్ ఆధారిత ఓటీపీలను లక్ష్యంగా చేసిన సిమ్ స్వాప్, ఫిషింగ్ దాడుల సందర్భంలో, యాక్సిస్ బ్యాంక్ 'ఇన్-యాప్ మొబైల్ ఓటీపీ' సదుపాయం మోసాల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

## అయిల్ కంపెనీలకు
# సర్కార్ షాక్.
### -లీటర్‌కు రూ. 2 చొప్పున పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు!

పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంచింది కేంద్రం. పెట్రోల్ , డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ , డీజిల్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.పెట్రోల్ , డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీని రూ.2 పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. పెరిగిన ధరలు ఇవాళ సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి అమల్లోకి వస్తాయి. అయితే ఎక్సైజ్ సుంకం ఆయిల్ కంపెనీలే భరిస్తాయని, పెట్రోల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. సామాన్యుడిపై ఎలాంటి భారం ఉండదని తెలిపింది.దేశవ్యాప్తంగా అయిల్ కంపెనీలకు షాకిచ్చింది కేంద్ర సర్కార్. ప్రజలపై మళ్లీ పెట్రోల్ బాంబు పడింది. పెట్రోల్ , డీజిల్ ధరలను లీటర్‌కు రెండు రూపాయల చొప్పున పెంచారు. దేశవ్యాప్తంగా పెట్రోల్ , డీజిల్ ధరలకు ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని రూ.2 పెంచింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు సోమవారం(ఏప్రిల్ 7) అర్ధరాత్రి 12 గంటల నుంచి వర్తిస్తాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరగడం , భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించిన తరువాత కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఎక్సైజ్ సుంకం నేరుగా సామాన్యుడి జేబుపై భారం పడదని కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర తగ్గింది. దీని దృష్ట్యా ప్రభుత్వం భారత్ పెట్రోలియం, రిలయన్స్, హిందూస్తాన్ పెట్రోలియం వంటి పెట్రోలియం కంపెనీలపై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచింది. ఇప్పుడు ఆ దేశ చమురు కంపెనీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచిందా లేదా ప్రస్తుత ధరలకే ప్రజలకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేస్తూనే ఉందా అనేది చూడాలి.అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర గత కొన్ని రోజులుగా 15 శాతం తగ్గింది. ప్రస్తుతం, అంతర్జాతీయ మార్కెట్లో 1 బ్యారెల్ ముడి చమురు ధర %వి%63.34, ఇది దాని అత్యల్ప స్థాయి. అటువంటి పరిస్థితిలో, దేశంలో పెట్రోల్, డీజిల్ సరఫరా చేసే కంపెనీల లాభాలు పెరిగాయి.

## స్టాక్ మార్కెట్లో గందరగోళం..
# 5 నిమిషాల్లోనే 19 లక్షల కోట్లు అవిరి!

అమెరికా-చైనా మధ్య సుంకాల యుద్ధం, ఆర్థిక మాంద్యం భయం స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులను కదిలించాయి. సోమవారం(ఏప్రిల్ 7), స్టాక్ మార్కెట్ దాదాపు 5 శాతం క్షీణతను చవిచూసింది.దీనివల్ల పెట్టుబడిదారులు రూ.20 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. సెన్సెక్స్ 3,939.68 పాయింట్లు క్షీణించింది. అదే సమయంలో, నిఫ్టీ కూడా 1,160 పాయింట్లకు పైగా క్షీణించింది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున సంభవించిన క్షీణత తర్వాత ఈ క్షీణతను అతిపెద్ద క్షీణతగా పరిగణిస్తున్నారు ఆర్థిక నిపుణులు. స్టాక్ మార్కెట్ దాదాపు 6 శాతం క్షీణతను నమోదు చేసింది. ఒక్క రోజులోనే పెట్టుబడిదారులు రూ.31 లక్షల కోట్లు నష్టపోయారు.అయితే, గత 3 దశాబ్దాలకు పైగా, స్టాక్ మార్కెట్లో ఇలాంటి సందర్భాలు చాలా ఉన్నాయి. స్టాక్ మార్కెట్లో పెద్ద క్షీణత కనిపించింది. 1992లో హర్షద్ మెహతా కుంభకోణం వెలుగులోకి వచ్చినప్పుడు, ఒకే రోజులో దాదాపు 13 శాతం తగ్గుదల కనిపించింది. 2008 ఆర్థిక సంక్షోభాన్ని ఎవరు మర్చిపోగలరు? 2015 %-% 2016లో పతనం తర్వాత, స్టాక్ మార్కెట్ కొంతవరకు కోలుకుంది. కానీ కోవిడ్ స్టాక్ మార్కెట్‌ను మింగేసింది. మార్చి 23న, స్టాక్ మార్కెట్ ఒకే రోజులో 13 శాతానికి పైగా పడిపోయింది. 1992 నుండి 2024 వరకు, ఏ సందర్భంలో స్టాక్ మార్కెట్లో ఒక రోజులో అతిపెద్ద క్షీణత కనిపించింది. పెట్టుబడిదారులు ఎంత నష్టాన్ని చవిచూశారో తెలుసుకుందాం.



**హర్షద్ మెహతా కుంభకోణం**
ఏప్రిల్ 1992 లో హర్షద్ మెహతా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దీని కారణంగా ఏప్రిల్ 29న 570 పాయింట్లు అంటే 12.77% సెన్సెక్స్ క్షీణత నమోదు చేసింది. హర్షద్ మెహతా, బిగ్ బుల్, బ్యాంకుల నుండి రూ. 1,000 కోట్లు అపహరించడం ద్వారా స్టాక్ మార్కెట్‌ను తన ఆటబొమ్మగా చేసుకున్నాడు. ఈ కుంభకోణం బయటపడినప్పుడు, ప్రజల్లో భయాందోళనలు వ్యాపించాయి. దీని ప్రభావంతో 1990లలో పెట్టుబడిదారుల రూ.4,000 కోట్ల డబ్బు మాయమైంది. ఈ గందరగోళాన్ని తొలగించడానికి సెబీ పుట్టింది.

**2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభం**
జనవరి 2008 నుండి మార్చి 2009 వరకు ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంది. దీని కారణంగా 61.5% తగ్గుదల (21,206 నుండి 8,160) సెన్సెక్స్ పతనం చవిచూసింది. జనవరి 21, 2008న 1,408 పాయింట్లు (7.4%) నష్టపోయింది. అమెరికాలో లెమాన్ బ్రదర్స్ కుప్పకూలింది. అది అందరినీ కదిలించింది. %ఫీ××%లు భారతదేశం నుండి చాలా వేగంగా నగదును ఉపసంహరించుకున్నారు. ఆ పరిస్థితులు ఆర్థిక మాంద్యంకు దారి తీశాయి. ఆ సమయంలో ట్రిలియన్ల డాలర్లు ఆవిరయ్యాయి. కానీ భారతదేశ బ్యాంకులు బలంగా ఉన్నాయి. 2010 నాటికి, సెన్సెక్స్ తిరిగి పుంజుకుంది.

**షేర్ మార్కెట్ క్రాష్**
చైనాలో 2015 భయాందోళనలు కారణంగా ఆగస్టు 24, 2015 షేర్ మార్కెట్ క్రాష్ అయ్యింది. సెన్సెక్స్ 1,624 పాయింట్లు (5.94%) క్షీణత నమోదు చేసుకుంది. చైనా యువాన్ పతనం, ప్రపంచ మార్కెట్లలో భయాందోళనలు. బ్రెక్సిట్ భయాందోళనలు, చౌకైన చమురును ఆర్థికంగా దెబ్బతీశాయి. భారతదేశం కూడా ఈ క్షీణతలో చిక్కుకుంది. దాని కారణంగా ఒక్క రోజులోనే 7 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయాయి. ఇది ఒక హెచ్చరిక. రెండు వైపులా ప్రపంచ సంబంధాలు దెబ్బతిన్నాయి.


## అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలని ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లిలో సన్న బియ్యం పంపిణీ



**మంథని ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):**
మంథని మండలం కాకర్లపల్లి గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నరకం బియ్యం పంపిణీ చేశారు. సోమవారం కాకర్లపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనవేన ఓదెలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మెండె రాజయ్య మాట్లాడుతూ మా నాయకుడు ఐటి పారిశ్రామల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇచ్చిన మాట ప్రకారం ఆనాడు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉండి ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలో ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు సన్న బియ్యం అట్టడుగు వర్గాల ఉన్న పేద ప్రజలకు రెండు పూటలా కడుపునిండా అందించే విధంగా శ్రీధర్ బాబు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల బాగోగులు చూస్తోందన్నారు. ఎక్కడా రాజీలేకుండా దశల వారీగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందిస్తూ అభివృద్ధి దిశలో ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ల శంకర్, తన్నీరు లక్ష్మణ్, అకుల మల్లయ్య ,ఇసంపెల్లి మహేందర్, చెవుల బాపు ఎలగందుల రవి, భాస్కర్ల రాజయ్య ఎలకుర్తి కత్తన్న వర్షబోయిన రాజయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల వెంకటేష్ ఉపాధ్యక్షులు ఎలకుర్తి మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు గుంటుకు గణేష్ బడుగు సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో గడ్డి మందు త్రాగిన వ్యక్తి మృతి

**పెద్దపల్లి నినాదం మార్చి 7(నినాదం న్యూస్):**



జూలపల్లి గ్రామానికి చెందిన ఎం.డి. అజ్గర్ పాషా తండ్రి హైదర్,వ 43 సం, అనునతడు,ఇరిగేషన్ శాఖ లో లష్కర్గా విధులు నిర్వహిస్తున్నాడు. అజ్గర్ పాషాకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.పెద్ద కూతురికి వివాహం కాగా,రెండో కూతురు సల్మా 19 సం,,లు అనునామే అదే గ్రామానికి చెందిన వ్యక్తిని ప్రేమించి తల్లిదండ్రులకు తెలియకుండా వివాహం చేసుకున్నది. తల్లిదండ్రులను కాదని ప్రేమ వివాహం చేసుకున్నదని బాధపడుతూ, మనస్థాపం చెంది మార్చి 06. ఆదివారం రోజున ఉదయం 8.00గంటలకు తాను కౌలుకు చేస్తున్న పొలం వద్ద గడ్డి మందు త్రాగగా, చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి,తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ,ఆదివారం రాత్రి మృతి చదినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుని భార్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సి.హెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## జూనియర్ కళాశాల కాంప్లెక్స్‌లోని 5 నెంబర్ షాప్ సీజ్


### -కళాశాల ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి



**సుల్తానాబాద్, ఎప్రిల్ 07 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూని యర్ కళాశాల దుకాణ సముదాయంలోని ఐదో నెంబర్ షాపును పై అధికారుల ఆదేశాల మేరకు సీజ్ చేశామని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రి న్సిపాల్ రామ చంద్రారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఎలాంటి లీజు అగ్రిమెంట్ లేకుండా షాపులో వ్యాపారం నిర్వహించడం చ ట్టవిరుద్ధమని, పై అధికారుల ఆదేశాల మేరకు సీ జ్ చేశామని అన్నారు. అలాగే కామని రాజలింగు మరణానంతరం వారి కుమారులు ఏక అభిప్రాయం లేనందున లీజు అగ్రిమెంట్ చేసుకోలేకపోయారని అన్నారు. అగ్రిమెంట్ కొరకు మూడు దఫాలుగా చర్చలు నిర్వహించామని ,చర్చలు సఫలం కాలేద ని పై అధికారులకుతెలిపామని అన్నారు. అందు లో భాగంగానే సోమవారం మధ్యాహ్నం12 గంట లకు స్థానిక ఎస్సై, తాహసిల్దార్ వారి సహకారం తో షాపును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వినోద్, తో పాటు పోలీస్ సిబ్బంది, కాలేజీ ఇబ్బంది పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి

### -డబ్ల్యూజేఐ ఉగాది పంచాంగం ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి,ఏప్రిల్ 07(నినాదం):**
వర్కింగ్ జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ. అన్నారు. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) రూపొందించిన శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలుస్తూ సమస్యలను వెలుగులోకి తేవడంతో పాటు, ప్రభుత్వ పథకాల అభివృద్ధి ఫలాలను లబ్దిదారులకు చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా మాట్లాడుతూ, జర్నలిజాన్ని నమ్ముకుని కడుపేదరికాన్ని అనుభవిస్తున్న జర్నలిస్టులకు డబ్ల్యూజేఐ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ కార్యనిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్,నాయకులు ఎర్రోజు వేణుగోపాల్,జంగ సంపత్,రేవెల్లి తిరుపతి,పూసాల వెంకటేష్,మంథని క్రిష్ణ, పెర్క నీరజ్‌పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసంతో

# మైనారిటీ క్రైస్తవ యువతకు ఉపాధి

- ఈ నెల 14 లోపు రాజీవ్ యువ వికాసం పథకంకు దరఖాస్తులు చేసుకోవాలి
- పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి



**గోదావరిఖని ఏప్రిల్ 07 (నినాదం న్యూస్)** తెలంగాణ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించబడిరదని పెద్దపల్లి జిల్లా ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డిల్కెట్ తెలిపారు. ఈ పథకానికి ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని తెలిపారు. గోదావరిఖనిలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీస్ చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఫోటో, స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హనీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 55 సంవత్సరాల వయసు గల వారు, వ్యవసాయ అనుబంధ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, మీరు ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు. గత 5 సంవత్సరాలుగా మైనారిటీ కార్పొరేషన్ ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందిన వ్యక్తులు, కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద మైనారిటీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ఈ ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ మైనారిటీ యువత ఆన్ లైన్ పోర్టల్ వెబ్ సైట్ లేదా సంబంధిత మండల ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలలో మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన క్రైస్తవులకు గరిష్టంగా రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం లభిస్తుందని, సహాయం కింద 70 నుంచి వంద శాతం సబ్సిడీ అందించబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని క్రైస్తవలందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షులు పాస్టర్ బి.రవి పాల్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ జె.ప్రజార్షి, ఉపకోశాధికారి పాస్టర్ డి.గాబ్రియేల్, కార్యనిర్వాహక సభ్యులు పాస్టర్ రవి వర్మ, పాస్టర్ ఈ.థామస్, పాస్టర్ చందర్ పాల్, పాస్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం సూపర్.. అంటున్న జనం...

### -సన్న బియ్యం కోసం క్యూ కడుతున్న జనం..
### -గతంలో రేషన్ షాపు వైపు చూడని వారు సైతం పరుగులు



**సుల్తానాబాద్, ఎప్రిల్ 07(నినాదం న్యూస్):**
సన్న బియ్యం నిజంగానే పేదోడి కడుపు నింపే ప థకం. ఇన్నాళ్లు దొడ్డు బియ్యం తిన లేక అమ్ము కుంటున్న తరుణంలోసర్కారు సన్నబియ్యం ప్రా రంభించడంతో ప్రజలు ఇక పస్తులు ఉండ వలసి న అవసరం లేదని,సంతోషం వ్యక్తం చేస్తున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టిన స న్న బియ్యం పథకం ప్రజాదరణ పొందుతుంది. రే షన్ దుకాణాల్లో సన్న బియ్యం తీసుకునేందుకు లబ్దిదారులు క్యూకడుతున్నారు.ఉగాది పండుగ రోజున సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిం చారు. ఈనెల ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపా ల ప్రకాష్ రావులు ప్రారంభించారు.దీంతో సుల్తా నాబాద్ మండలంలో అన్ని రేషన్ షాపుల్లో డీలర్లు రేషన్ కారు దారులకు సన్న బియ్యం పంపిణీ చే స్తున్నారు.మొన్నటి వరకు రేషన్ షాప్ వైపు చూడ ని వారంతా సన్నబియ్యం పంపిణీ మొదలు కాగా నే ఆగమేఘాల మీద పరుగులు పెట్టకుంటూ వ స్తున్నారు. డీలర్లు సాయంత్రం 8 గంటల వరకు దుకాణంలో ఉంటూ అర్హులైన వారందరికీ అందజే స్తున్నారు. సన్నబియ్యం పంపిణీ చేసినప్పటికి ఇ ప్పటివరకు నగం కోటా ఖాళీ అయిందని, ఈనెల 10లోగా పూర్తికావచ్చునిడీలర్లు బావిస్తున్నారు.ప్ర స్తుతం తాము బియ్యం పంపిణీ చేసేందుకు సహా యకులను పెట్టుకునేపరిస్థితివచ్చిందనిచెప్పారు. మండలంలో 19911 రేషన్ కార్డులు ఉండగా 5 3,239 యూనిట్లకు గాను 358.524 టన్నుల స న్న బియ్యాన్ని 43 మంది రేషన్ డీలర్ల కేటాయిం చి ప్రతి నెల పంపిణీ చేస్తున్నారు.సన్న బియ్యం అన్నం బాగుందని, మాలాంటి పేద కుటుంబాలకు సన్న బియ్యం అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, పె ద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కు ప్రత్యే క కృతజ్ఞతలు తెలుపుతున్నామని అంటున్నారు.

## కాకతీయ పాఠశాలలో ఒలంపియాడ్ బహుమతులు అందజేత



**మంథని ఏప్రిల్ 7( నినాదం న్యూస్):**
మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆసియాలోని అతిపెద్ద ఒలంపియాడ్ ఎస్ ఓ ఎఫ్ నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్, నేషనల్ సైన్సు ఒలంపియాడ్ లో మెడల్ ఆఫ్ డిస్టింక్షన్ ,గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్ సాధించిన విద్యార్థులకు పాఠశాల ఆవరణలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. ఈ పోటీ పరీక్షలో మొత్తము 457 మంది పరీక్షకు హాజరయ్యారు. హాజరైన విద్యార్థులలో 306 మంది విద్యార్థిని విద్యార్థులు లెవెల్ టూ కు ఎంపికయ్యారు. లెవెల్ వన్ లో ఎన్ఎస్ఓ నుండి గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ కి 103 మంది ఎంపికయ్యారు. మెడల్ ఆఫ్ డిస్టెన్స్ కు 51 మంది ఐ ఎం ఓ ఎంపికైనారు. గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెన్స్ కు 164 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ , గోల్డ్ మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల సిఆర్పి మల్లయ్య, మంథని మండల ట్రస్మా అధ్యక్షులు అశోకన్, స్టేట్ రిసోర్స్ పర్సన్ గిట్ల భరత్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఇటీవల డీఎస్సీలో ఫిజికల్ సైన్స్ లో మండల టాపర్ గా నిలిచిన శీలం దేవేందర్ రెడ్డిని పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి శాలువాతో సన్మానించారు. సి ఆర్ పి మల్లయ్య మాట్లాడుతూ కాకతీయ పాఠశాలలో పాఠశాల స్థాయి నుండి ఐఐటి పోటీ పరీక్షలకు ముందస్తుగానే విద్యార్థినీ విద్యార్థులను సిద్ధం చేయడం అభినందనీయమని ప్రశంసించారు. మారుమూల ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు కూడా ఇలాంటి పోటీ పరీక్షల గురించి అవగాహన కల్పించి ముందస్తుగా సంసిద్ధులను చేయడం పాఠశాలకే గర్వకారణమని భరత్ రెడ్డి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో విద్యానందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ టి యు మండల ప్రెసిడెంట్ కిషోర్ పాఠశాల డైరెక్టర్స్ రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావనీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం భోజనాన్ని ఆరగించిన సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ మండలం మారుమూల గ్రామమైన ఊట్పల్లిలో సోమవారం సన్న బియ్యం లబ్ధిదారుడు గిరిజనుడైన మర్సకోల లింగు ఇంట్లో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీ దండే విఠల్ భోజనం చేశారు.ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ రేషన్ షాపులో ఇచ్చే సన్న బియ్యం అన్నం ముద్ద అయితే రెండు మూడు నెలలు పాతబడిన తర్వాత వండుకుంటే ముద్ద అయ్యే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారులందరూ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సన్నబియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతం నిధులుస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు కలుపుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సన్న బియ్యం పథకం వల్ల ఆహార భద్రత సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డేవిడ్ అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లైస్ ), ,కాగజ్ నగర్ ఎమ్మార్వో కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీం ప్రధాన కర్తవ్యం

### ఎస్సై హైమ



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 7(నినాదం న్యూస్):** మహిళల భద్రత షీ టీం ముఖ్య లక్ష్యం అని ఎస్సై హైమ పేర్కొన్నారు. సోమవారం నస్పూర్ లోని సృష్టి ఇన్ స్టి ట్యూట్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ... ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వారి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌గురించి తెలపాలని, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్టి ట్యూట్ డైరెక్టర్లు అంబాల రాజ్ కుమార్, భాస్కర్,శంకర్, షీ టీం సభ్యులు జ్యోతి, శ్రీలత,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

### -ఆర్వి లిటిల్ కిడ్స్ అధినేత సమత లింగమూర్తి




**ఎలిగేడు (సుల్తానాబాద్), ఏప్రిల్ 07(నినాదం న్యూస్):** లక్ష్యంతో చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్య త్తు ఉంటుందని ఆర్వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ అధినేత సమత లింగమూర్తి అన్నా రు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలో ఆర్ వి లిటిల్ కిడ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ, తమ పాఠశాల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాట లు వేసే విధంగా తీర్చిదిద్దుతుందని అన్నారు. వి ద్యార్థులు విద్యాబుద్ధులతో అంతేకాకుండా సం స్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వి ద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణం గా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. వి ద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధం గా తమ పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుందని తె లిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని వి ద్యార్థులు చేసిన సాంస్కృత కార్యక్రమాలుఆకట్టుకున్నాయి . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యా యుల పాటు విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పేదల కడుపు నింపేందుకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ



**చెన్నూర్ ఏప్రిల్. 7 ( నినాదం న్యూస్ ):**
రాష్ట్రంలోని పేదల కడుపు నింపేందుకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాపా గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీటీసీ కరుణాసాగర్రావు, హేమంత్ రెడ్డి అన్నారు. చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో ప్రజా పంపిణీ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి పెద్దపీటవేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కుంట శంకర్, రాజా గౌడ్, పవన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 07(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, సిర్పూర్ మండల కేంద్రాలలో లబ్ధిదారులకు సోమవారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు పుష్పలత, శ్రీనివాస్, భాజపా మండల అధ్యక్షులు విజయ్, మాజీ సర్పంచీలు బండురావు, శ్యామల, గురుదాస్, కవిరాజ్, శ్రీను, మధు, విజయ్, చౌకారామ్, శంకర్, అశోక్, మహేష్, రంగన్న, జావిద్, భూమన్న, నాగేందర్, శంకర్, సాయి, అశోక్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
- కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ,ఏప్రిల్ 7 (నినాదం న్యూస్):** నిరుపేదలకు అండగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని దేగబాబు ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కళ్యాణ లక్ష్మి చెక్కులు 470 చెక్కులకు గాను నాలుగు కోట్ల 70 లక్షల 54, 520 మంజూరైనట్లుగా తెలిపారు. కోదాడ మండలం 202, మునగాల మండలం 90, అనంతగిరి మండలం 62, చిలుకూరు మండలం 60, నడిగూడెం మండలం 56 చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ప్రతి ఇంటికి కుటుంబ భారాన్ని మోసే ఇంటి పెద్దగా బాధ్యతలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు గత ప్రభుత్వాల మాదిరిగా అరచేతిలో స్వర్గాన్ని చూపే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకు పరిమితం కాలేదని గుర్తు చేశారు.ప్రతి కుటుంబ పేదరిక సమస్యను ఆదుకోవడానికి పార్టీ ప్రాధాన్యత నిస్తుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నడిగూడెం మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, మునగాల మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోదాడ పట్టణ ఉపాధ్యక్షులు ఎడవెల్లి బాల్ రెడ్డి,తాసిల్దార్లు వాజిద్ అలీ, హిమ బిందు, ఆంజనేయులు, సరిత, ధ్రువ కుమార్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## ఓట్ల కోసమే
# బీజేపీ ప్రజల మధ్య మత చిచ్చు







- ఎమోషనల్ బ్లాక్ మేయిలర్స్..
- వారికి రాజ్యాంగ విలువల పట్ల గౌరవం లేదు
- కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు జరుపకుండ అయిదు ఏండ్లుగా నామినేటెడ్ వ్యక్తులతో పాలన సాగదీస్తున్నరు
- పాద యాత్రలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్07, (నినాదం న్యూస్):** బీజెపి దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టి జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో జరిగింది. సోమవారం 4 వ వార్డు గాంధీ విగ్రహం నుంచి పికెట్ లోని అంబేద్కర్ విగ్రహం వరకూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి చేస్తున్న మత రాజకీయాలు దేశాన్ని ముక్కలు చేస్తుందని, ప్రజలను మభ్యపెడుతూ జనాలను ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు. ఆ పార్టీ స్వార్ధ రాజకీయాల కోసం అత్యంత పవిత్రమైన రాజ్యాంగాన్ని, రాజ్యాంగ రచయితను అవమానపరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ దళిత రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్య పరచడమే ఈ పాదయాత్ర ఉద్దేశ్యం అని అన్నారు. అధికారం ఒకే చోట కేంద్రీకృతం అవ్వకుండా అధికార వికేంద్రీకరణలో భాగంగా స్థానిక సంస్థలను ఏర్పాటు చేసింది రాజ్యాంగం కానీ ఆ రాజ్యాంగ స్ఫూర్తికి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ కంటోన్మెంటులో బోర్డు ఎన్నికలు నిర్వహించకుండా ఐదేళ్లకు పైగా కేంద్ర ప్రభుత్వం నామినేటెడ్ మెంబర్ తో పరిపాలన సాగిస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతోందని ఎమ్మెల్యే శ్రీగణేష్ విమర్శించారు. ఈ పాదయాత్రలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కంటోన్మెంట్ కోఆర్డినేటర్ వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 2 లక్షల మంది ఏఐ ఇంజినీర్లను తయారు చేయడమే
# ప్రభుత్వ లక్ష్యం : శ్రీధర్ బాబు

తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఇంజినీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ 'ఎడ్గర్ పాంగ్' నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధులు సోమవారం(ఏప్రిల్ 7) డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేక సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అవగాహన ఒప్పందం చేస్తున్నారు. తాజా నిర్ణయంతో రాష్ట్రంలో నిరుద్యోగ ఇంజనీర్లకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్ గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్ ప్రతినిధులకు వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా



తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, అక్కడే ఏర్పాటు చేయబోతున్న ఏఐ యూనివర్సిటీ గురించి తెలిపారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయన్నారు.గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)కు హబ్ గా హైదరాబాద్ మారుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏడాది వ్యవధిలోనే ఐటీ, హాస్పిటాలిటీ, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్ కే పరిమితం చేయకుండా వరంగల్, కరీంనగర్ లాంటి ఇతర నగరాలకు విస్తరించేలా పారిశ్రామి కవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలపై స్థానిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించాలని ప్రతినిధుల బృందాన్ని కోరారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కాన్సూల్ వైష్ణవి వాసుదేవన్, ఫస్ట్ సెక్రటరీ(ఎకానమిక్) వివేక్ రఘు రామన్, పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ మహమ్మాయిదేవి ఆలయం

- నేటి నుంచి 5 రోజులపాటు అత్యంత వైభవంగా వేడు కలు
- ప్రతిరోజు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 07 (నినాదం న్యూస్):** ఈనెల 8 నుంచి 12 వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీశ్రీశ్రీ మహ మ్మాయిదేవి ఆలయంబ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది.సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో గల రాజీవ్ రహదారికి అతి సమీపంలో హుస్సేమియావా గు తీరాన వెలసిన శ్రీ అఖిలాం డకోటి బ్రహ్మాండ నాయకి ఆది పరాశక్తియైన శ్రీశ్రీశ్రీ మహమ్మాయి దేవి బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవర కొండ కృష్ణ మాచార్యులు తెలిపారు.శ్రీ మహమ్మాయి దేవి స్వయంభువుగా వెలిసిన దేవాలయాల్లో భారతదేశం లో ఉన్న పురాతన దేవాలయంలో ఇది రెండవది. ఒకటి ముంబై పట్టణం లోనూ,రెండవదిచిన్నకల్వ ల గ్రామంలోనూ కలదు.ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాలు కమణీయంగా, కన్నుల పండుగగా జరిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని సూచించారు. అలాగే ప్రతి ఏటా బ్రహ్మోత్సవాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని మాట్లాడారు. ఈ ఐదు రోజుల పాటు ప్రతినిత్యం పురోహితులు, వే ద పండితుల మంత్రోచ్ఛరణములతో కూడిన ప్ర త్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలా గే ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించ బడుతుందని అన్నారు. అలాగే ఉమామహేశ్వర స్వాముల కళ్యాణం హనుమాన్ జయంతి వేడుక లు ఘనంగా జరుపబడతాయని తెలిపారు.

నినాదం సినిమా

## ఒమన్‌లో
# విజయ్, రష్మిక ఎంజాయ్



గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు.అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్థమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫోటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు.



# బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్దు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



# ధనుష్‌పై శివకార్తికేయపై చేయి

కోలీవుడ్‌లో ఇప్పుడు మీడియం హీరోలదే హవా! యాంకర్‌గా వచ్చి ఆపైన సినిమాల్లోకి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి ఇవాళ తారాస్థాయిని చేరుకున్నాడు శివ కార్తికేయన్. అయితే... తమిళ చిత్రసీమలో ఇవాళ ఏ స్థాయి హీరోకూ సాలిడ్ హిట్స్ అనేవి పడటం లేదు. అజిత్ కు మంచి విజయం దక్కి చాలా కాలమే అయ్యింది. దాంతో అతని అభిమానులు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మీదే ఆశలు పెట్టుకున్నారు. ఇక విజయ్ ఇప్పుడు సినిమాల మీద కంటే... రాజకీయాల మీదనే ఎక్కువ దృష్టి పెడుతున్నాడు. పొంగల్ కు రాబోతున్న 'జన నాయగన్' ఆయన చివరి చిత్రం అనే ప్రచారం బాగా జరుగుతోంది. ఇక రజనీకాంత్ 'జైలర్' సక్సెస్ తర్వాత వచ్చిన 'లాల్ సలామ్' ఆడలేదు. దాంతో ఆగస్ట్ 14న రాబోతున్న 'కూలీ'తో ఆయన తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కుతాడని నమ్ముతున్నారు. కమల్ హాసన్ నటించిన 'విక్రమ్' మంచి విజయాన్ని అందుకున్నా... ఆ తర్వాత సోలోగా చేసిన 'ఇండియన్ -2' పరాజయం పాలైంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741